పుట్టిన బిడ్డకు బంగారు ఉంగరం..
28న ప్రారంభం




www.trinetnews.com
ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సంపుటి 01 | సంచిక 42 | ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు | శనివారం సెప్టెంబర్ 19,2026 | పేజీలు:12 | వెల.10/-




# 22ఏ భూములపై ప్రభుత్వం కీలక నిర్ణయం

- హైలెవల్ కమిటీ ఏర్పాటు
- ముగ్గురు అధికారులతో కమిటీ
- సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్ చైర్మన్
- లా సెక్రటరీ, ఐజీ సభ్యులుగా
- 22ఏ సమస్యలకు ఫాస్ట్‌ట్రాక్ పరిష్కారం
- నిషేధిత జాబితాపై అభ్యంతరాల పరిశీలన
- అర్హులైన భూ యజమానులకు ఊరట
- రెవెన్యూ, న్యాయ, రిజిస్ట్రేషన్ అంశాలపై సమీక్ష
- పొంగులేటి ఆదేశాలతో కమిటీ ఏర్పాటు

**హైదరాబాద్:**
తెలంగాణలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలకు పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఏళ్లుగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న భూ యజమానులకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు ముగ్గురు అధికారులతో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రకటనకు అనుగుణంగా ఈ కమిటీ ఏర్పాటైంది. రెవెన్యూ, న్యాయ, రిజిస్ట్రేషన్ సంబంధిత అంశాలను పరిశీలించి 22ఏ సమస్యలను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరించడమే కమిటీ ప్రధాన ఉద్దేశం.

**ముగ్గురు అధికారులతో కమిటీ**
22ఏ భూముల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన కమిటీకి సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్ చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. లా సెక్రటరీ పాపిరెడ్డి, ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు సభ్యులుగా ఉంటారు.

మిగతాద్ది 2 లో



# స్పీకర్‌కు హోంమంత్రి పదవి?

- కాబోయే హోంమంత్రి మీరేనని సమాచారం
- స్పీకర్ ప్రసాద్‌తో బలాలా వ్యాఖ్యలు
- అసెంబ్లీలో ఆసక్తికర వ్యాఖ్యలు
- శాంతిభద్రతలపై బలాలా ఆందోళన
- హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ క్షీణించింది
- నేరస్తుల్లో పోలీసులంటే భయం లేదు
- కఠిన శిక్షలతోనే నేరాల నియంత్రణ
- ప్రస్తుతం హోంశాఖ సీఎం రేవంత్ వద్దే

**హైదరాబాద్:**
తెలంగాణ అసెంబ్లీలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి 'కాబోయే హోంమంత్రి మీరే అవుతారని మాకు సమాచారం ఉంది.. అందుకే శాంతి భద్రతల విషయం మీకు చెబుతున్నాం' అంటూ ఎంఐఎం ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా కామెంట్స్ చేశారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా హైదరాబాద్‌లో శాంతిభద్రతల పరిస్థితిపై ఎంఐఎం ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా ఆందోళన వ్యక్తం చేశారు. నేరస్తుల్లో పోలీసులంటే భయం లేకుండా పోయిందని, నేరాలను అరికట్టాలంటే కఠినంగా శిక్షలు అమలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. హైదరాబాద్ నగరంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించిందని బలాలా పేర్కొన్నారు. నేరస్తులకు చట్టం, శిక్షలంటే భయం లేకపోవడం వల్లే నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. నేరాలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు పడితేనే వాటిని నియంత్రించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో స్పీకర్‌ను ఉద్దేశించి బలాలా చేసిన వ్యాఖ్యలు అసెంబ్లీలో ఆసక్తికరంగా మారాయి. 'కాబోయే హోంమంత్రి మీరే అవుతారని మాకు సమాచారం ఉంది.. అందుకే మీకు చెబుతున్నాం స్పీకర్ గారు' అని అన్నారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలపై ప్రభుత్వం మరింత దృష్టి పెట్టాలని ఆయన కోరారు. నగరంలో నేరాల నియంత్రణకు పోలీసు వ్యవస్థను మరింత పటిష్టం చేయడంతో పాటు, నేరస్తుల్లో చట్టంపై భయాన్ని కలిగించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని బలాలా సూచించారు. దీంతో, ఆయన వ్యాఖ్యలపై చర్చ మొదలైంది. స్పీకర్‌కు హోంమంత్రి పదవి ఇస్తారా? అనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం హోంశాఖ.. సీఎం రేవంత్ రెడ్డి వద్దే ఉంది.



## ఓటు చోరీ.. ప్రభుత్వం చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ: రాహుల్ గాంధీ

భాజపా, కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో జరగనున్న ఉప ఎన్నికల్లో టీఎంసీ గ్రూప్‌లు.. ఆ పార్టీ పేరు, ఎన్నికల గుర్తును వాడకుండా ఈసీ ఇచ్చిన ఆదేశాలను తప్పుబట్టారు. ప్రజా తీర్పును రక్షించడమే ఎన్నికల సంఘం బాధ్యత అన్నారు. కానీ దానికి వ్యతిరేకంగా అది ప్రజల తీర్పును

2 లో




## ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్:**
తెలంగాణ ఆర్టీసీ లో కార్మికులు ఎనిమిదేళ్లుగా ఎదురుచూస్తున్న గుర్తింపు సంఘం ఎన్నికలకు ఎట్టకేలకు షెడ్యూల్ విడుదలైంది. ఈనెల 21 నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుంది. అక్టోబరు 9న ఎన్నికలు నిర్వహించి, 17న ఫలితాలు వెల్లడించనున్నట్టు అధికారులు తెలిపారు.

## దానం నాగేందర్ ఎపిసోడ్.. సుప్రీంలో బీఆర్ఎస్ కేవియట్ పిటిషన్

**ఢిల్లీ:**
సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ పార్టీ కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. దానం నాగేందర్‌పై హైకోర్టు అనర్హత పిటిషన్ నేపథ్యంలో బీఆర్ఎస్ అప్రమత్తమైంది. దానం నాగేందర్ పిటిషన్ దాఖలు చేస్తే తమ వాదనలు వినాలని కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. కాగా లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్‌పై పోటీకి దిగడంతో దానం నాగేందర్‌పై హైకోర్టు అనర్హత వేటు వేసిన




## హైకోర్టు తీర్పు.. కాంగ్రెస్ పార్టీకి చెంపదెబ్బ: ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి




**హైదరాబాద్:**
ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, పిటిషనర్ కౌశిక్‌రెడ్డి స్పందించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ...

## దానం అనర్హత.. ప్రజాస్వామ్య విజయం



2లో..

- హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు
- స్పీకర్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలి
- పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై వేటు వేయాలి
- స్పీకర్ తీరుతోనే ఈ పరిస్థితి
- శాసన వ్యవస్థ తప్పితే న్యాయ వ్యవస్థ జోక్యం
- కాంగ్రెస్ స్వార్థ రాజకీయాలు: బండి సంజయ్
- రాజకీయాలకు అతీతంగా స్పీకర్ వ్యవహరించాలి
- రాజ్యాంగాన్ని అనుసరించాలి: బండి సంజయ్
- శాసనసభ పరువు కాపాడాలి



## జన్వాడ ఫాం హౌస్ భూమి నాదే

- కేటీఆర్‌కు భూములతో సంబంధం లేదు
- కేటీఆర్ చిన్నప్పటి నుంచే స్నేహితుడు
- ఫాం హౌస్‌ను కేటీఆర్‌కు లీజుకిచ్చా
- భూములకు లీగల్‌గా క్లియర్ టైటిల్ ఉంది
- అనుమానాలుంటే నోటీసులు ఇవ్వండి
- అధికారులు అడిగితే పత్రాలు ఇస్తా
- రాజకీయ నేతల పరిశీలన సరికాదు
- చట్టపరమైన విచారణకు సహకరిస్తా

2 లో

**హైదరాబాద్:**
జన్వాడ ఫాం హౌస్ భూములపై జరుగుతున్న ప్రచారం, రాజకీయ పార్టీల నేతలు పరిశీలనకు వస్తారన్న వార్తల నేపథ్యంలో.. ఫాం హౌస్ యజమాని ప్రదీప్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. ప్రదీప్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. జన్వాడ ఫాం హౌస్ ఉన్న భూమి తన సొంతమని, ఈ ఫాం హౌస్ భూమికి, కేటీఆర్‌కు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించారు.కేటీఆర్, తాను చిన్నప్పటి నుంచి స్నేహితులమని చెప్పారు.




## కేసీఆర్ ఫాంహౌస్‌లో కబ్జా నిరూపించండి

- నిరూపిస్తే మా ఎమ్మెల్యేలంతా రాజీనామా
- కబ్జా కాదని తేలితే సీఎం, మంత్రులు రాజీనామా చేస్తారా?
- కాంగ్రెస్‌కు హరీష్‌రావు సవాల్
- ఈ సవాల్‌కు కాంగ్రెస్ సిద్ధమా?
- 300 ఎకరాల కబ్జా ఆరోపణలు నిరూపించాలి
- కేసీఆర్ ఫాంహౌస్‌పై రేవంత్ విచారణ ఆదేశాలు
- కల్వకుంట్ల కుటుంబంపై రేవంత్ ఆరోపణలు

**హైదరాబాద్:**
కాంగ్రెస్ నేతలకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్‌రావు మరోసారి సవాల్ విసిరారు. కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే కేసీఆర్ ఫాంహౌస్‌లో కబ్జా జరిగిందని నిరూపించాలంటూ చాలెంజ్ చేశారు. ఒకవేళ నిరూపిస్తే తమ ఎమ్మెల్యేలంతా రాజీనామా చేస్తామన్నారు.




## కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసరాల్లో రెండోరోజు ముగిసిన సర్వే

**ఎర్రవల్లి:**
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి లోని మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసర భూముల్లో రెండో రోజు క్షేత్ర స్థాయి సర్వే జరిగింది. ఎర్రవల్లి, వెంకటాపూర్, వరదరాజపూర్ గ్రామాల సరిహద్దులో 325 సర్వే నెంబరులోని 388 ఎకరాల భూములకు సంబంధించి సర్వే చేశారు. గురువారం.. మూడు గ్రామాల సరిహద్దు భూములను గుర్తించిన అధికారులు మార్కింగ్ చేశారు.

## ఏఎంఆర్, ఏఎంఆర్ఎల్ గ్రూప్ ఆస్తులు ఫ్రీజ్ చేసిన ఈడీ




**హైదరాబాద్:**
నగరంలోని ఏఎంఆర్, ఏఎంఆర్ఎల్ గ్రూప్ కార్యాలయాల్లో సోదాలు నిర్వహించిన ఈడీ అధికారులు రూ. 6. 5కోట్ల ఆస్తులు, నగదు, సెక్యూరిటీలను ఫ్రీజ్ చేశారు. హైదరాబాద్ ఒడిశాలోని సంస్థ కార్యాలయాలతో పాటు గ్రూప్ ప్రమోటర్లు, అనుబంధ సంస్థలకు సంబంధించిన ప్రాంతాల్లోనూ ఈడీ తనిఖీలు చేపట్టింది.

# ప్రజాస్వామ్య విజయం.. దానం నాగేందర్ అనర్హత వేటు తీర్పుపై బండి సంజయ్ స్పందన

మొదటిపేజీ తరువాయి
పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పై తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు తీర్పుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దానం నాగేందర్?పై హైకోర్టు అనర్హత వేటు ప్రజాస్వామ్య విజయమని అభివర్ణించారు. శాసన వ్యవస్థను అడ్డుపెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయాలనుకున్న కాంగ్రెస్?కు హైకోర్టు జడ్జిమెంట్ చెంపపెట్టు లాంటిదన్నారు. శాసన వ్యవస్థ విచక్షణాధికారంలో న్యాయ వ్యవస్థ జోక్యం చేసుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి స్పీకర్ తలొగ్గడంవల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. శాసనసభ స్పీకర్ నిష్పక్షపాతంగా వ్యవహరించి ఉంటే నేడు ఈ పరిస్థితి తలెత్తేది కాదని వ్యాఖ్యానించారు.

పట్టపగలు దేశమంతా చూస్తుండగా హత్య చేసిన వ్యక్తిని నిర్దోషిగా ప్రకటించడం ఎంత తప్పో.. ఒక పార్టీ నుండి గెలిచి ఆ పార్టీకి రాజీనామా చేయకుండా మరో పార్టీ నుండి పోటీ చేసినా అనర్హత వేటు వేయకపోవడం అంతే తప్పని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో పార్లమెంటరీ/శాసన వ్యవస్థే అత్యున్నతం.. ఆ వ్యవస్థే పక్షపాతంగా వ్యవహరించి తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే అనివార్యంగా న్యాయ వ్యవస్థ జోక్యం చేసుకుని సరిదిద్దుతుందనడానికి ఇదే నిదర్శనమన్నారు.
కాంగ్రెస్ పార్టీ తన స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం మొత్తం వ్యవస్థలనే ధ్వంసం చేసేందుకు వెనుకాడటం లేదనేది తేట తెల్లమైందని విమర్శించారు. ఇకనైనా రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా శాసనసభ స్పీకర్ వ్యవహరించాలని కోరారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.
రాజ్యాంగ బుక్ ను పట్టుకుని షో చేసినంత మాత్రాన రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షకుడు కాలేరని ఎద్దేవా చేశారు. రాజ్యాంగం ఏం చెబుతుందో దానిని అనుసరించాలనే సోయిండాలి కదా అని చురకలంటించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం స్పీకర్ పై ఒత్తిడి తెచ్చి శాసనసభ పరువు తీస్తుంటే పట్టించుకోరా..? శాసనసభ వ్యవస్థను కాపాడేందుకు ప్రజాస్వామ్యవాదులంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# బెంగాల్ ఉప ఎన్నికల వేళ.. మమతకు షాక్




పశ్చిమ బెంగాల్లో ఉప ఎన్నికల వేళ మాజీ సీఎం మమతా బెనర్జీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రెండు స్థానాల్లో ఉప ఎన్నికకు ఇంకా నెల రోజుల సమయం ఉండగా.. మమత వర్గానికి చెందిన టీఎంసీ అభ్యర్థి సంచితా ప్రధాన్ నందిగ్రామ్ ఉప ఎన్నిక బరి నుంచి తప్పుకొన్నారు. ఈ మేరకు ఆమె తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. బెంగాల్ సీఎం సువేందు అధికారితో సమావేశమైన అనంతరం పోటీ నుంచి వైదొలుగుతున్నట్లు సంచిత ప్రకటించడం గమనార్హం. తన వర్గానికి చెందిన టీఎంసీ అభ్యర్థి సంచితా ప్రధాన్ నందిగ్రామ్ నుంచి నామినేషన్ ఉపసంహరించుకోవడంపై మమతా బెనర్జీ స్పందించారు. ఇది ప్రతిపక్షాలను అంతం చేయాలనే ఆలోచనతో భాజపా చేస్తున్న కుట్ర అని విమర్శించారు. భాజపా గతంలో మహారాష్ట్రలోని ఉద్ధవ్ ఠాక్రే పార్టీని చీల్చిందని, ఇప్పుడు తన పార్టీనీ లేకుండా చేయాలనే ఇలాంటి కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి ఇది చీకటి రోజని, తన వర్గం నుంచి ఎవరూ పోటీ చేయకుండా భాజపా అడ్డుకుంటోందని విమర్శించారు. ఉప ఎన్నికల కోసం ఇక నందిగ్రామ్ నుంచి మరెవరినీ బరిలోకి దించబోమని.. తమ పార్టీ కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతిస్తుందని దీదీ ప్రకటించారు. భాజపాను దేశం నుంచి వెళ్లగొట్టడమే తన లక్ష్యమని.. అందుకోసం ఇండియా కూటమి తో కలిసి పని చేస్తానని స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్లో నందిగ్రామ్‌తోపాటు రెజీనగర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు అక్టోబర్ 6న ఉప ఎన్నిక జరగనున్న విషయం తెలిసిందే.

**- కాంగ్రెస్ అభ్యర్థి అరెస్ట్**
నందిగ్రామ్ రాజకీయం రసవత్తరంగా మారింది. ఉప ఎన్నికలో మమత మద్దతు పొందిన కాంగ్రెస్ అభ్యర్థి మిలాన్ ప్రధాన్‌ను పశ్చిమ బెంగాల్ పోలీసులు అరెస్ట్ చేశారు. 2007లో భూసేకరణకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలకు సంబంధించిన ఓ కేసులో ఆయన్ను అరెస్ట్ చేశారని కాంగ్రెస్ తెలిపింది. ప్రతిపక్షాలకు రాజకీయంగా స్థానం లేకుండా చేసేందుకు అధికార భాజపా కుట్రలు పన్నుతోందని ఆ పార్టీ ఆరోపించింది. దేశంలో ప్రజాస్వామ్యం కోరుకుంటున్నారా? నియంతృత్వం కోరుకుంటున్నారా? అని కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మీతా చక్రవర్తి ప్రశ్నించారు.

# పుట్టిన బిడ్డకు బంగారు ఉంగరం.. 28న ప్రారంభం

మొదటిపేజీ తరువాయి
చెన్నై: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మరో హామీని నెరవేర్చేందుకు సీఎం విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం సిద్ధమైంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో జన్మించిన ప్రతి చిన్నారికీ ఒక గ్రాము బంగారు ఉంగరం ఇచ్చే పథకాన్ని ఈ నెల 28 నుంచి ప్రారంభించబోతున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. 'మేనమామ బంగారు ఉంగరం' పేరుతో ఈ పథకాన్ని సీఎం విజయ్ లాంఛనంగా ప్రారంభించనున్నారు. జూన్ 22 నుంచి పుట్టిన ప్రతి చిన్నారికీ ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు. ఇప్పటికే 1.28 లక్షల ఉంగరాలను ప్రభుత్వం సిద్ధం చేసినట్లు సమాచారం.

బెంగాల్ ఉప ఎన్నికల వేళ.. మమతకు షాక్



అయితే, ఉప ఎన్నికలు జరగనున్న మదురాంతకం, ధారాపురం నియోజకవర్గాల్లో మాత్రం ఈ పథకం అమలుకు తాత్కాలిక బ్రేక్ పడనుంది. ఉచిత అల్పాహార పథకం విస్తరణకు మాత్రమే ఎన్నికల సంఘం నుంచి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి పొందిందని, బంగారు ఉంగరం పథకానికి అనుమతి లేదని ఈసీ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వ వర్గాల ప్రకారం తమిళనాడులో ఏటా 7.8 లక్షల జననాలు నమోదవుతాయి. వాటిలో దాదాపు 4.2 లక్షల మంది ప్రభుత్వ ఆస్పత్రుల్లో జన్మించినవారే. వారందరికీ ఈ

# హైకోర్టు తీర్పు.. కాంగ్రెస్ పార్టీకి చెంపదెబ్బ: ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి
దానంపై అనర్హత వేటు..బీఆర్ఎస్ పార్టీకి లభించిన విజయమని పేర్కొన్నారు. "అమ్ముడుపోతే.. అనర్హత వేటు తప్పదని మేం గతంలోనే చెప్పాం. హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీకి చెంపదెబ్బ. మిగిలిన 8 మందిపైనా అనర్హత వేటు పడేవరకు పోరాటం కొనసాగిస్తాం. ఖైరతాబాద్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తుంది. అధికారం ఉందని విర్రవీగితే ఎదురుదెబ్బలు తప్పవు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితి" అని కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసరాల్లో రెండోరోజు ముగిసిన సర్వే

మొదటిపేజీ తరువాయి
సర్వే నెం. 325లోని 388 ఎకరాల భూములపై ఆరా తీసి.. సర్వే నెంబర్లు, గతంలో రైతుల పేర్లపై వివరాలు సేకరించారు. ఏడీ సుదర్శన్ రాథోడ్, డీఐ సేవియ నాయక్ ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలు సర్వే ప్రక్రియ చేపట్టాయి. ప్రస్తుత రెవెన్యూ రికార్డులపై దృష్టి సారించిన అధికారులు.. వివరాలను నివేదిక రూపంలో సిద్ధం చేస్తున్నారు.

# సంచలనం సృష్టించిన నిఠారీ హత్యల కేసు.. సురేందర్ కోలీ ఆత్మహత్య..!

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2005-06 నిఠారీ వరుస హత్యల కేసు లో నిర్దోషి సురేందర్ కోలీ మృతి చెందాడు. హరిద్వార్‌లో ఒక టీస్టాల్‌లో ఉరికి వేలాడుతూ కనిపించాడు. అతడు ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
2006లో నొయిడాలోని నిఠారీ వద్ద మోనిందర్‌సింగ్ పంఢేర్ ఇంటి వెనుక మురుగుకాల్వలో 16 మంది చిన్నారుల అస్థికలు బయటపడటం తీవ్ర కలకలం సృష్టించింది . ఈ కేసుల్లో దర్యాప్తు చేపట్టిన సీబీఐ.. పంఢేర్‌తోపాటు అతడి ఇంట్లో సహాయకుడైన కోలీని అరెస్టు చేసింది. ఈ వ్యవహారంలో మొత్తం 19 కేసులను 2007లో నమోదు చేసింది. తగిన సాక్ష్యాధారాలు లేకపోవడంతో వాటిలో మూడింటిని మూసివేసింది. మిగతా కేసుల్లో కోలీని నిర్దోషిగా 2023 అక్టోబరు 16న అలహాబాద్ హైకోర్టు తేల్చింది.అప్పటికి పంఢేర్‌పై మూడు కేసులు మిగిలి ఉండగా.. వాటిలో అతణ్నీ నిర్దోషిగా నిర్ధారించింది. దర్యాప్తులో సీబీఐ నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, నిందితులే నేరం చేసినట్టు ప్రాసిక్యూషన్ రుజువు చేయలేకపోయిందని వ్యాఖ్యానించింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టు లో సీబీఐ, మృతుల తరఫు బంధువులు పిటిషన్లు వేశారు. వాటన్నింటినీ సుప్రీం కోర్టు గత ఏడాది జులైలో కొట్టివేసింది. ఈ నేపథ్యంలో

# ఇలాంటి వారిని ఎలా విద్యార్థిగా పరిగణించగలం: ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం




దేశ రాజధానిలో ఢిల్లీ విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం ఎన్నికల్లో గూండాగిరి చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. విద్యా సంస్థలో చోటుచేసుకున్న ఘర్షణలు, నిబంధనల ఉల్లంఘనలపై ఢిల్లీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. విద్యార్థి సంఘాల ప్రవర్తనను ఖండించింది. 'మీ పద్ధతి మార్చుకోలేదు' అంటూ ఘాటువ్యాఖ్యలు చేసింది. క్యాంపస్‌లోకి పెద్ద సంఖ్యలో వాహనాలను ఎలా అనుమతించారని అధికారుల్ని ప్రశ్నించిన న్యాయస్థానం.. దీనిపై రేపటిలోగా చర్యలు తీసుకోకపోతే, కౌంటింగ్ నిలిపివేస్తామని హెచ్చరించింది. అలాగే ఫలితాల అనంతరం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో, హాస్టళ్లలో విజయోత్సవాలపై నిషేధం విధించింది.
నంబర్ ప్లేట్లు లేని 10 నుంచి 20 వాహనాల కాన్వాయ్‌ను విశ్వవిద్యాలయంలోకి అనుమతించడం, వాహనాల బానెట్లు, పైకప్పులపై నిలబడి ప్రచారం చేయడమేంటని విచారణ సందర్భంగా న్యాయస్థానం ప్రశ్నించింది. దానికి సంబంధించిన ఫొటోలను పరిశీలించింది. ఆ ఫొటోల్లో ఒక వ్యక్తి తుపాకీ పట్టుకొని ఉండటంపై అసహనం వ్యక్తంచేసింది. అలాంటి వారిని విద్యార్థిగా ఎలా పరిగణించగలమని, అలాంటి వారివల్ల అసలైన విద్యార్థులకు అవకాశాలు దూరమవుతున్నాయని ఆందోళన వ్యక్తంచేసింది. ఈ ఘర్షణలను అడ్డుకునేలా ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని ఢిల్లీ పోలీసుల్ని అడిగింది. బాధ్యులైన విద్యార్థులపై చర్యలు తీసుకోవడానికి వెనకాడొద్దని సూచించింది.
విద్యార్థి సంఘం ఎన్నికల్లో భాగమైన విద్యార్థి సంఘాలు, అభ్యర్థులకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. విశ్వవిద్యాలయంలో జరిగిన ఘర్షణలపై రెండువారాల్లోగా స్పందన తెలియజేయాలని ఆదేశించింది.

# బ్రీత్ టెస్ట్ మిస్.. 8మంది పైలట్లపై సస్పెన్షన్ వేటు

బ్రీత్ టెస్టుకు నిర్ణీత సమయంలో హాజరుకాకపోవడంతో ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ 8 మంది పైలట్లను సస్పెండ్ చేసింది. మూడు నెలల పాటు విధుల నుంచి తొలగించింది. దుబాయ్-అమృత్‌సర్ ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానంలోని సిబ్బంది అమృత్‌సర్‌లోని శ్రీ గురు రామ్ దాస్ జీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండైన తర్వాత రెండు గంటల్లోపు పోస్ట్-ఫ్లైట్ డిక్లరేషన్‌కు హాజరు కావాల్సి ఉంది. అయితే వారు 35 నిమిషాల ఆలస్యంగా బ్రీత్ అనలైజర్ పరీక్ష కు హాజరయ్యారు. దీంతో ఈ విషయాన్ని విమానయాన సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ దృష్టికి తీసుకువెళ్లింది. అనంతరం ఆల్కహాల్ పరీక్షలో వారికి నెగెటివ్ వచ్చినప్పటికీ..

# జన్వాడ ఫాం హౌస్ భూమి నాదే

మొదటిపేజీ తరువాయి
తన సొంత ప్రాపర్టీ అయిన జన్వాడ ఫాం హౌస్‌ను కేటీఆర్‌కు లీజ్‌కు ఇచ్చానని, ప్రస్తుతం ఈ ఫాం హౌస్‌ను పరిశీలించేందుకు రాజకీయ పార్టీల నేతలు వస్తారన్న ప్రచారం జరుగుతోందని ఆయన తెలిపారు.
ప్రభుత్వానికి లేదా సంబంధిత అధికారులకు ఏమైనా అనుమానాలు ఉంటే, తనకు నోటీసులు జారీ చేసి వివరణ కోరవచ్చని ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. ఫాం హౌస్ భూములకు సంబంధించి ఎలాంటి వివాదాలు లేవని, ఈ భూములకు లీగల్‌గా క్లియర్ టైటిల్ ఉందని తెలిపారు.
ప్రభుత్వ అధికారులు ఏవైనా వివరాలు లేదా పత్రాలు కోరితే, చట్టపరమైన విధానంలో వాటిని సమర్పించడానికి తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. అయితే రాజకీయ పార్టీల నేతలు వచ్చి వ్యక్తిగత ఆస్తిని పరిశీలిస్తామంటూ రాజకీయ వివాదం చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. చట్టపరమైన ప్రక్రియకు తాను పూర్తిగా సహకరిస్తానని ప్రదీప్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి
2016 జులై 19న ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించగా.. మళ్లీ ఇప్పుడు జరుగుతున్నాయి.
గుర్తింపు ఇలా..: ఆర్టీసీలో అనేక కార్మిక సంఘాలు ఉన్నప్పటికీ ఎన్నికల్లో గెలిచిన సంఘాలనే గుర్తింపు సంఘంగా పరిగణిస్తారు. ఈ గుర్తింపు సంఘాలు రీజియన్, రాష్ట్రస్థాయిలో ఉంటాయి. రెండింటికీ వేర్వేరు బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు నిర్వహిస్తారు. కార్మికుల వేతనాలు, బోనస్‌లు, డీఏలు, సర్వీస్ నిబంధనలు తదితర సమస్యలపై సంస్థ యాజమాన్యం ప్రభుత్వంతో చర్చలు జరిపే చట్టబద్ధమైన హక్కు ఈ సంఘానికే ఉంటుంది. కార్మికుల తరఫున ఒప్పందాలు చేసుకోవడంలోనూ గుర్తింపు సంఘం కీలకంగా వ్యవహరిస్తోంది. రీజియన్‌లో పనిచేసే అధికారి స్థాయి మినహా మిగిలిన ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులందరికీ ఓటు హక్కు ఉంటుంది. 2018లో ఈ ఎన్నికలు జరగాల్సి ఉండగా అప్పటి ప్రభుత్వం నిర్వహించలేదు.

# ఓటు చోరీ.. ప్రభుత్వం చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ: రాహుల్ గాంధీ

మొదటిపేజీ తరువాయి
చేసే శక్తులకు సహకరిస్తోందని దుయ్యబట్టారు. పార్టీలను విడగొట్టి.. ఎన్నికల గుర్తును లాక్కోవడం ఈసీ, భాజపాలకు అలవాటైపోయిందన్నారు.
'మొదట శివసేన, ఆ తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్ . ప్రతిసారీ ఇదే పద్ధతి. ఒక పార్టీని చీల్చడానికి భాజపా, ఎన్నికల సంఘం చేతులు కలుపుతాయి. ఆ తర్వాత దాని ఎన్నికల గుర్తును లాగేసుకుంటాయి. ఒక పార్టీ మొత్తాన్నే దొంగలించగలిగినప్పుడు, కోట్లాది మంది భారతీయుల ఓట్లను కూడా చోరీ చేయడంలో ఆశ్చర్యం లేదు. ఓటు దొంగలు, ప్రభుత్వ దొంగలు.. ఇప్పుడు పార్టీల దొంగలుగా మారారు. ఈ చర్యలు మన ప్రజాస్వామ్య పతనానికి చిహ్నాలుగా మారాయి. పార్టీని కాపాడుకోవాలనే ఈ పోరాటం కేవలం మమతా బెనర్జీది మాత్రమే కాదు. ఇది స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు కోరుకునే ప్రతి రాజకీయ పార్టీ, ప్రతి ఓటరు పోరాటం' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# కేసీఆర్ ఫాంహౌస్‌లో కబ్జా నిరూపించండి

మొదటిపేజీ తరువాయి
కబ్జా కాదని తేలితే సీఎం సహా మంత్రులంతా రాజీనామాలు చేస్తారా? అని ప్రశ్నించారు.

గత రెండు రోజులుగా కేసీఆర్ ఫాంహౌస్ అంశం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. దీని కారణం సీఎం రేవంత్ వ్యాఖ్యలు. రెండు రోజుల క్రితం అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్.. కేసీఆర్ ఫాంహౌస్‌పై విచారణకు ఆదేశించారు. కేసీఆర్ ఫాంహౌస్‌లో 340 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, వెంటనే నోటీసులు ఇవ్వాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. కల్వకుంట్ల కుటుంబానికి 440 ఎకరాల భూమి ఉందని, ధరణిని అడ్డుపెట్టుకుని కేసీఆర్ కుటుంబం దోపిడీ చేసిందని రేవంత్ ఆరోపించారు.
అదే అంశంపై హరీష్‌రావు సీరియస్‌గా స్పందించారు. ఏదైతే 300 ఎకరాలు కబ్జా అంటూ సీఎం రేవంత్ వ్యాఖ్యానించారో వాటిని నిరూపించాలంటూ కాంగ్రెస్ నేతలకు సవాల్ విసిరారు. నిరూపిస్తే తమ ఎమ్మెల్యేలమంతా రాజీనామా చేస్తామని, కాకపోతే మీరంతా రాజీనామా చేస్తారా? అని హరీష్ ప్రశ్నించారు. ఈ సవాల్‌కు కాంగ్రెస్ సిద్ధమా? అంటూ నిలదీశారు.

# ఏఎంఆర్, ఏఎంఆర్ఎల్ గ్రూప్ ఆస్తులు ఫ్రీజ్ చేసిన ఈడీ

మొదటిపేజీ తరువాయి
SREI గ్రూప్‌లోన్ డిఫాల్ట్, మనీలాండరింగ్ కేసులో సోదాలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. బ్యాంకు ఖాతాల్లోని రూ.1.50 కోట్లు, డీమ్యాట్, సెక్యూరిటీల్లో రూ.2.90 కోట్లు ఫ్రీజ్ చేసినట్టు తెలిపారు. నగదు, బంగారు ఆభరణాలు కలిపి రూ.1.95 కోట్ల విలువ ఉంటుందని అధికారుల అంచనా. AMR, AMRL, ARSS గ్రూపులు SREI సంస్థల నుంచి భారీగా రుణాలు తీసుకున్నట్లు ఈడీ గుర్తించింది. రుణాల డిఫాల్ట్‌తో పాటు నిధుల మళ్లింపు, రౌండ్-ట్రిప్పింగ్‌పై ఈడీ సందేహాలు వ్యక్తం చేసింది. రెండు గ్రూపులకు సంబంధించి రూ.1,111 కోట్ల రుణాలు బకాయి ఉన్నట్లు గుర్తించింది. సోదాల్లో లభించిన ఆధారాలను పరిశీలిస్తున్నామని ఈడీ ప్రకటించింది.

# 22ఏ భూములపై ప్రభుత్వం కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి
22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూములపై వచ్చిన అభ్యంతరాలు, రికార్డులు, చట్టపరమైన అంశాలను పరిశీలించి పరిష్కార మార్గాలను సూచించనుంది.

**ఫాస్ట్‌ట్రాక్‌లో పరిష్కారం**
22ఏ జాబితాలో చేరిన ప్రైవేటు భూముల కారణంగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన సందర్భాల్లో అర్హత ఉన్న యజమానులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వం నిర్ణయించింది. భూముల వర్గీకరణ, రెవెన్యూ రికార్డులు, న్యాయపరమైన అంశాలను పరిశీలించి అర్హత ఉన్న కేసులను వేగంగా పరిష్కరించేలా కమిటీ పనిచేయనుంది. ఇటీవల అసెంబ్లీలో 22ఏ భూములపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 12 అంశాలతో కూడిన కార్యాచరణను ప్రకటించారు. ఇందులో అసైన్డ్ భూములు, ఆమోదిత లేఅవుట్లలోని భూములు, జీఓ 59, జీఓ 118, నాలా చార్జీలు, అనధికార లేఅవుట్లు తదితర అంశాల పరిష్కారానికి చర్యలు ప్రకటించారు.

**పొంగులేటి ఆదేశాలతో..**
ముఖ్యమంత్రి అసెంబ్లీ ప్రకటన నేపథ్యంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాలతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేసినట్లు సమాచారం. 22ఏ సమస్యల

# ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే గుర్తించి ముందస్తు చర్యలు

- రైతులు, తాగునీరు, పశుసంపద, విద్యుత్ రంగాలపై ప్రత్యేక దృష్టి
- 17 జిల్లాల్లో 20 నుంచి 46 శాతం వరకు తక్కువ వర్షపాతం
- ఎల్‌నినో పై స్వల్పకాలిక చర్చలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 18:**
ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం లోటు ఏర్పడే అవకాశం ఉందని ముందుగానే గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాలపై ముందస్తు ప్రణాళికతో పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం శాసనసభలో ఎల్‌నినోపై జరిగిన స్వల్పకాలిక చర్చలో మంత్రి మాట్లాడారు.

ఎల్‌నినో గతంలో 1951, 1965, 1972, 1982, 1987, 2002, 2015 సంవత్సరాల్లో వచ్చినప్పటికీ ఈసారి మాత్రం చాలా క్లిష్టమైన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల కొన్ని జిల్లాల్లో సాధారణ వర్షపాతం కంటే గణనీయమైన లోటు నమోదవుతోందని తెలిపారు.

ఈ నెల 10వ తేదీ వరకు నమోదైన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరిలో 21 శాతం, హైదరాబాద్‌లో 22 శాతం, మెదక్‌లో 23 శాతం, వికారాబాద్‌లో 26 శాతం, మేడ్చల్-మల్కాజిగిరిలో 28 శాతం, జనగామలో 30 శాతం, ఆదిలాబాద్‌లో 31 శాతం, మహబూబ్‌నగర్‌లో 32 శాతం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండలో 33 శాతం, సూర్యాపేటలో 34 శాతం, వరంగల్, ఖమ్మంలో 37 శాతం, నారాయణపేటలో 38 శాతం, నాగర్‌కర్నూల్‌లో 39 శాతం, వనపర్తిలో 41 శాతం, హనుమకొండలో 42 శాతం, జోగులాంబ గద్వాలలో 46 శాతం వరకు సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైందని వివరించారు. కొన్ని మండలాల్లో ఒకేసారి క్లౌడ్ బరెస్ట్ జరిగినట్లు ఒక నెలలో పడాల్సిన వర్షం ఒక గంటలో కురిస్తే రికార్డులలో వర్షపాతం నమోదైనా వాస్తవానికి ఆనీరు ప్రజలకు ఉపయోగపడదని వివరించారు.

ముఖ్యమంత్రి స్థాయిలో ముందస్తు సమీక్షలు
ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు ఇప్పటికే ఉన్నతస్థాయి సమీక్షలు నిర్వహించారని , తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో రైతులు ఏ పంటలు సాగు చేయాలి, అందుబాటులో ఉన్న నీటిని ఎలా వినియోగించుకోవాలి అనే అంశాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులతో మండలాలు, ప్రధాన గ్రామాల వారీగా సమీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.
జూలై 17న జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల రాబోయే పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. కేబినెట్ నిర్ణయాలకు అనుగుణంగా ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు ఆయా జిల్లాల్లో ఉన్నతస్థాయి సమీక్షలు నిర్వహించి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నష్టనివారణ చర్యలు చేపట్టారని చెప్పారు.

**33 లక్షల పంప్‌సెట్లకు నిరంతర విద్యుత్**
వర్షాభావ పరిస్థితుల్లో పంటలను కాపాడుకునేందుకు రైతులు బోర్లపై ఆధారపడుతున్నారని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 33 లక్షల పంప్‌సెట్లు పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. దీంతో విద్యుత్ వినియోగం అనూహ్యంగా పెరిగిందన్నారు. సెప్టెంబర్ 9న రాష్ట్ర విద్యుత్ డిమాండ్ సుమారు 19,575 మెగావాట్లకు చేరిందని, ఇలాంటి పరిస్థితుల్లోనూ రైతులకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడటానికి ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

**పశుసంపదపైనా ప్రత్యేక దృష్టి**
ఎల్‌నినో ప్రభావం కేవలం వ్యవసాయం, తాగునీటికే పరిమితం కాదని, పశుసంపదపైనా ప్రభావం చూపే అవకాశం ఉందని మంత్రి అన్నారు. పశువులకు మేత, నీటి లభ్యత విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేయాలని కేబినెట్‌లోనే పశుసంవర్ధక, వ్యవసాయ శాఖలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.

**కేంద్రం నుంచి అన్ని రంగాల్లో సహకారం అవసరం**
ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరించాలని మంత్రి కోరారు. ఇప్పటికే రాష్ట్ర కేబినెట్ కేంద్ర సహకారం కోరుతూ తీర్మానం చేసిందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లారని తెలిపారు. తెలంగాణ ప్రజలను ఎల్‌నినో ప్రభావం నుంచి కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం తన వంతు బాధ్యతగా ముందస్తు చర్యలు తీసుకుంటోందని కేంద్ర ప్రభుత్వం కూడా పెద్దన్న పాత్ర పోషించి అన్ని రంగాల్లో రాష్ట్రానికి పూర్తి సహకారం అందించాలని మంత్రి పొంగులేటి కోరారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన సమయం ఇదేనని మంత్రి పేర్కొన్నారు.

# వచ్చే ఏప్రిల్ నాటికి పనులు పూర్తి కావాల్సిందే...

- గత పుష్కరాల్లో తలెత్తిన సవాళ్లు ఈసారి పునరావృతం కావొద్దు
- ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసుకుని సమష్టిగా ఏర్పాట్లు చేయండి
- "గోదావరి పుష్కరాలు-2027" కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో అధికారులకు మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలు

**హైదరాబాద్, త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 18 :**
కుంభమేళా తరహాలోనే రాబోయే గోదావరి పుష్కరాలను నిర్వహించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని, అందుకు అనుగుణంగా వచ్చే ఏప్రిల్ నాటికి పనులు పూర్తయ్యేలా ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసుకుని సమష్టిగా ముందుకెళ్లాలని అధికారులను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. గత పుష్కరాల్లో తలెత్తిన సవాళ్లు ఈసారి పునరావృతం కాకుండా క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని వారికి దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం ఆయన అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్‌లో నిర్వహించిన "గోదావరి పుష్కరాలు - 2027" కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా... గోదావరి పుష్కరాల సన్నద్ధత,




ప్రముఖ దేవాలయాల వద్ద అభివృద్ధి పనులు, ఘాట్ల నిర్మాణం, రవాణా, మౌలిక వసతులు, ఇతర ఏర్పాట్ల పురోగతిపై సమీక్షించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పుష్కర ఏర్పాట్లలో సమన్వయ లోపం తలెత్తకుండా జిల్లాలవారీగా ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. రద్దీ అధికంగా ఉండే టైర్-1 ప్రాంతాల్లో అత్యాధునిక సాంకేతికతతో కూడిన కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా చేపట్టాల్సిన అదనపు ఏర్పాట్లపై ఘాట్ల వారీగా ప్రత్యేకంగా కలెక్టర్లతో క్షేత్రస్థాయి అధ్యయనం చేయించామన్నారు. పుష్కరాలు మొదలయ్యే నాటికి పూర్తయ్యే అవకాశమున్న పనులకే తొలుత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. చివరి వరకూ వేచి చూడకుండా గ్రౌండ్ రియాల్టీకి అనుగుణంగా ప్రతి పనికి ఒక నిర్దేశిత గడువును విధించుకోవాలని ఆదేశించారు. ఆయా పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేలా ఇంటిగ్రేటెడ్ డ్యాష్‌బోర్డ్‌ను వెంటనే అందుబాటులోకి తేవాలని స్పష్టం చేశారు. ఇంజినీర్ల కొరత తలెత్తకుండా ఆర్‌అండ్‌బీ, ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్‌పై తీసుకోవాలన్నారు. పుష్కరాల సమయంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ముందే ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించాలని చెప్పారు. భద్రాచలం వద్ద ఎస్‌టీపీ నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. ఎన్ని నిధులనైనా కేటాయించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని, పుష్కర ఏర్పాట్లు, పనుల నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని తేల్చి చెప్పారు.

# గణేష్ నవరాత్రులు సమాజాన్ని ఏకం చేసే వేడుక: తలసాని

**హైద్రాబాద్ , త్రినెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.**
గణేష్ నవరాత్రులు ఒక ఆధ్యాత్మిక పండుగ మాత్రమే కాదని, సమాజాన్ని ఏకం చేసే ఒక గొప్ప వేడుక అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గణేష్ నవరాత్రులలో భాగంగా ఆయన మోండా డివిజన్, పద్మారావు నగర్ లలోని పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను దర్శించి గణ నాధులకు పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించారు.

**మోండా డివిజన్ లో...**
మోండా డివిజన్ లోని పలు ప్రాంతాలలో బుధవారం రాత్రి మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గణనాధులను దర్శించుకున్నారు. బండి మెట్ లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గందె నాగులు, బండి మెట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, రాక్ స్టార్ ఫ్రెండ్స్ అసోసియేషన్, రాజ్ కమల్ ఫ్రెండ్స్ అసోసియేషన్, సెకండ్ బజార్, మారుతి వీధి లలో ప్రతిష్టించిన గణ నాధులను దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు గందె నాగులు, కొండాపురం మహేష్ కుమార్ యాదవ్, అమర్, సత్యనారాయణ, శ్రీనాథ్ జయరాజ్, గందె సంతోష్, ఆనంద్ పాటిల్, అబ్బాస్ తదితరులు ఉన్నారు.





**పద్మారావు నగర్ ....**
మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బుధవారం రాత్రి పద్మారావు నగర్ లోని పలు బస్తీలు, కాలనీలో ప్రతిష్టించిన గణపయ్య లను దర్శించుకున్నారు. ముందుగా హమాలీ బస్తీలోని దర్గా వద్ద టీమ్ హిందు సామ్రాట్ ఆధ్వర్యంలో, నెరేటి రవి ఆధ్వర్యంలో ని సిద్ధి వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్, శివాజీ అసోసియేషన్, పద్మారావు నగర్ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్, వాకర్ టౌన్ లో శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం వద్ద, ఈశ్వరమ్మ బస్తీ, బెల్వ డరే గార్డెన్ అపార్ట్మెంట్ లో, సవరాల బస్తీలో ఎల్లేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుడిని, బాపూజీ నగర్ లో శ్రీ విష్ణు శివాజీ యూత్ ఆధ్వర్యంలో, ముషీరాబాద్ క్రాస్ రోడ్డులో శక్తి యూత్ అసోసియేషన్, భోలక్ పూర్ లో భగత్ సింగ్ యూత్ అసోసియేషన్, స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్, మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ని మణికంఠ యూత్ అసోసియేషన్, ఎవర్ గ్రీన్ ఫ్రెండ్స్ అసోసియేషన్, సెవెన్ హిల్స్ అసోసియేషన్, వీ×+ కాలనీ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధులను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే వెంట కార్యక్రమంలో పద్మారావు నగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, అంబులెన్స్ సురేష్, శ్రీనివాస్, మహేందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, వెంకటరమణ, సుధాకర్ రెడ్డి, కొత్తూరు వెంకట్, లంకరాజు తదితరులు ఉన్నారు.

# గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మల్కాజిగిరి సీపీ సుమతి

హైదరాబాద్: గణేశ్ నిమజ్జనాలను పురస్కరించుకొని సరూర్‌నగర్ మినీ ట్యాంక్ బండ్‌పై ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ట్యాంక్ బండ్‌పై చేపట్టిన ఏర్పాట్లను మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టామని కమిషనర్ తెలిపారు. సరూర్‌నగర్ చెరువు పరిసరాల్లో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీస్, జీహెచ్ఎంసీ, విద్యుత్, వైద్య విభాగం తదితర శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని కమిషనర్ వివరించారు.
చెరువుకట్టపై నిరంతరం నిఘా ఉండేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. అనంతరం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో



సీసీ కెమెరాల పనితీరును ఆమె పర్యవేక్షించి.. సిబ్బందికి సూచనలు చేశారు. విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్య సేవలు, వైద్య సదుపాయాలతో పాటు నిమజ్జన విధుల్లో పాల్గొనే అధికారులు పాల్గొన్నారు.

సిబ్బందికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు సంబంధించిన అధికారులు తెలిపారు. భక్తులందరూ పోలీస్, అధికార యంత్రాంగానికి సహకరించాలని నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కమిషనర్ సుమతి సూచించారు. ఎల్బీ నగర్ డీసీపీ, ఏసీపీ, ట్రాఫిక్ విభాగం, పోలీస్ అధికారులు, సిబ్బంది, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్, వాటర్ వర్క్స్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల

# ఎల్నినో ఎదుర్కొనేందుకు కేంద్రం సహకారం అందించాలి

**-సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 18:**
మదాపూర్ లో జరుగుతున్న దక్షిణ రాష్ట్రాల వ్యవసాయ మంత్రుల సదస్సులో శుక్రవారం కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
పీఎంఏవై-జీ పథకంలో భాగంగా మొదటి విడతగా రాష్ట్రానికి 2 లక్షల ఇండ్లను కేటాయించిన సందర్భంగా కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ కృతజ్ఞతలు తెలిపారు.
11,56,915 అర్హులైన గ్రామీణ కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయాలని గత జూలైలో కేంద్రమంత్రికి ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.
రాష్ట్ర డిమాండ్‌కు అనుగుణంగా మిగిలిన 9.56 లక్షల ఇండ్లను కేటాయించాలని కేంద్రమంత్రిని సీఎం కోరారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎల్నినో ప్రభావంపై కేంద్ర మంత్రికి సీఎం వివరించారు.
వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయంలో విద్యుత్ వినియోగం పెరిగిందని సీఎం చెప్పారు. ఎల్నినో నేపథ్యంలో తాగునీరు, విద్యుత్ కొరత తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసిందని సీఎం కేంద్రమంత్రి కి వివరించారు. వ్యవసాయ రంగంలో ఎల్నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్రం నుంచి అవసరమైన సహకారం అందించాలని సీఎం కోరారు.
దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యాన్ని అందిస్తున్నామని, సన్న వడ్లకు రూ.500 బోనస్ అందించి ప్రోత్సహిస్తున్నామని,
అదే విధంగా ఎల్నినో నేపథ్యంలో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులకు ప్రోత్సహిస్తున్నట్లు ముఖ్యమంత్రి సీఎం వివరించారు.
250 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్రూట్స్, వెజిటెబుల్ మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని సీఎం కేంద్ర మంత్రి కి తెలిపారు.
పంట మార్పిడిపై రైతులను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని గుర్తించి సహకరించాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్
సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నే క్రిశాంక్ అరెస్టు

**పలు సెక్షన్స్ కింద కేసు నమోదు**

**హైదరాబాద్, త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 18:**
బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నే క్రిశాంక్ పై నాంపల్లి పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన చేశారు. ఇటీవల సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లో కేటీఆర్ పీఏ, పీఆర్వో లపై పోలీసు ఉన్నతాధికారులు దాడి చేయించారని ఎక్స్ (ట్విట్టర్) లో క్రిశాంక్ పోస్ట్ చేశారు. అదే విధంగా
కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఓ ఐపీఎస్ అధికారి , రిటైర్మెంట్ కు దగ్గర ఉన్న ఏసీపీలు దాడికి ప్రోత్సహించారని ట్విట్ లో క్రిశాంక్
పేర్కొన్నారు. పోలీసు అధికారులపై అనుచిత ఆరోపణలపై నాంపల్లి పోలీసులకు హైదరాబాద్ సిటీ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శంకర్ రెడ్డి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో క్రిశాంక్ పై సెక్షన్లు 224, 195(1), 353(1) బి.ఎన్.ఎస్. పోలీస్ అసంతృప్తి ప్రేరేపణ చట్టం, 1922లోని సెక్షన్ 3 కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మన్నే క్రిశాంక్ ను అదుపులోకి తీసుకొని కింగ్ కోఠి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం నాంపల్లి కోర్టుకు తరలించారు.

# వినాయకుడు..సర్వదేవతా స్వరూపుడు : డా.కె.ధర్మారావు



**హైదరాబాద్, త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 18:**
వినాయకుడు..సర్వదేవతా స్వరూపుడు అని సమీకృత అంతర్జాతీయ తెలుగు సాంస్కృతిక సారస్వత సంఘం వ్యవస్థా పక అధ్యక్షులు సంస్కృతిరత్న డా.కె. ధర్మారావు అన్నారు. బర్కత్ పురలోని సంస్థ కార్యాల యంలో ఇట్ క్లా, ఫాస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నా యి. ఈ సందర్భంగా వినాయకుడికి ధర్మారావు ప్రత్యేక పూజలు నిర్వహించా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛమైన మనసుతో, మంచి హృద యంతో శ్రీ గణపతిని ఆరాధిస్తే, ఆయన మన ప్రతి మంచి కార్యాన్ని విజయవం తం చేసి, అన్ని విఘ్నాలను తొలగిస్తా డని తెలిపారు. సమస్త విఘ్నాలను తొల గించి, శు భాలను చేకూర్చే ప్రథమ పూజ్యుడు మన గణపతి అని, ఏ పూజ, ఏ కార్యం ప్రారం భించినా ముందుగా వినాయ కుడిని స్మరించుకోవడం మన సనాతన సంప్రదాయం, ఆయన రూపం, గుణాలు అన్నీ మంగళ కరమైనవే అన్నా రు. ఈ కార్యక్ర మంలో సంస్థల సభ్యులు, తదిత రులు వినాయకుని పూజలో పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలు కవితకు ఘన సన్మానం

**ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.**

మరిపెడ: మున్సిపల్ కేంద్రంలోని స్థానిక సీతారాంపురం ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తునుతీర్చిదిద్దడంలో అంకితభావంతో సేవలందిస్తూ,విద్యారంగంలో విశిష్ట ప్రతిభ కనబరిచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును స్వీకరించిన గంట్ల కవిత కు యంపీపియస్ సీతారాంపురం పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా శాలువా కప్పి సన్మానించారు.ఈ సమావేశానికి గుగులోత్ అర్జున్ సభా అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సీతారాంపురం పాఠశాల సముదాయప్రధానోపాధ్యాయులు సునీల్ కుమార్ హాజరై



మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం కాదని, సమాజానికి మార్గనిర్దేశం చేసే పవిత్రమైన బాధ్యత అని పేర్కొన్నారు. ఒక ఉపాధ్యాయుడు తరగతి గదిలో అందించే జ్ఞానం ఒక విద్యార్థి జీవితాన్నే కాకుండా, రేపటి సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తుందని అన్నారు.ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఆమె సేవలకు లభించిన గౌరవప్రదమైన గుర్తింపుగా పేర్కొన్నారు.ఒక మంచి ఉపాధ్యాయుడు పాఠాలను మాత్రమే బోధించడు... జీవితాన్ని ఎలా నిర్మించుకోవాలో నేర్పిస్తాడు అని కొనియాడారు. కవిత సేవలు మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా ఆమెను అభినందించినారు, వారిలో పాఠశాల ఉపాధ్యాయులు మంగీలాల్,లింగాల మహేష్ గౌడ్,వెంకటేశ్వరరావు,సందీప్,ఆదిలక్ష్మి,సారిక,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

## భక్తికి ప్రతిరూపంగా.. సేవకు చిరునామాగా దారావత్ వినోద్ నాయక్

**ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.**



కారేపల్లి వినాయక చవితి పర్వదినాన్నిపురస్కరించుకుని ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం గుంపెళ్లగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి కొత్తతండాకు చెందిన దారావత్ వినోద్ నాయక్ విగ్రహ దాతగా నిలిచారు. భక్తి భావంతో పాటు సామాజిక సేవా దృక్పథంతో ఆయన విగ్రహాన్ని అందించడం పట్ల గ్రామస్తులు, యువత హర్షం వ్యక్తం చేశారు.
వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రధాన అనుచరుడిగా ప్రజలతో మమేకమై సేవా కార్యక్రమాల్లో తనవంతు పాత్ర పోషిస్తున్న దారావత్ వినోద్ నాయక్, గుంపెళ్లగూడెం గ్రామంలో వినాయక వేడుకలకు విగ్రహాన్ని అందించడం ద్వారా తన సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, గణనాథుడి విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ దాత వినోద్ నాయక్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తూ ముందుకు సాగుతానని, భక్తి, సేవ, సామాజిక బాధ్యతతో ప్రజలతో కలిసి పనిచేయడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## జాబ్ మేళా కాదు.. మంత్రి కుటుంబం ప్రచార మేళా

### బీజేపీ మండల అధ్యక్షుడు పారెల్లి మహేష్

**ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.**




కోదాడలో జాబ్ మేళా పేరుతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి పద్మావతిరెడ్డి కుటుంబ ప్రచారం చేసుకుంటున్నారని బీజేపీ చిలుకూరు మండల అధ్యక్షుడు పారెల్లి మహేష్ ఆరోపించారు. గతంలో హుజూర్‌నగర్‌లో నిర్వహించిన జాబ్ మేళాకు ఎంత ఖర్చు చేశారు, ఎంతమంది హాజరయ్యారు, ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.జాబ్ మేళాల్లో నాణ్యమైన ఉద్యోగాల కంటే కాల్‌సెంటర్, మార్కెటింగ్, డెలివరీ వంటి ఉద్యోగాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. నకిలీ కంపెనీలు నిరుద్యోగుల నుంచి రిజిస్ట్రేషన్ పేరుతో డబ్బులు వసూలు చేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మహేష్ కోరారు.

## సోపూర్ గ్రామ సర్పంచ్ సంజయ్ కు జన్మదిన శుభాకాంక్షలు



### ఎమ్మార్పీఎస్ జిల్లా సెక్రెటరీ పోచీరం

**ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.**

పోతంగల్ :మండల కేంద్రంలోని సోంపూర్ గ్రామ సర్పంచ్ పవర్ కోమల సంజయ్ కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు గ్రామ సర్పంచిగా ఎన్నో విధాలుగా అభివృద్ధి పనులు చేసి పేరు ప్రతిష్టాలు సంపాదించారని ఎమ్మార్పీఎస్ నాయకుడు పోచీరం అన్నారు సోంపూర్ గ్రామంలో అభివృద్ధి దిశగా ఎన్నో పనులు చేస్తూ గ్రామ అభివృద్ధికి సహకారం అందిస్తూ పేరు ప్రతిష్టలు పొందిన వ్యక్తిగా ఎన్నో పనులు చేశారని ఆయన కొనియాడారు అదే విధంగా గ్రామంలో గ్రామ పెద్దలు ప్రజలు అందరూ జన్మదిన శుభాకాంక్షలుతెలియజేశారు

## వలిగొండలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

**ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.**



వలిగొండ మండల కేంద్రంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా శుక్రవారం అక్క చెల్లెలచెరువు ను నుపరిశీలించారు.ఎంపీడీఓ జి. జలంధర్ రెడ్డి, తహసిల్దార్ జి.దశరథ,ఎస్ఐ ఏ. శ్రీకాంత్ రెడ్డి. ఆర్ ఐ నగేష్, పంచాయతీ కార్యదర్శి ఎస్.కె రసూల్, పాల్గొని నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బారికేడ్లు,లైటింగ్, క్రేన్లు, పారిశుధ్యం, పోలీస్ బందోబస్తు ఏర్పాట్లపై చర్చించారు. అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులు నిర్ణయించారు.

## గోపాలరావుపేటలో అన్నదానం

**ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.**





మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని నాలుగో వార్డు గోపాలరావుపేటలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు అన్నదాన కార్యక్రమాన్నినిర్వహించారు. కో-ఆప్షన్ సభ్యులు గుండాగానివెంకన్న-పూలమ్మ దంపతుల కుమారుడు గుండాగాని వేణు-గీతాంజలి దంపతులు, వారి కుమార్తె పూజ్విక ఆధ్వర్యంలో ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, నూకల అభినవ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాలం సునీత రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పానుగోతు రామ్ లాల్, మున్సిపల్ కౌన్సిలర్లు మెరుగు రాము, జాటోత్ సురేష్ నాయక్, పానుగోతు రాములు, నీలా లచ్చిం, మెంతు అశోక్ కుమార్, అల్వాల ఉపేందర్ ప్రజాపతి, నాయకులు సయ్యద్ సర్వర్ బాయ్, యాకూబ్ పాషా, శశిరేఖ, శ్రీలత, కోటమ్మ, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు. వినాయక కమిటీ సభ్యులు జినుక అనిల్, చింత తారకేశ్వర్, చింత కార్తీక్, సాయిరాం, యశ్వంత్, శ్రీను తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## వినాయక నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు

**ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.**





బాన్సువాడ నియోజకవర్గంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ఆధ్వర్యంలో అధికారులు పరిశీలించారు. బాన్సువాడ పట్టణంలో పాత బాన్సువాడ చావిడి నుంచి కల్కి చెరువు వరకు నిమజ్జన రూట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు.ఈ సందర్భంగా కాసుల బాలరాజు మాట్లాడుతూ.. వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలోభక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు. ఉత్సవ కమిటీలు, భక్తులు పోలీసు, అధికార యంత్రాంగానికిసహకరించాలని సూచించారు. నిమజ్జన రూట్‌లో ట్రాఫిక్నియంత్రణ, విద్యుత్, పారిశుద్ధ్యం, తాగునీరు, భద్రతా చర్యలను పరిశీలించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతోపనిచేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, కృష్ణారెడ్డి, మాసాని శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ ఖలీఖ్, గోపాల్ రెడ్డి, వెంకన్న, శివదయాళ్, ఎజాజ్, వహాబ్, లింగమేశ్వర్, పోలీసు, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, ఆర్ అండ్ బీ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో ఘనంగా అన్నదాన కార్యక్రమం






**ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.**

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు కె.పి.హెచ్.బి బ్రాంచ్ ఎస్.జి.డి ప్రైవేట్ లిమిటెడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుని మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అన్నదాన దాత శ్రీమతి బరుపటి ఉపేంద్ర వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్.జి.డి ఆర్గనైజేషన్ సీఈఓ బరుపటి శ్రీకాంత్, శ్రీను కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.
సుమారు 800 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా గణనాథుని ఆశీస్సులతో సంస్థ ఉద్యోగులు, అరుణోదయకాలనీవాసులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు, కాలనీవాసులు, భక్తులు, శ్రీలత, రిషిక, సమీనా, నైనిక, మధువన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన ముద్దసాని కిరణ్ రెడ్డి



**ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.**

వలిగొండ: మండలం మొగిలిపాక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మచ్చ రాములు, ముత్యాలు తల్లి మచ్చ పోషమ్మ మరణించారని తెలుసుకుని, శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జడిగే బుచ్చయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బీమనబోయిన బిక్షపతి, ఉప సర్పంచ్ షేక్ సైదులు, వార్డు సభ్యులు పబ్బు వెంకటేష్, మచ్చ సునీత స్వామి, మాజీ సర్పంచ్ జక్కుల శంకరయ్య, మాజీ ఉప సర్పంచ్ బీమనబోయిన నర్సింహ, మాజీ పాల సంఘం చైర్మన్ పబ్బు సత్తయ్య, మద్ది పాండురంగారెడ్డి, మాజీ వార్డు సభ్యులు జడిగే సత్యరాములు, ముద్దసాని శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జడిగే గోపాల్, ఉక్కుర్తి బిక్షపతి, జక్క శ్రీనివాస్ రెడ్డి, మచ్చ నవీన్, పబ్బు మల్లేష్, కొండమీది సురేందర్, గుండాల రమేష్, మొగిలిపాక పెంటయ్య, మర్ల లక్ష్మయ్య, సింగం మహేష్, పబ్బు బాలకృష్ణ, బీమనబోయిన మచ్చేందర్, షేక్ ఖాసీం, షేక్ అజిత్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో సెప్టెంబర్ 19న మెగా జాబ్ మేళా

**ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.**



సూర్యాపేట, పరిసర జిల్లాల యువతకు వేలాది ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో కోదాడలో సెప్టెంబర్ 19న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 200-250 కంపెనీలు పాల్గొనే ఈ కార్యక్రమానికి ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, డిగ్రీ, ఐటీఐ విద్యార్థులు హాజరై అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
: సి.సి. రెడ్డి కాన్వెంట్, కోదాడ. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనకీనగర్ గ్రామ సర్పంచ్ బానోతు అనూష రవికుమార్, చిలుకూరు మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బి. రాజేష్ నాయక్ కోరారు.

## గణేష్ నవరాత్రి పూజల్లో పాల్గొన్న గుడిపూడి నవీన్ రావు

**ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.**



మరిపెడ మున్సిపల్ కేంద్రంలోనీ 10వ వార్డులో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలను నిర్వహించిన. మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు,వారి వెంట10వ వార్డ్ బీఆర్ఎస్ నాయకులు బాదావత్ రవి నాయక్, ఐనాల పరశురాములు,5వ వార్డు కౌన్సిలర్ బోడ భాస్కర్,13వ వార్డు బీఆర్ఎస్ నాయకులు గంట్ల మహిపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పరశురాములు, రవి, వీరబాబు, కృష్ణ, ఇద్దయ్య, రాకేష్, రాజా, వెంకటేష్, దశరథం, వీరన్న, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శనివారం సెప్టెంబర్ 19,2026
www.trinetnews.com

# సేవలో ముందంజ ప్రచారంలో వెనకంజ

**•చిన్నారుల కోసం తన వంతు సహాయం!**
**•పదవి లేకున్నా సేవ ఆగలేదు**
**•కలకోట పాఠశాల విద్యార్థులకు స్టీల్ గ్లాసులు అందించిన మాజీ సర్పంచ్ ఎస్.కె. వజీర్**

ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.
చిన్నారుల సంక్షేమం కోసం తనవంతు సహాయం అందించాలనే తపన.. పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన వస్తువులను సొంత ఖర్చుతో సమకూర్చడం, చేసిన సేవకు ప్రచారం కోరుకోకుండా ముందుకు సాగడం, రావినూతల మాజీ సర్పంచ్ షేక్ వజీర్ (ఎస్.కె. వజీర్) సేవాభావానికి నిదర్శనంగా నిలుస్తోంది. పదవిలో ఉన్న సమయంలోనే కాకుండా పదవి ముగిసిన తర్వాత కూడా విద్యార్థుల అవసరాలను గుర్తించి తనవంతు సహకారం అందిస్తున్నారు. మండలంలోని కలకోట గ్రామంలోని ఎంపీపీఎస్ హెచ్‌డబ్ల్యూ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో 65 స్టీల్ గ్లాసులను విద్యార్థులకు అందజేశారు. ప్రీ–ప్రైమరీ, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు అల్పాహార సమయంలో రాగిజావ, పాలు తీసుకునేందుకు వీలుగా ఈ గ్లాసులను అందించారు. విద్యార్థుల అవసరాన్ని గుర్తించి సొంత ఖర్చుతో గ్లాసులు అందించడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు వజీర్‌ను



అభినందించారు.

చిన్నారులంటే ప్రత్యేక అభిమానం ఎస్.కె. వజీర్‌కు

చిన్నారులంటే ప్రత్యేక అభిమానం ఉందని స్థానికులు తెలిపారు. విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వు చూడటమే తనకు సంతృప్తినిస్తుందని ఆయన చెబుతుంటారని పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులు కోరినప్పుడు స్పందిస్తూ వాలీబాల్, బంతులు, బ్యాడ్మింటన్ తదితర క్రీడా సామగ్రిని కూడా అందిస్తున్నారని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావ, పాలు అందించే సమయంలో ఇబ్బందులు లేకుండా గ్లాసులు, ప్లేట్లు తదితర సామగ్రిని సొంత ఖర్చుతో అందిస్తున్నారని చెప్పారు. పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల అవసరాలను తెలుసుకుని, తనకు సాధ్యమైన సహాయం చేయడం ఆయన సేవా దృక్పథానికి నిదర్శనమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

ప్రచారం కాదు. సేవే ముఖ్యం

సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టినా వాటిని ప్రచారం చేసుకోవడానికి ఎస్.కె. వజీర్ ఆసక్తి చూపరని స్థానికులు తెలిపారు. "సహాయం చేయడం మన బాధ్యత.. దానికి ప్రచారం అవసరం లేదు" అనే భావనతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని చెప్పారు. రాజకీయ పదవి ఉన్నప్పుడే కాకుండా మాజీ సర్పంచ్‌గా బాధ్యతలు ముగిసిన తర్వాత కూడా ప్రజలకు, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు తనవంతు సహకారం అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందించే చిన్న సహాయం కూడా వారి దైనందిన జీవితంలో ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

ఘనంగా సన్మానం

ఈ కార్యక్రమానికి ఎంఈఓ దామాల పుల్లయ్య, కలకోట కాంప్లెక్స్ హెచ్‌ఎం దాసరి సునీల్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉపాధ్యాయులు ప్రీతి, అంజమ్మ, ఆంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎస్.కె. వజీర్‌ను ఎంఈఓ, పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ దామాల పుల్లయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంక్షేమానికి దాతలు అందించే సహకారం ఎంతో విలువైనదని అన్నారు. విద్యార్థుల అవసరాన్ని గుర్తించి సొంత ఖర్చుతో 65 స్టీల్ గ్లాసులు అందించిన ఎస్.కె. వజీర్‌ను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలపై సమాజంలో మరింత బాధ్యతను పెంచుతాయని పేర్కొన్నారు. పదవి ఉన్నా లేకున్నా.. విద్యార్థుల అవసరాల కోసం ముందుకు వస్తూ సేవ చేయడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని పలువురు కొనియాడారు.

# కోహెడ బాడుగుల చెరువుకు 2 కోట్ల 40 లక్షల రూపాయలు మంజూరు

**•రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శెట్టి సుధాకర్**

ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.
సిద్దిపేట జిల్లా కోహెడ లోని బాడుగుల చెరువుకు 2- 40 రూపాయలు మంజూరు చేసినందుకు గాను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షులు శెట్టి సుధాకర్ పటేల్ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక శాసన సభ్యులు రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ సంఘం శాఖా మాత్యులు పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు రావు తాము కోరిందే తడవుగా మంజూరి ఇచ్చారని,ఈ సందర్భంగా ఇరువురు మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శెట్టి సుధాకర్ మాట్లాడుతూ, కోహెడ మండల కేంద్రంలోని బాడుగుల చెరువును హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న ఎల్లమ్మ చెరువు తరహాలో పర్యాటకంగా ప్రాంతంగా తీర్చిదిద్దాలని తాము




కోరామని వివరించారు. ఇటీవల కోహెడ మండలంలోని ఆయా గ్రామాల్లో సందర్శనకు వచ్చిన సందర్భంలో తన సహచర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు తో మాట్లాడి కోహెడ మండల కేంద్రంలోని బాడుగుల చెరువు అభివృద్ధి, నీటి నిల్వ చేసేందుకు అనువైన ఆ స్థితిని కల్పించడం అలాగే సుందరీకరణకు గాను నిధులు కేటాయించాలని రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ కోరడం జరిగిందని అన్నారు. అదేవిధంగా హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న పొన్నం ప్రభాకర్ రానున్న రోజుల్లో సైతం కోహెడ మండలం అభివృద్ధి పథంలో ముందుకు పోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు . కోహెడ మండలం తంగళ్లపల్లి గ్రామంలో రెండు వందల కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరీ చేయించి, రాబోయే విద్యా సంవత్సరంలో స్కూల్ ప్రారంభించే దిశగా పనులు వేగంగా నడుస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బందెల సుజాత బాలకిషన్, సర్పంచ్ ల ఫోరమ్ కన్వీనర్ కరివేద చంద్రారెడ్డి,మాజీ సర్పంచ్ లు కర్ర రవీందర్, దొమ్మాట జగన్ రెడ్డి, బీమ్ రెడ్డి మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండిపెల్లి నారాయణ గౌడ్, బోయిని జయరాజు,వేల్పుల వెంకటస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దూలం శ్రీనివాస్ గౌడ్,ఎస్సీ సెల్ జిల్లా నాయకులు చింతకింది శంకర్,చెప్యాల రవీందర్, మల్లయ్య,సంతోష్ రెడ్డి,ముంజ శ్రీనివాస్,రవీందర్, తదితరులు పాల్గొన్నారు

# రామాలయంలో ప్రధాని మోడీకి ఆశీస్సుల దీపం వెలిగించిన కార్యకర్తలు

**•ప్రధాని ఘనంగా జన్మదిన వేడుకలు**
**•మిన్నంటిన సంబరాలు**

ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం అలాగే ఆయన ప్రజాజీవితంలో వివిధ హోదాల్లో పనిచేసి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జాతీయ పార్టీ నెలరోజుల పాటుగా ఇచ్చిన సేవా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహించినట్లు బిజెపి జిల్లా కార్యదర్శి ఖమ్మం వెంకటేశం తెలిపారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి, పార్వతి రాజరాజేశ్వర స్వామి వారల దేవస్థానం హరిహర క్షేత్రంలో గురువారం రాత్రి 7 గంటల సమయంలో బిజెపి కార్యకర్తలతో కలిసి
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి ఆశీస్సుల దీపం




వెలిగించారు.

బిజెపి మండలశాఖ, బిజెపి మహిళమోర్చా సభ్యులతో కలిసి ప్రధాని మోడీ కి ఆశీస్సుల దీపం వెలిగించి భగవంతుని ఆశీర్వాదంతో మరింతగా అంటే ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.దేశ ప్రగతిని మార్చేలా పనిచేసే సంకల్పాన్ని మోదీ కి ప్రసాదించాలని భగవంతుని వేడుకున్నట్లు తెలిపారు.

కోహెడ ఎస్బిఐ బ్యాంక్ రోడ్డులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ ప్రాంతంలో ప్రధాని మోడీని పొగుడుతో చేసిన నినాదాలు మిన్నంటేనాయి.

ఈ కార్యక్రమంలో ఖమ్మం వేంకటేశం, జాలిగం రమేష్, పెర్యాల సాగర్ రావు, గుగ్గిళ్ల శ్రీనివాస్–లత,బండ జగన్ యాదవ్, నాగు అజయ్, బత్తిని మంజులరమేష్, బండ సుమన్–స్వప్న, రామంచ రాంచంద్రరెడ్డి, కొండబత్తిని సతీష్, నరాల శ్రీకాంత్, కట్ట ప్రవీణ్, బత్తిని రమేష్, తడకల అజయ్ రెడ్డి, ముంజ సాగర్, తలారి సుధాకర్, పొన్నాల సాగర్, పందిపల్లి రవితేజ, పేసరు శ్రీకాంత్,శివ, మహిళలు శ్రవంతి, మిట్టపల్లి విమల, జెట్టి లచ్చవ్వ,ప్రమీల, వడ్డేపల్లి కనకవ్వ, ఎగుర్ల కనకవ్వ, నల్లూరి అరుణ, చందన, కచ్చూ స్వరూప, నందన, వెల్దండి సత్తవ్వ, బిజెపి జిల్లా మండల గ్రామ బాధ్యులు మహిళలు స్థానిక బిజెపి వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# రైతు సంఘం జాతీయ మహాసభలకు సహకరించండి...

**•రైతు సంఘం జాతీయ నాయకులు జూలకంటి రంగారెడ్డి..**

ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.
నవంబర్ 15వ తేదీ నుండి 18వ తేదీ వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే జాతీయ రైతు సంఘం మహాసభలను విజయవంతం చేయాలని అందుకు రైతాంగం పెద్దఎత్తున ఆర్థికసాయం అందించాలని కోరుతూ దామరచర్ల మండల కేంద్రంతో పాటుగా మండల పరిధిలోని వాడపల్లి గ్రామంలో రైతు సంఘం జాతీయ నాయకులు జూలకంటి రంగారెడ్డి పర్యటించారు,ఇట్టి సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర ఇవ్వకుండా జీవితాలతో చె ల గా ట వ వా డ ం తె ం న్నా య ం ని విమర్శించారు,మహాసభలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి రైతు ప్రతినిధులు



హాజరవుతున్నారని దేశంలోని ఆయా రాష్ట్రాల్లో రైతులు పడే ఇబ్బందులను చర్చిస్తారని వాటికి పరిష్కార మార్గాలను రూపొందిస్తూ అనేక ఉద్యమాలకు రూపకల్పన చేస్తామని వివరించారు,ఇట్టి సందర్భంగా నల్లగొండ పట్టణంలో నవంబర్ 15వ తేదీన భారీ బహిరంగ సభ జరగనున్నట్లు అందులో రైతులే కాక మధ్యతరగతి ప్రజలు రైతుకూలీలు,ప్రజలు వేల సంఖ్యలో పాల్గొనాలని రైతుల సమస్యలతో పాటు కౌలురైతుల గురించి చర్చించి వారికి న్యాయం జరిగే చట్టాల కోసం మహాసభ నిర్ణయం తీసుకుంటామని రైతుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వాలకు,పాలకులకు రైతులు సరైన సమయంలో గుణపాఠం చెబుతారని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్,రైతుసంఘం మండల అధ్యక్షులు మాలోతు వినోద్ నాయక్,సీఐటీయూ నాయకులు దయానంద్,సీపీఐ(ఎం) వాడపల్లి నాయకులు ఖాజామోయినుద్దీన్,రవి,పిచ్చయ్య,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దబీరవల్లి మత్స్య పారిశ్రామిక సహకార ఎన్నికల్లో గొడుగు క్రిష్ణ ప్యానెల్ ఘన విజయం

**•నూతన అధ్యక్షుడిగా పిట్టల నాగేశ్వరరావు**
**•కార్యదర్శిగా రెడ్డిబోయిన వీరబాబు ఎన్నిక**

ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.



మండల పరిధిలోని పెద్దబీరవల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి గురువారం జరిగిన ఎన్నికల్లో గొడుగు క్రిష్ణ ప్యానెల్ విజయఢంకా మోగించింది. 9 మంది డైరెక్టర్లకు గానూ ఈ కూటమి 9 మంది డైరెక్టర్లను ఏకపక్షంగా గెల్చుకుంది. ఒక ఎస్సీ డైరెక్టర్ ముందే ఏకగ్రీవం కాగా మిగిలిన 8 మంది డైరెక్టర్లకు గురువారం ఎన్నికల అధికారి నిర్వహించిన ఎన్నికల్లో 66 మంది మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులు తమ ఓట్లను ఉపగించుకోగా అందులో 2 ఓట్లు చెల్లనివి గుర్తించారు. అనంతరం లెక్కింపు మాత్రం ఉత్కంఠభరితంగా సాగింది. పిట్టల నరేష్ ప్యానెల్, గొడుగు క్రిష్ణ ప్యానెల్ తీవ్ర పోటీ పడగా 9 మంది డైరెక్టర్లను గొడుగు క్రిష్ణ ప్యానెల్ పూర్తి మెజార్టీ సాధించి నూతన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాన్ని కైవసం చేసుకున్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా పిట్టల నాగేశ్వరావు( డ్రైవర్ ) తండ్రి అనంతులు ఎన్నికవ్వగా, ఉపాధ్యక్షుడిగా బూసి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు, సంఘం కార్యదర్శిగా రెడ్డిబోయిన వీరబాబు, డైరెక్టర్లుగా గొడుగు కృష్ణ, పులగం వెంకటకృష్ణ, కొరివి సుబ్బారావు, చట్టు శ్రీను, పిట్టల జీవరాజు, నాగటి లక్ష్మీనారాయణలు నూతన పాలక వర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ... ప్రభుత్వం నుంచి మత్స్య కార్మికులకు అందవలసిన సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తానన్నారు. భవిష్యత్తులో సంఘాన్ని అందరి సహకారంతో అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం

ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.



మండల పరిధిలో ముష్టికుంట్ల గ్రామం నందు నిర్వహించిన వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) రైతు శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వ్యవసాయ ఆత్మ కమిటీ చైర్మన్(మధిర) కర్నాటి రామ కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధిర ఏఆర్ఎస్ సైంటిస్ట్ రుక్మిణి దేవి ఈ శిక్షణ కార్యక్రమంలో రైతులకు వరి , చిల్లీ వెజిటబుల్ క్రాప్స్ లో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు మరియు చీడపీడలు నివారణ మీద ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ప్రస్తుత ఎల్ నినో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా నీటి వినియోగం తక్కువగా ఉన్నటువంటి పంటల సాగు వైపు మొగ్గు చూపాలని రైతులను కోరారు. అదే విధంగా సహాయ వ్యవసాయ సంచాలకులు (మధిర) ఇమ్మడి వాణిశ్రీ మాట్లాడుతూ... రైతులు అధిక మోతాదులో ఎరువుల వాడకాన్ని నియంత్రించి, పంటకు అవసరమైన సిఫారసు మేరకు మాత్రమే వినియోగించడం ద్వారా మంచి దిగుబడులు పొందవచ్చు అని తెలిపారు. అలాగే అపరాల సాగును ప్రోత్సహించాలని ఆమె కోరారు. సమగ్ర పోషక యాజమాన్యం లో రసాయన ఎరువులతో పాటు సేంద్రీయ ఎరువులు మరియు జీవన ఎరువులను సమతుల్యంగా వాడడం ద్వారా నేల సారం మరియు నేల ఆరోగ్యాన్ని మెరుగుపడుతుందని తెలిపారు. నేలలో సూక్ష్మజీవుల కార్యకలాపాలను మరియు పంట ఉత్పత్తి, నాణ్యతను పెంచుతుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్, ఎంటోమోలాజిస్ట్ నాగస్వతి, ముష్టికుంట్ల సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు, ఆత్మ డైరెక్టర్ కందుల పాపారావు, సొసైటీ ఛైర్మన్ బి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ సీతయ్యా, ఏఈఓఎస్ ముష్టికుంట్ల, లక్ష్మీపురం క్లస్టర్స్ రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో పాల్గొనాలి : ఎంఈఓ కొమరం నాగయ్య.

ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, బయ్యారం గ్రామం లోగల జిల్లా పరిషత్ పాఠశాల నందు ఈనెల 19వ తేదీన జోనల్ స్థాయి క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు జోనల్ స్థాయి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయని, మండల స్థాయి క్రీడా పోటీలను గత కొన్ని రోజులుగా నిర్వహించుకోవడం జరిగిందని, ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులను జోనల్ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని ఎంఈఓ కొమరం నాగయ్య తెలిపారు.పినపాక, కరకగూడెం మండలాల స్థాయి క్రీడా పోటీలలో ఎంపికైన క్రీడాకారులు 70వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే జోనల్ స్థాయి క్రీడా పోటీలను ఏడుళ్ళ బయ్యారం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు క్రీడా పోటీలలో పాల్గొనాలని, క్రీడాకారులకు భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఆయన ఆకాంక్షించారు.కావున సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఎంపికైన క్రీడాకారులు నిర్ణీత తేదీన సమయానికి హాజరై క్రీడా పోటీలను విజయవంతం చేయాలని కోరారు.

# నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలిస్తున అధికారులు.

ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.
ఆమనగల్ సూర సముద్రం చెరువును వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ ఏసిపి మరియు సిఐ,ఎస్ఐ ల తో కలిసి భక్తులకు, ప్రజలకు ఇబ్బంది కల్గవద్దని మున్సిపల్ అధికారులకు చైర్మన్ పత్య నాయక్ . ఆదేశించారు.భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని, ఎటువంటి ఆటంకాలు కలుగచేయాకూడదని నిమర్జనంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, చైర్మన్ పత్య నాయక్ . అన్నారు... ఈ కార్యక్రమంలో, మున్సిపల్ మేనేజర్, కౌన్సిలర్స్ ముక్తాల వెంకటయ్య,ఎనమల రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి,గుంద్రాతి కుమార్ గౌడ్,సురేష్ నాయక్,గూద్దెటి శివ, తదితరులు పాల్గొన్నారు



# ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలుకు చర్యలు,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.

ఖరీఫ్ సీజన్ లో జిల్లాలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దాన్యం కొనుగోలుకు చర్యలు చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు తో కలిసి జిల్లా పౌర సరఫరాలు, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, సహకార, కార్మిక శాఖల అధికారులు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం సకాలంలో కొనుగోలు చేసేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన మౌలిక వసతులు, గన్నీ సంచులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, హమాలీలు, రవాణా తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతం, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ముందుగానే నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి



సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేసి, రైతులకు చెల్లింపులు నిర్ణీత సమయంలో జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ, కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించడం, ధాన్యం సేకరణ, నిల్వలు, మిల్లులకు తరలింపు తదితర అంశాలను సమన్వయం చేయాలని, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ధాన్యం నాణ్యత, తేమ శాతం, ప్రమాణాలు, నిబంధనలు, కొనుగోలు విధానంపై అవగాహన కల్పించాలని, రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన ఏర్పాట్లను సంబంధిత సంస్థలతో సమన్వయం చేసి, కేంద్రాలలో రైతులకు అవసరమైన సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ధాన్యం విక్రయానికి సంబంధించిన చెల్లింపులు సకాలంలో జరిగేలా బ్యాంకింగ్ వ్యవస్థను సమన్వయం చేయాలని, రైతుల బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా బ్యాంకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సహకార శాఖ ఆధ్వర్యంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహిస్తూ, రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని కొనుగోలు కేంద్రాలలో తూకం, ధాన్యం రాక, నిల్వ, రవాణా తదితర ప్రక్రియలను సంబంధిత శాఖలతో సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలలో ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్, బస్తాల తరలింపు తదితర పనులకు అవసరమైన హమాలీలు, కార్మికుల లభ్యతను నిర్ధారించి, కార్మికుల సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని, రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి, ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తొలి 1000 రోజులే చిన్నారి భవిష్యత్తుకు బలమైన పునాది

**•చింతపల్లి మండలంలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమాలు**

ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.

మండలంలోని పోలేపల్లి రాంనగర్, చింతపల్లి అంగన్వాడీ కేంద్రాల్లో సీడీపీఓ సక్కుబాయి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, తల్లులు, చిన్నారులకు పోషకాహారం ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో గర్భధారణ ప్రారంభం నుంచి చిన్నారి రెండేళ్లు పూర్తయ్యే వరకు ఉండే తొలి 1000 రోజుల ప్రాముఖ్యత గురించి సీడీపీఓ సక్కుబాయి వివరించారు. ఈ కాలంలో తల్లి సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల శిశువు శారీరక, మానసిక ఎదుగుదల మెరుగుపడుతుందని తెలిపారు. సమతుల ఆహారం, ఆకుకూరలు, పాలు, గుడ్లు,



పప్పుధాన్యాలు, పండ్లు వంటి పోషకాహారాన్ని ప్రతిరోజూ తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పోషకాహార లోపం వల్ల రక్తహీనత, తక్కువ బరువుతో శిశువు జననం, ఎదుగుదలలో లోపాలు వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వివరించి, ప్రతి గర్భిణి ప్రభుత్వ ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోలేపల్లి రాంనగర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుగుణ, సర్పంచ్ యాదమ్మ, అంగన్వాడీ టీచర్లు షారద, పద్మ, ఆయా పార్వతమ్మ పాల్గొన్నారు. చింతపల్లి అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్



అంజమ్మ, అంగన్వాడీ టీచర్లు పద్మ, అంజలి, సల్మా, వసీమా, లలిత, పుల్లమ్మతో పాటు తల్లులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కొరకు ప్రణాళికల రూపకల్పన,

**• మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.

గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా ప్రణాళికలు రూపొందించి సమర్థవంతంగా అమలు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా పశుసంవర్ధక, ఉద్యానవన, మత్స్య, పరిశ్రమలు, మహిళా శిశు సంక్షేమం, వైద్య ఆరోగ్య, గ్రామీణ నీటి సరఫరా, గిరిజన సంక్షేమ శాఖల అధికారులతో గ్రామ సమృద్ధి, స్థితిస్థాపక ప్రణాళిక అంశంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజల జీవనోపాధి, ఆదాయ వనరులు, మౌలిక వసతులు, సామాజిక అభివృద్ధిని మెరుగుపరిచే లక్ష్యంతో గ్రామ సమృద్ధి ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామాల అవసరాలను జిల్లా స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, వివిధ ప్రభుత్వ శాఖల పథకాలు, కార్యక్రమాలతో అనుసంధానం చేసి గ్రామాల అభివృద్ధికి అవసరమైన చర్యలను చేపట్టాలని తెలిపారు. జిల్లాస్థాయి కమిటీ సభ్యులు



గ్రామాల అవసరాలు, సమస్యలను జిల్లా స్థాయిలో సమీక్షించాలని, గ్రామ పంచాయతీలు, స్వయం సహాయక సంఘాలు రూపొందించిన ప్రణాళికలను పరిశీలించాలని, ప్రతిపాదనలను సంబంధిత ప్రభుత్వ శాఖలకు పంపించి సమన్వయం చేయాలని తెలిపారు. వ్యవసాయ, పశుసంవర్ధక, ఉద్యానవన, మత్స్య, విద్య, వైద్యం, త్రాగునీరు, పారిశుద్ధ్యం తదితర రంగాలకు సంబంధించిన అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాలని తెలిపారు. జీవనోపాధి, సామాజిక అభివృద్ధి, ప్రభుత్వ పథకాలతో ప్రణాళికను అనుసంధానం చేయాలని, వివిధ శాఖల నుంచి వచ్చే పథకాలు, నిధులను గ్రామ సమృద్ధి ప్రణాళిక అవసరాలకు అనుగుణంగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమృద్ధి ప్రణాళిక అమలు, పురోగతిని జిల్లా స్థాయిలో పర్యవేక్షించాలని, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి వచ్చిన ప్రతిపాదనలను జిల్లా, మండల స్థాయిలో సమన్వయం చేయాలని సూచించారు. గ్రామ సమృద్ధి ప్రణాళిక, గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికల సమ్మిళితంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామీణ ప్రాంతాలలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా స్థాయిలో వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య, ఉద్యానవనం, వైద్యం, విద్య, నీటి పారుదల, మున్సిపల్, ఎం ఎస్ ఎం ఈ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, జిల్లా స్థాయి సీనియర్ అధికారులకు అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. మండల స్థాయిలో ప్రణాళిక అమలు పురోగతిని సమీక్షిస్తూ, గ్రామసభల ద్వారా వచ్చిన ప్రతిపాదనలు, సంబంధిత శాఖల కార్యక్రమాలు, స్వయం సహాయక సంఘాలు, గ్రామపంచాయతీలు, సంబంధిత శాఖల సమన్వయంతో గ్రామ అవసరాలను గుర్తించి కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, వనరులతో అనుసంధానం చేయడం ద్వారా గ్రామాల సమగ్ర అభివృద్ధి, జీవనోపాధి మెరుగుదలకు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి సాగులో ఆధునిక వంగడాలపై రైతులకు అవగాహన: రాశి స్విఫ్ట్ పత్తి ప్రదర్శన

ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.

జీలుగుల గ్రామంలోని సమ్మిరెడ్డి చేనులో రాశి సీడ్స్ ఆధ్వర్యంలో రాశి స్విఫ్ట్ పత్తి రకం ప్రదర్శన క్షేత్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులకు రాశి స్విఫ్ట్ పత్తి రకం ప్రత్యేకతలు, సాగు విధానం, దిగుబడి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. రాశి సీడ్స్ ఆర్‌సీఎం ప్రమోద్, టీఎస్ఎం వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రాశి స్విఫ్ట్ పత్తి రకం తక్కువ కాలంలోనే అధిక దిగుబడిని అందించే లక్షణాలను కలిగి ఉందని తెలిపారు. పచ్చదోమ, తెల్లదోమ వంటి రసం పీల్చే పురుగులను తట్టుకునే సామర్థ్యం ఈ రకానికి ఉందన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక



దిగుబడి సాధించేందుకు ఈ పత్తి రకం రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. పంట త్వరగా చేతికి రావడం వల్ల తదుపరి పంటను సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని, తద్వారా రైతులు అదనపు ఆదాయం పొందేందుకు వీలుంటుందని తెలిపారు. రైతులు ఆధునిక పత్తి వంగడాలపై



అవగాహన పెంచుకుని శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఓలు పి. హరీష్, గడ్డి శ్రీనివాస్, రాజశేఖర్‌రెడ్డి, చందుతో పాటు జీలుగుల, వల్లభాపూర్, కోతులనడుమ, జగన్నాథపూర్, మాణిక్యపురం, గోపాల్‌పూర్ తదితర గ్రామాలకు చెందిన సుమారు 300 మంది రైతులు పాల్గొన్నారు.

# నాంపల్లి మండల పోలీస్ ఉద్యోగ అభ్యర్థులకు సువర్ణావకాశం

**•ఎస్సై కానిస్టేబుల్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఆదివారం ఎంపిక పరీక్ష**

ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.

రాష్ట్రంలో త్వరలో నిర్వహించనున్న ఎస్సై పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగ పరీక్షలకు సిద్ధమవుతున్న నాంపల్లి మండల నిరుద్యోగ యువతీ యువకులకు పోలీస్ శాఖ సువర్ణావకాశాన్ని కల్పిస్తోంది. నల్గొండ జిల్లా పోలీస్ అధికారి శరత్ చంద్ర పవార్ పర్యవేక్షణలో నిపుణులైన బోధకులచే ఉచిత ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు నాంపల్లి ఎస్సై లింగారెడ్డి తెలిపారు. పోలీస్ ఉద్యోగాలపై ఆసక్తి ఉన్న అభ్యర్థులను ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత వసతి సౌకర్యంతో పాటు తరగతి గది శిక్షణ శారీరక దారుఢ్య శిక్షణ కూడా అందించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణకు అభ్యర్థుల ఎంపిక కోసం ఎంపిక పరీక్షను ఈ ఆదివారం నల్గొండ దేవరకొండ మిర్యాలగూడ పట్టణాల్లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి అర్హత కలిగిన నాంపల్లి మండల అభ్యర్థులు నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఎస్సై సూచించారు. పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతీ యువకులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై లింగారెడ్డి కోరారు.

# వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి వెంకటేష్ గౌడ్

ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.

కూకట్ పల్లి పరిధిలో వినాయక చవితి శుభసందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ ఫేస్ 1, పీజేఆర్ నగర్ ఫేస్ 2, ఎన్టీఆర్ నగర్, తులసి నగర్ 3, ఇందిరహిల్స్, తులసి నగర్ 1, ఈస్ట్ సాయి నగర్, మహంకాళి నగర్ కాలనీలలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సందర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం వినాయక కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమాన్ని వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా ప్రారంభించి, భక్తులకు అన్న ప్రసాదాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ మరియు శంషిగూడ డివిజన్ ప్రజలందరూ వినాయక చవితి పండుగను కలిసి కట్టుగా



భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వినాయక కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి,



**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలు మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో గల ఓటర్లకు అందించిన నోటీసుల ప్రకారం హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూరు మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి వివిధ రెవెన్యూ సంబంధిత అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే నిర్వహించిన విచారణలకు సంబంధించిన కేసుల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, రానున్న 2 రోజులలో పురోగతి స్పష్టంగా కనిపించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. సాదాబైనామా, భూ భారతి దరఖాస్తుల పురోగతిని సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామంలో చేపడుతున్న రీ-సర్వే ప్రక్రియను సమీక్షించి, సర్వే పనులను



వేగవంతం చేసి, కో-రిలేషన్ స్టేట్‌మెంట్ తయారీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చెన్నూర్ గ్రామంలో రీ-సర్వేలో భాగంగా ప్రారంభమైన గ్రామ సరిహద్దుల నిర్ధారణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సర్వే ప్రక్రియను నిర్ణీత ప్రణాళిక ప్రకారం సమర్థవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం భీమారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, సాదాబైనామా, భూ భారతి, రీ-సర్వే తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఎస్.ఐ.ఆర్. కు సంబంధించి విచారణలు పూర్తయిన కేసుల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని తెలిపారు. సాదాబైనామా, భూ భారతి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మండలంలోని మద్దికల్ గ్రామంలో కొనసాగుతున్న రీ-సర్వే ప్రక్రియను సమీక్షించి, సర్వే పనులను వేగవంతం చేయడంతో పాటు కో-రిలేషన్ స్టేట్‌మెంట్ తయారీని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెషనల్ కొరియర్స్

## బ్రాంచ్ ను ప్రారంభోత్సవం చేసిన ఏఎంసీ చైర్మన్, జిల్లా ఇన్చార్జి



ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ దుర్గా మాత టెంపుల్ ఎదురుగా షాపింగ్ కాంప్లెక్స్ ప్రొఫెషనల్ కొరియర్స్ బ్రాంచ్ నుఏ ఏం సి చైర్మన్ షేక్ సబేరా బేగం గౌస్, కొరియర్ జిల్లా ఇన్చార్జి లక్ష్మణ్ లు రిబ్బన్ కత్తిరించి శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు, ప్రొఫెషనల్ కొరియర్స్ సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి లక్ష్మణ్ మాట్లాడుతూ తమ కొరియర్ సమస్త చాలాకాలంగా రాష్ట్రవ్యాప్తంగా ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మీరు పేర్కొన్న అడ్రస్ కు చేరవేస్తూ నమ్మకంతో పనిచేస్తున్నామని గుర్తు చేశారు, ప్రభుత్వ కార్యాలయాలకు వ్యాపారులకు ప్రైవేటు విద్యాసంస్థల కు ప్రమాణాలు పాటిస్తు నమ్మకం తో సేవలు అందిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ముక్క శంకర్, ఏజిపి పసుల కృష్ణ,ఎం ఆర్ పి ఎస్ జిల్లా ప్రతినిధి ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ,,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు దోమ్మాటి నర్సయ్య,మండల పార్టీ అధ్యక్షులు సూడిది రాజెందర్ , పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, నాయకులు సాహెబ్, బండారి బాల్ రెడ్డి వంగ గిరిధర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రమేష్, రాములు తదితరులు పాల్గొన్నారు

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శనివారం సెప్టెంబర్ 19,2026
www.trinetnews.com

# వేయి స్తంభాల దేవాలయంలో ఘనంగా ఉత్తిష్ఠ గణపతి ఉత్సవాలు

**●మహాగణపతికిలక్ష పుష్పార్చన వైభవంగా**

ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.

చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో జరుగుతున్న ఉత్తిష్ఠ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఐదో రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు నిత్యాహ్నిక కార్యక్రమాలు నిర్వర్తించిన అనంతరం ఉత్తిష్ఠ గణపతికి కాకతీయుల కాలం నాటి ప్రాచీన కోనేరు తీర్థ బిందాభిషేకం, గంధోదకాభిషేకం నిర్వహించారు.అనంతరం స్వామివారిని సర్వ గణపతిగా విశేషంగా అలంకరించి శ్రీ సూక్త గణపతి, అధర్వణ మూలమంత్ర యుక్తంగా పూజలు నిర్వహించారు.ప్రముఖ శివభక్తురాలు మంజుల అందించిన పుష్పాలతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని కాలేశ్వరరావు మార్కెట్ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన మల్లె, గులాబీ, చామంతి, ఎర్రగన్నేరు, పసుపు గులాబీ తదితర పుష్పాలతో గణపతి నామస్మరణ చేస్తూ లక్ష



పుష్పార్చన నిర్వహించారు.అనంతరం పద్మ వాహనంపై స్వామివారి వాహన సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.సర్వ గణపతి ఆరాధన ద్వారా ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి వంటి వివిధ శక్తులు ప్రసాదిస్తాయని పురాణ వచనాలు పేర్కొంటాయని అర్చకులు తెలిపారు.స్వామివారి అనుగ్రహంతో సంతాన దోషాలు తొలగి, శక్తి, సంతానం, సౌభాగ్యం, సమృద్ధి కలగడంతో పాటు భక్తుల కోరిన కోర్కెలు నెరవేరుతాయని వివరించారు.శుక్రవారం రోజు పూజా దాతలుగా ప్రముఖ వస్త్ర వ్యాపారి మహేంద్ర కపూర్, రాజ్ కరాణి ఉభయదాతలుగా వ్యవహరించారు. నీరాజన, మంత్రపుష్పాల అనంతరం స్వామివారికి చిత్రాన్న నైవేద్యం సమర్పించారు.

**లోకకళ్యాణార్థం మహాలక్ష్మి యాగం**

లోకకళ్యాణార్థం ఆలయ ప్రాంగణంలో గణపతి, నవగ్రహ సహస్ర మోదకాలతో మహాలక్ష్మి యాగాన్ని నిర్వహించారు.భక్తులకు ధనాభివృద్ధి కలగాలని, మహాలక్ష్మి యోగం సిద్ధించాలని ఆకాంక్షిస్తూ యజ్ఞాది కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వందలాది మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.శుక్రవారం సాయంత్రం దేవులపల్లి శ్రీవిద్య శిష్య బృందం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.శుక్రవారం కావడంతో ఆలయానికి వేలాదిగా భక్తులు తరలివచ్చి ఉత్తిష్ఠ గణపతిని దర్శించుకున్నారు. గణపతి నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఆలయ ఈవో డి. అనిల్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అన్నదాన సేవలో

# కీసర పోలీసులపై బాధితుడు శ్రీరామ్ యాదవ్ తీవ్ర ఆరోపణలు

**●సీఐ ఏసీబీకి చిక్కిన నేపథ్యంలో పోలీస్ స్టేషన్ ఎదుట బాణాసంచా కాల్చి నిరసన వ్యక్తం చేసిన బాధితుడు**

ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.

కీసర పోలీస్ స్టేషన్‌లో సీఐ అంజనేయులు, ఎస్సై జ్ఞానేందర్ రెడ్డిని ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్న నేపథ్యంలో మల్కాజిగిరికి చెందిన జంగాల శ్రీరామ్ యాదవ్ స్పందించారు. తన అనుచరులతో కలిసి కీసర పోలీస్ స్టేషన్ ఎదుట బాణాసంచా కాల్చి సంతోషం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన శ్రీరామ్ యాదవ్.. గతంలో తమ కుటుంబానికి చెందిన రెండు ప్లాట్ల విషయంలో కీసర పోలీసులు తమపై ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. రాంపల్లిలో తన భార్య, పిల్లల భవిష్యత్తు కోసం క్యాటరింగ్ వ్యాపారంలో సంపాదించిన డబ్బును పొదుపు చేసి, 2024లో 150 గజాల చొప్పున రెండు ప్లాట్లు కొనుగోలు చేసినట్లు తెలిపారు.



రెండు సంవత్సరాలుగా ఎలాంటి సమస్య లేకుండా ఉన్న ప్లాట్లను ఫోర్జరీ చేసి విక్రయించారంటూ తమపై కేసు నమోదు చేశారని ఆయన ఆరోపించారు. మే 1న ప్లాట్ల వద్ద ఉన్న సమయంలో సివిల్ దుస్తుల్లో వచ్చిన పోలీసులు సీఐ పిలుస్తున్నారని చెప్పి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారని, అనంతరం తమ పేర్లపై ఉన్న ప్లాట్లను పోలీసులు సూచించిన వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేయాలని ఒత్తిడి తెచ్చారని పేర్కొన్నారు.

తనను రెండు రోజుల పాటు పోలీస్ స్టేషన్‌లో ఉంచి, మూడో రోజు కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు పంపించారని శ్రీరామ్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చిన అనంతరం సంతకాల కోసం పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సమయంలో కూడా తమతో దురుసుగా ప్రవర్తించారని, కుటుంబ సభ్యులను దూషిస్తూ ప్లాట్ల విషయంలో ఒత్తిడి చేశారని ఆరోపించారు.

ఈ విషయంపై ఇప్పటికే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. గతంలో తమపై కేసు నమోదు చేసి, పత్రికల్లో ఫొటోలు ప్రచురించడం ద్వారా సమాజంలో తమను దోషులుగా చిత్రీకరించారని ఆవేదన వ్యక్తం చేశారు.

తాజాగా సీఐ అంజనేయులు ఓ కేసులో స్టేషన్ బెయిల్ కోసం రూ.10 లక్షలు డిమాండ్ చేసి, రూ.5 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ అధికారులు చర్యలు తీసుకోవడం తమకు న్యాయం జరుగుతుందనే ఆశ కలిగించిందని శ్రీరామ్ యాదవ్ అన్నారు.

“రక్షకులే సామాన్యులపై ఒత్తిడి తెస్తే భద్రత ఎక్కడ?” అని ఆయన ప్రశ్నించారు. కీసర పోలీస్ స్టేషన్‌లో జరుగుతున్నాయని తాము ఆరోపిస్తున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి, తమలాంటి బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను శ్రీరామ్ యాదవ్ కోరారు.

# ఆర్టీఐ బోర్డు ఏర్పాటు చేయరా ఎంఈఓ నాగేశ్వరరావు నిర్లక్ష్యంపై ఆర్ టిఐ ఎస్ ఎస్ ఆగ్రహం

ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.

విద్యా వ్యవస్థలో జవాబుదారీతనం తీసుకురావాల్సిన మండల విద్యా వనరుల కేంద్రంలోనే సమాచార హక్కు చట్టం అమలుకు నోచుకోవడం లేదు. నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం (ఎం ఆర్ సి - సమగ్ర శిక్ష) కార్యాలయంలో ఆర్టీఐ సమాచార బోర్డు ఏర్పాటు చేయకపోవడంపై రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ (ఆర్ టిఐ ఎస్ ఎస్ ) వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు కె. బాబురాం నాయక్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చట్ట ప్రకారం ఏర్పాటు చేయాల్సిన పౌర సమాచార బోర్డును విస్మరిస్తూ స్థానిక ఎంఈఓ నాగేశ్వరరావు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు.

ఈ సందర్భంగా బాబురాం నాయక్ మాట్లాడుతూ




ఆర్టీఐ సెక్షన్ 4(1)(బి ) ప్రకారం కార్యాలయం ఎదుట పౌర సమాచార అధికారి (పి ఐ ఓ), అప్పీలేట్ అధికారుల పేర్లు, హోదాలు, ఫోన్ నంబర్లతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలని ఎంఈఓ నాగేశ్వరరావు కి ఇప్పటికే స్వయంగా నాలుగు సార్లు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి నాలుగు సార్లు కోరినా ఏమాత్రం పట్టించుకోకపోవడం ఆయన అలసత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. సమాచార బోర్డు లేకపోవడం వల్ల మండల పరిధిలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, సామాన్య ప్రజలు సమాచారం కోసం ఏ అధికారిని సంప్రదించాలో తెలియక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పలుమార్లు చెప్పినా నిబంధనలను లెక్కచేయని ఎంఈఓ నాగేశ్వరరావుపై జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి (డి ఈ ఓ), పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్లు హెచ్చరించారు. అంతేకాకుండా రాష్ట్ర సమాచార కమిషన్‌లో సెక్షన్ 20 కింద కఠిన క్రమశిక్షణ చర్యలతో పాటు జరిమానా విధించాలని పిటిషన్ దాఖలు చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎంఆర్‌సీ కార్యాలయం వద్ద యుద్ధప్రాతిపదికన ఆర్టీఐ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో.ఆర్ టి ఐ ఎస్ ఎస్.నాయకులు ఎండి సిరాజ్ పాల్గొన్నారు.

# ఆసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతాం, జైపూర్ సిఐ కె. నవీన్ కుమార్,





ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జైపూర్ సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున జైపూర్ మండలంలోని వేలాల గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు, వేలాల గ్రామానికి చేరుకున్న పోలీస్ అధికారుల బృందం గ్రామంలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు, పోలీస్ తనిఖీల్లో పత్రాలు లేని 62 మోటార్ సైకిళ్ళు, ఐదు ఆటోలు, ఒక కారు, ఒక ట్రాక్టర్, అక్రమ మద్యం కలిగిన ముగ్గురు వ్యక్తుల దగ్గర నుండి 32 బీర్లు, 28 కోటర్ సీసాలు, పోలీసులు స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భంగా వేలాల గ్రామస్తులను ఉద్దేశించి జైపూర్ సిఐ కె. నవీన్ కుమార్, ఎస్సై ఎల్. భూమేష్, మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాల వినియోగం, నిల్వ, సరఫరా, అక్రమ రవాణా, విక్రయం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, గంజాయి, మాదకద్రవ్యాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రమేయం ఉన్న వారిపై కఠిన చర్యలు తప్పవని, శాంతి భద్రతలకు భంగం కలిగించే, ప్రజలను భయాందోళనలకు గురి చేసే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, మహిళల భద్రత, సైబర్ మోసాల నివారణ, సోషల్ మీడియా భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, డయల్-112, సేవలపై, సీసీ కెమెరాల ప్రాధాన్యతను వివరించి, వేలాల గ్రామంలోని ప్రధాన కూడళ్ళు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, నివాస ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, వినాయక చవితి సందర్భంగా నిర్వహించే ఉత్సవాలు, శోభాయాత్ర, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు పోలీసులకు సహకరించాలని, పోలీసులకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయడమే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని అన్నారు, ఈ కార్యక్రమంలో జైపూర్ సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 19 లక్షల నిధులు విడుదల: ఎంపీడీవో సంకీర్త్.

ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.

పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధికి జిల్లా పరిషత్ నుంచి ?19 లక్షల నిధులు మంజూరైనట్లు పినపాక మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) సంకీర్త్ వెల్లడించారు. శుక్రవారం ఆయన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సందర్శించి, ఆస్పత్రిలోని మౌలిక సదుపాయాలు, వైద్య సేవల తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మంజూరైన నిధులతో ఆరోగ్య కేంద్రంలో అత్యంత ముఖ్యమైన మౌలిక వసతులు, కావలసిన మెడికల్ మెటీరియల్ సేకరించనున్నట్లు తెలిపారు. నిధుల కేటాయింపు, ఆస్పత్రికి తక్షణమే కావాల్సిన అవసరాలపై మెడికల్ ఆఫీసర్‌తో ప్రత్యేకంగా చర్చించారు.

ఆరోగ్య కేంద్రానికి కావాల్సిన ప్రధాన అవసరాలు:

అత్యవసర కేసులు, రోడ్డు ప్రమాద బాధితులు, పాయిజన్, కేసులకు తక్షణ ప్రథమ చికిత్స అందించడానికి వీలుగా ప్రత్యేక షెడ్డును ఏర్పాటు



చేయాలని, రక్త పరీక్షలకు సంబంధించిన ఆధునిక పరికరాలను అందుబాటులోకి తేనున్నట్లు వెల్లడించారు.ఆస్పత్రికి వచ్చే రోగులు, వారి బంధువులకు ఇబ్బంది కలగకుండా స్వచ్ఛమైన తాగునీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని వివరించారు.

వైద్యులు కోరిన సదుపాయాలన్నింటినీ ఈ నిధుల ద్వారా త్వరలోనే ఏర్పాటు చేసి, ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని ఎంపీడీవో హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి (ఎంపీఓ) వెంకటేశ్వర్లు, పినపాక సర్పంచ్ అలివేలు, ఆస్పత్రి వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మూడు మండలాల నుండి టిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు





ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.

సిరిసిల్ల నియోజకవర్గం లోని ఎల్లారెడ్డిపేట మండలంలో మహిళా సీనియర్ నాయకురాలు, బొమ్మన వేణి పరుశరాములు, కదిరే రేణుక, కదిరే భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో, వీర్నపల్లి మండలం నుండి సీనియర్ నాయకులు బండి శ్రీహరి,. మండేపల్లి రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలం నుండి బందెల రాజు ఆధ్వర్యంలో, పలు గ్రామాల నుండి యువ నాయకుడు సయ్యద్ జావిద్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం దాదాపు 200 మంది స్వచ్ఛందంగా తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరడం జరిగింది. టిఆర్ఎస్ లో చేరడానికి వచ్చిన కార్యకర్తలను సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ మజీద్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈనెల 20న కొడంగల్ లో కవితక్క పాంచ జన్య సంకల్ప సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ సభలో అందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం టిఆర్ఎస్ పార్టీ చీఫ్ కవితక్క అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మహిళలు, యువకులు కవితక్కకు బ్రహ్మరథం పట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మజీద్ మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవితక్క ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించడం జరుగుతుందని, ఉద్యమకారుల, సింగరేణి కార్మికుల, ఆటో కార్మికుల, నిరుద్యోగుల పక్షాన, నేరెళ్ల బాధితులకు న్యాయం, పోలీసు ఉద్యోగాల పెంపు ఇంకా ప్రజా సమస్యల పరిష్కారం చేయాలంటూ ఉద్యమాలు చేసి వాటి పరిష్కారానికి కృషి చేయడం జరిగిందన్నారు. కవితక్క ప్రతిపాదిస్తున్న పాంచజన్య పథకాలు, ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతు సంక్షేమం, ఉపాధి అవకాశాలు, సామాజిక న్యాయం వంటి ప్రజా సంక్షేమ విధానాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు రావడం జరుగుతుందన్నారు. మహిళలు, యువకులు, ప్రజలు పార్టీలో చేరడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. 2029లో తెలంగాణకు కల్వకుంట్ల కవితక్కను ముఖ్యమంత్రి చేయడమే మన అందరి లక్ష్యం అన్నారు. కవితక్క ఆశయాలు, పాంచజన్య సూత్రాలను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తీసుకెళ్ళి, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో రాజకీయాల్లోకి రావాలన్నారు. సామాజిక న్యాయం, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన పార్టీని బలోపేతం చేయాలని మజీద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరి రాజేష్, మల్లవ్వ, లాస్య, లచ్చవ్వ, బొమ్మన వేణి పద్మ, పుష్పలత, ఎల్లవ్వ, మంజుల, పూజిత, అల్లే సత్తవ్వ, నర్సయ్య, అనసూయ, గంగారాణి, బుధవ్వ, నిమ్మల లావణ్య, మాధవి, అఖిల, తమ్మినవేని మల్లయ్య, ఈశ్వరవ్వ, శిరీష, దుర్గమ్మ, జ్యోతి, ముస్తాబాద్ మండల నాయకులు మార్వాడి దేవరాజు పాల్గొన్నారు

# భీమారం ఐ.బి, గణేష్ మండలి వద్ద కుంకుమ పూజలు,

ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.

భీమారం మండల కేంద్రంలోని ఆవుడం ఎక్స్ రోడ్ వద్ద గల ఐ.బి, గణేష్ మండలి వద్ద శుక్రవారం రోజున భీమారం కోదండ రామాలయం అర్చకులు తిరునగరి, ప్రవీణాచార్యుల ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అర్చకులు తిరునగరి, ప్రవీణాచార్యులు, మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్ మండపం వద్ద మహిళలు కుంకుమ పూజలు నిర్వహించడం చాలా శుభసూచకమని, కుటుంబ శ్రేయస్సు, ప్రజల శ్రేయస్సు కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణ ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని, మహిళలు ఇదేవిధంగా భక్తి కార్యక్రమాలను నిర్వహించాలని వారు సూచించారు, ఈ కార్యక్రమంలో స్థానిక గణేష్ మండలి సభ్యులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





# మహా అన్నదాన కార్యక్రమాన్ని 23 వ వార్డు కౌన్సిలర్ అట్లూరి హరిబాబు మంజుల ప్రారంభించినారు

ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ ,18.

సూర్యాపేట జిల్లాలోని హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో గల 19 వ వార్డు శ్రీనగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అట్లూరి హరిబాబు ఇంటిముందు ఏర్పాటుచేసిన శ్రీ మహా గణపతి మండపం వద్ద సెప్టెంబర్ 18 శుక్రవారం నాడు మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించిన 23 వార్డు కౌన్సిలర్ శ్రీమతి అట్లూరి మంజుల



హరిబాబు,కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమానికి హాజరైన హుజూర్నగర్ మున్సిపల్ పాలకవర్గం మరియు వివిధ పార్టీల నాయకులు ప్రముఖులు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ .మహమ్మద్ మన్సూర్ అలీ.9848740786.

# మెగా ఐపీఓ వేళ..

## ఈ చిన్న పబ్లిక్ ఇష్యూకు 181 రెట్ల స్పందన




దిల్లీ: మార్కెట్ ఒడుదొడుకులు, పెద్ద ఐపీఓల హడావుడి నడుమ ఓ చిన్న ఐపీఓ మదుపర్ల మనసు గెలుచుకుంది. ప్లాస్టిక్ పైపింగ్ సొల్యూషన్లు, సంబంధిత ఉత్పత్తులు తయారుచేసే జిందాల్ సుప్రీం (ఇండియా) పబ్లిక్ ఇష్యూకు అనూహ్య స్పందన లభించింది. సబ్‌స్క్రిప్షన్ ముగింపు రోజైన శుక్రవారం నాటికి 181.07 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది.

ఎన్ఎస్ఈ డేటా ప్రకారం.. రూ.125 కోట్ల ఐపీఓలో భాగంగా 93,99,600 (93 లక్షలు) షేర్లు విక్రయానికి ఉంచగా.. మొత్తం 1,70,19,83,003 (170 కోట్లు) షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల (చీ××) కేటగిరీ 327.99 రెట్లు సబ్‌స్క్రైబ్ అవ్వగా.. రిటైల్ ఇన్వెస్టర్ల పోర్షన్ 149.34 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. క్యూఐబీ కోటా 126.41 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యింది. ఐపీఓలో ధరల శ్రేణిని రూ.88-93గా కంపెనీ నిర్ణయించింది. ఈ నిధులను రుణాల చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు కంపెనీ వినియోగించనుంది.

**హీరో మోటార్స్ ఐపీఓకు 6 రెట్ల స్పందన**


విడిభాగాల తయారీ సంస్థ హీరో మోటార్స్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ నేటితో పూర్తయ్యింది. చివరి రోజు పూర్తయ్యేసరికి 6.66 రెట్లు బిడ్లు అందుకుంది. వెయ్యి కోట్ల రూపాయల ఐపీఓలో భాగంగా ధరల శ్రేణిని రూ.79-84గా కంపెనీ నిర్ణయించింది. ఎన్ఐఐ కోటా 9.86 రెట్లు, రిటైల్ పోర్షన్ 8.23 రెట్లు, క్యూఐబీ కోటా 1.49 రెట్లు స్పందన అందుకుంది.

**ఎన్ఎస్ఈ ఐపీఓప డే2**

నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ ఐపీఓ (చీూజు ×ూా) పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. రెండోరోజు పూర్తయ్యేసరికి మొత్తం 1.04 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యింది. క్యూఐబీ కోటా 1.32 రెట్లు, ఎన్ఐఐ కోటా 1.46 రెట్లు, రిటైల్ కోటా 69 శాతం, ఉద్యోగులకు కేటాయించిన కోటా 1.42 రెట్లు చొప్పున సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. సెప్టెంబర్ 21తో ఈ ఐపీఓ ముగియనుంది. రూ.22,562 కోట్ల ఐపీఓలో ధరల శ్రేణిని రూ.1700-1785గా నిర్ణయించింది. మరోవైపు, ఎన్ఎస్ఈ జీఎంపీ (+వీూ) మరింత క్షీణించింది. రూ.110 ప్రీమియంతో (6.16 శాతం) లిస్టింగ్‌కు రావొచ్చని గ్రే మార్కెట్ ప్రీమియం సూచిస్తోంది.

# కాసింత ఎరేసి..

# కష్టమంతా ఎగేసి




ఈ ఏడాది ఎనిమిది నెలల్లో 58 ఫిర్యాదులు

పెట్టుబడి పేరుతో రకరకాలుగా టోకరా....

ఇన్‌స్టా, ఫేస్‌బుక్.. ఇతర సామాజిక మాధ్యమాల్లో ఆకర్షణీయ ప్రకటనల బారినపడి పలువురు కష్టార్జితాన్ని పోగొట్టుకుంటున్నారు. ఎదుటివారి బలహీనతలను సొమ్ము చేసుకుంటూ.. లాభాల ఆశచూపి కేటుగాళ్లు ముంచుతున్నారు. నమ్మించేందుకు తొలుత కొంత సొమ్ము జమ చేస్తున్నారు. ఆపై పెద్దమొత్తంలో పెట్టుబడిగా జమ చేయించి స్వాహా చేస్తున్నారు. కమిషనరేట్ పరిధిలో ఎనిమిది నెలల్లోనే 58 ఫిర్యాదులు వచ్చాయి.

డబ్బులున్నా..తీసుకోలేరు

తొలుత మోసగాళ్లు లింక్ పంపి యాప్ డౌన్‌లోడ్ చేయిస్తారు.

చాలా లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు చూపిస్తారు.

ఖాతా తెరిచి పెట్టుబడి పెట్టిస్తారు.

మొదట తక్కువ మొత్తాల్లో పెట్టించి.. రూ.వేలల్లో లాభం ఇచ్చి విత్‌డ్రా చేసుకునే వీలు కల్పిస్తారు.

తర్వాతే కథ మొదలయ్యేది.. రూ.లక్షల్లో పెట్టుబడి పెట్టించి రూ.కోట్లలో ఆదాయం చూపించి నమ్మిస్తారు.

తర్వాత బాధితుల ఖాతా నుంచి నగదు విత్‌డ్రా ఆపేస్తారు.

అడిగితే సాకులు చెబుతూ రూ.లక్షలు పెట్టుబడి పెట్టిస్తారు.

వాలెట్‌లో డబ్బులున్నా డ్రా చేసుకోలేరంతే.

లాభం రూ.5 కోట్లు

నగరంలో ఓ విశ్రాంత ఉద్యోగి.. ఆన్‌లైన్‌లో ప్రకటన చూసి, లింక్‌పై క్లిక్ చేశారు. తర్వాత ఓ వాట్సాప్ గ్రూప్‌లో కలిపారు. ట్రేడింగ్‌పై రోజూ కొన్ని టిప్స్ పోస్టు చేసేవారు. అందులో మోసగాళ్ల తాలూకు సభ్యులతో తమకు ఈ టిప్స్‌తో అధిక లాభాలు వచ్చాయని పోస్టు చేయించారు. నిజమని నమ్మి.. పెట్టుబడుల కోసం సంప్రదించారు. దీంతో యాప్ పంపి లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్ ఇచ్చారు మోసగాళ్లు. యాప్‌లోకి లాగిన్ అయ్యాక రూ.లక్ష పెట్టుబడి పెట్టి షేర్లు కొన్నారు. బాగా లాభం వచ్చినట్లు చూపించడంతో నమ్మకం కుదిరింది.

విడతల వారీగా వివిధ ఖాతాలకు రూ.80 లక్షలు పంపి స్టాక్స్ కొన్నారు. లాభం రూ.5 కోట్లు చూపించింది. అయితే విత్‌డ్రా సాధ్యం కాలేదు. కంపెనీ పన్నులు, టీడీఎస్, ఈడీ, పేర్లతో మరో రూ.46 లక్షలు కట్టించారు. నెలలో 38 బ్యాంకు ఖాతాలకు రూ.1.26 కోట్లు బదిలీ చేశారు. దాచుకున్న సొమ్ముతోపాటు బంగారం తాకట్టు పెట్టారు. అప్పులూ చేశారు.

మ్యాప్ చేస్తున్నారు..

పెట్టుబడి పేరుతో మోసపోయిన వారిలో మహిళలే ఎక్కువ. ఇంటి వద్ద ఖాళీగా ఉండే కంటే.. కొంత ఆదాయం వస్తుందనే ఆశతో మోసపూరిత ప్రకటనల వలలో చిక్కి డబ్బు పోగొట్టుకుంటున్నారు.

ఈ ఏడాది బాధితులు రూ.24 కోట్లు పోగొట్టుకున్నారు.

ఇందులో రూ.10 కోట్లు పెట్టుబడుల పేరుతో జరిగిన మోసాల్లో పోయిన సొమ్మే.

రూ.2 లక్షలపైన పోయిన కేసులే అధికంగా తేలాయి.

ఈ తరహా మోసాలపై సైబర్ క్రైమ్ డీసీపీ కృష్ణప్రసన్న దృష్టిపెట్టారు.

| 2026లో | కేసులు | పోయింది (రూ. లక్షల్లో) |
|---|---|---|
| జనవరి | 19 | 326.69 |
| ఫిబ్రవరి | 11 | 174.81 |
| మార్చి | 03 | 36.52 |
| ఏప్రిల్ | 07 | 174.73 |
| మే | 05 | 152.27 |
| జూన్ | 06 | 119.17 |
| జులై | 05 | 51.45 |
| ఆగస్టు | 02 | 16.43 |

# ఆసియా గేమ్స్..

## సెమీస్‌లో అడుగు పెట్టిన భారత మహిళా జట్టు



ఆసియా గేమ్స్ మహిళా క్రికెట్‌లో భారత్ సెమీస్‌కు దూసుకెళ్లింది. పసికూన జపాన్‌పై అలవోకగా విజయం సాధించింది. ఓపెనర్ షఫాలీ వర్మ (40 నాటౌట్: 15 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరుపులతో 58 పరుగుల లక్ష్యాన్ని రెండు వికెట్లను నష్టపోయి కేవలం 5 ఓవర్లలోనే ఛేదించింది. కమలిని (0) డకౌట్ కాగా.. భారతి (6) నిరాశపరిచింది. షఫాలీతో కలిసి రిచా ఘోష్ (12లి) ఆటను ముగించింది. జపాన్ బౌలర్లలో నొనొవో, అయక చెరో వికెట్ తీశారు. అంతకుముందు.. శ్రీచరణి 4 వికెట్లతో విజృంభించడంతో జపాన్ చిత్తయ్యింది. ఇక సెమీస్‌లో బంగ్లాదేశ్‌తో టీమ్‌ఇండియా తలపడనుంది. ఈ మ్యాచ్ ఆదివారం జరగనుంది.

మరో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో మలేషియాపై శ్రీలంక విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన లంక 160/4 స్కోరు చేయగా.. మలేషియా 74 పరుగులకే పరిమితమైంది. దీంతో ఆదివారం మరో సెమీస్‌లో పాకిస్థాన్‌తో శ్రీలంక తలపడనుంది. ఫైనల్, మూడో స్థానం కోసం మ్యాచ్‌లు మంగళవారం జరుగుతాయి.

ఆసియా గేమ్స్ మహిళల క్రికెట్ క్వార్టర్ ఫైనల్‌లో భారత్‌కు జపాన్ 58 పరుగులను లక్ష్యంగా నిర్దేశించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన జపాన్ 19.5 ఓవర్లలో 57 రన్స్‌కే ఆలౌటైంది. తెలుగు అమ్మాయి శ్రీ చరణి (4/10) అద్భుతమైన స్పెల్‌తో ఆకట్టుకుంది. జపాన్ బ్యాటర్లలో ఓపెనర్ అయకా కటో (25) టాప్ స్కోరర్. ఆమెతోపాటు మరో ఓపెనర్ హరున ఇవాసాకి (10) మాత్రమే రెండంకెల స్కోరు సాధించడం గమనార్హం. మై యనగిడ (0), అష్లియా చందెల్ (0), ఎరికా టోగుచి (0), నొనొహ యసుమోటో (0) డకౌట్ కాగా.. ఎరిక ఓడా (5), షిమాకో కటో (3), అకరి కనో (2), హినాసె గోటో (1), అయుమి (4) పరుగులు చేశారు. భారత బౌలర్లలో చరణి 4, షఫాలీ 2.. శ్రేయాంకా పాటిల్, దీప్తి శర్మ తలో

# వైభవ్ ఇంకొంత కాలం వేచి చూడాల్సిందే..: గంభీర్



అఫ్గానిస్థాన్‌తో మూడు టీ20ల సిరీస్‌లో ఒక్క మ్యాచ్‌లోనూ వైభవ్ సూర్యవంశీకి అవకాశం దక్కలేదు. సంజు శాంసన్ వైపే టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్ మొగ్గు చూపింది. ఈ క్రమంలో వైభవ్‌ను ఎందుకు ఎంపిక చేయలేదనే ప్రశ్నలు తలెత్తాయి. జింబాబ్వే టూర్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచిన సంగతి తెలిసిందే. దీనిపై భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ సమాధానం ఇచ్చాడు. అలాగే ఇంగ్లాండ్ సిరీస్‌లో సంజుకు బదులు వైభవ్‌కు అవకాశం కల్పించడం కూడా తన కోచింగ్ కెరీర్‌లో అత్యంత క్లిష్టమైన నిర్ణయమని వ్యాఖ్యానించాడు.

'ఆసియా'లో మనోళ్లు

"సంజు శాంసన్ సత్తా ఏంటో మనందరికీ తెలుసు. టాలెంట్ లేకుండా ఎవరూ వరల్డ్ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలవలేరు. జట్టుకు కావాల్సింది చేశాడు. అందుకే, అతడిని పక్కన పెట్టడమనేది నా కెరీర్‌లో అత్యంత కఠినమైన నిర్ణయం. ఇంగ్లాండ్ సిరీస్‌లో ఆడించలేకపోయా. అయితే, కొన్నిసార్లు ఆటగాళ్ల ప్రస్తుత ఫామ్‌ను కూడా పరిగణనలోని తీసుకోవాలి. నా దృష్టిలో వరల్డ్ కప్ కాంబినేషన్‌నే కొనసాగిస్తే మంచిదనిపించింది. ఏదో మూడు, నాలుగు సార్లు విఫలమైనంత మాత్రాన అకస్మాత్తుగా చెత్త ఆటగాళ్లుగా మారిపోరు. ప్రపంచ కప్ నుంచి మరో ప్రపంచ కప్ వరకు అజేయంగా నిలిచి, టైటిల్ గెలిచిన జట్టు అది. కేవలం ఒక సిరీస్ ఫలితం ఆధారంగా జట్టును తక్కువ అంచనా వేయలేం" అని గంభీర్ (+బఝుఎ +ఘఎఎష్ట్రఅతీ) తెలిపాడు.

స్పష్టతతోనే ఉన్నాం..

"వైభవ్ సూర్యవంశీ కోణం నుంచి చూస్తే మేం స్పష్టతతోనే ఉన్నాం. అతడు అవకాశం కోసం వేచి చూడాలి. అతడి టాలెంట్ ఏంటో తెలుసు. అయితే, జట్టులో కొత్తగా చేరిన వారి కంటే.. గత కొన్నేళ్లుగా జట్టు తరఫున అద్భుతంగా ఆడుతున్న వారికే తొలుత ప్రాధాన్యం ఉంటుంది. అవకాశం వచ్చిన ప్లేయర్లకు.. జట్టులో కొనసాగేందుకు తగినంత సమయం కూడా ఇవ్వాలి. భారత క్రికెట్‌లో పోటీతత్వం ఉండాలి. డ్రెస్సింగ్ రూమ్‌లో ప్రతిభావంతులు ఎక్కువ మంది ఉండాలని కోరుకుంటాం. 15 ఏళ్ల కుర్రాడైనా.. 30 ఏళ్ల ఆటగాడైనా అవకాశం కోసం వేచి చూడాలి" అని గంభీర్ వెల్లడించాడు.

# టెక్‌బాల్ 'క్వీన్' డిసౌజా..

# చరిత్రకు అడుగు దూరంలో!




టెక్‌బాల్.. ఈ గేమ్ భారత్‌కు కాస్త కొత్తే. ఇక్కడ ఇంకా పెద్దగా విస్తరించలేదు. కానీ, ఆసియా గేమ్‌లోనూ పోటీపడే స్థాయికి మన అథ్లెట్లు చేరుకోవడం అభినందనీయమే. ఇక తొలిసారి పతకం సాధించే దిశగా ఓ యువ అథ్లెట్ అడుగులు వేస్తోంది. ఇప్పటికే సెమీస్‌కు చేరుకున్న ఆ యువతి మరొక విజయంతో మెడల్‌ను ఖాయం చేసుకోనుంది.

టేబుల్ టెన్నిస్ ం ఫుట్‌బాల్‌ను కలిపి ఆడితే టెక్‌బాల్ అవుతుంది. టీటీ టేబుల్‌పైన చేతులతో కాకుండా మిగతా శరరీంతో ఫుట్‌బాల్‌లా తలపడటమే టెక్‌బాల్. 2017లో తొలిసారి టెక్‌బాల్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ నిర్వహించారు. 2018-19లో భారత్‌లో ప్రవేశించిన ఈ ఆటకు.. ఇప్పుడిప్పుడే ఆదరణ పెరుగుతోంది. భారత్ నుంచి ఈసారి ఆసియా క్రీడల్లో ముగ్గురు బరిలోకి దిగారు. మెన్స్ డబుల్స్‌లో ఓడిపోగా.. మహిళల సింగిల్స్‌లో క్విమ్సి డిసౌజా సెమీస్‌కు చేరి ఆశ్చర్యపరిచింది. శనివారం కూడా గెలిస్తే.. ఫైనల్‌కు చేరుకుంటుంది. అప్పుడు పతకం ఖాయం కానుంది. మరోవైపు మిక్స్‌డ్ డబుల్స్‌లోనూ అనాస్ ఇమ్రాన్ బెగ్‌తో కలిసి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది.

తొలుత ఫుట్‌బాలర్‌గా..

ముంబయిలో జన్మించిన క్విమ్సి డిసౌజా తన కెరీర్‌ను ఫుట్‌బాల్ ప్లేయర్‌గా మొదలుపెట్టింది. మహారాష్ట్ర తరఫున అండర్-19 ఫుట్‌బాల్ మ్యాచులు ఆడింది. అయితే, 2022 నుంచి టెక్‌బాల్ గేమ్‌కు మారిపోయింది. కేవలం నాలుగేళ్ల వ్యవధిలోనే ఆసియా గేమ్స్‌లో తలపడేంత స్థాయికి ఎదిగింది. ఫుట్‌బాల్ ఆటలో అనుభవం ఉండటం ఆమెకు కలిసొచ్చింది. ఏడుసార్లు జాతీయ ఛాంపియన్‌గా అవతరించింది. భారత్‌లో టెక్‌బాల్ విస్తరణలో కీలక పాత్ర పోషించే బెంగళూరు క్లబ్‌తో కలిసి పని చేసింది. మరోవైపు డెకాథ్లాన్‌లో టెస్ట్ ఇంజినీర్‌గానూ బాధ్యతలు నిర్వర్తించనుండటం గమనార్హం.

24వ ర్యాంకుకు..

ఇటీవల రొమేనియాలో జరిగిన వరల్డ్ ఛాంపియన్‌షిప్‌ను క్విమ్సి 9వ స్థానంతో ముగించింది. ఈ క్రమంలో కెరీర్‌లోనే అత్యుత్తమ 24వ ర్యాంకును సాధించింది. ఇప్పుడు ఆసియా గేమ్స్‌లోనూ పతకం కైవసం చేసుకుంటే.. టెక్‌బాల్‌కు ఇంకాస్త ప్రచారం వచ్చినట్లే. అదే సమయంలో ఈ గేమ్‌లో భారత్‌కు పతకం సాధించిన తొలి అథ్లెట్‌గానూ క్విమ్సి

# హీరో శ్రీ నందు నటించిన మగాళ్లు జిందాబాద్ టైటిల్ లాంచ్



గోల్డెన్ ఆర్క్ ప్రొడక్షన్ బ్యానర్ పై ప్రసాద్ భాస్కర్ల, చైతన్య వంగవరపు నిర్మాతలుగా యంగ్ హీరో శ్రీ నందు, స్టార్ కమెడియన్స్ వెన్నెల కిషోర్, వైవాహర్ష నటిస్తున్న తాజా చిత్రం మగాళ్లు జిందాబాద్. నార ప్రవీణ్ రచన దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం టైటిల్ అనౌన్స్మెంట్ ఈవెంట్ ఘనంగా జరిగింది. తెలుగు స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి శిష్యుడిగా నారా ప్రవీణ్ సినిమా టైటిల్ తోనే తన ప్రత్యేకతను చాటుకున్నారు. కామెడీ కంటెంట్ లకు మంచి ఆదరణ దక్కుతున్న ఈ సమయంలో అద్భుతమైన టైటిల్, అంతే వినోదపరితమైన కంటెంట్ తో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు త్వరలో వస్తుందని చిత్ర యూనిట్ తెలిపింది.

డైరెక్టర్ నార ప్రవీణ్ మాట్లాడుతూ.. ఇదొక సెటైరికల్ కామెడీ ఫిలిం అని అందుకోసమే మగాళ్లు జిందాబాద్ అనే టైటిల్ పెట్టామని పేర్కొన్నారు. సొసైటీలో ఆడవారికి దక్కే కంఫర్ట్ గాని, న్యాయం కానీ, సింపతీ కానీ మగాడికి దక్కట్లేదు అనే టాపిక్ ను సెటైరికల్ టోన్ లో డీల్ చేస్తూ ఔట్ అండ్ ఔట్ కామెడీ జెనరేట్ చేశాం అని ,ఇది ఒక సోషల్ సెటైరికల్ మూవీ అని చెప్పారు. దీని మీదే ఈ సినిమా చాలా ఆహ్లాదకరమైన కామెడీతో సాగుతుందని వెల్లడించారు.

హీరోయిన్ లక్ష్మీ దుర్గ మాట్లాడుతూ.. మగాళ్లు జిందాబాద్ సినిమా అందరికీ నచ్చుతుందని, తనను నమ్మి మొదటి సినిమాగా అవకాశం ఇచ్చిన నిర్మాతలకు థాంక్స్ చెప్పారు. మంచి సినిమాను ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారని అందుకే సినిమా జిందాబాద్ అని వెల్లడించారు. మగాళ్లు జిందాబాద్ సినిమాను తప్పకుండా ఆదరించాలని కోరారు.

హీరో శ్రీ నందు మాట్లాడుతూ మగాళ్లు జిందాబాద్ ఈ టైటిల్ చాలామందిలో ఆలోచనలను రేకెత్తిస్తుంది. మరికొందరికి నవ్వు తెప్పిస్తుంది. ఆడవాళ్లను డామినేట్ చేయడానికి ఈ టైటిల్ పెట్టలేదు. మగవాళ్ళ భావాలు, బాధలు, కష్టాలు చెప్పుకోవడానికి చాలామంది ఆలోచిస్తారు. అలాంటి వారి కోసమే ఈ టైటిల్ అనే హీరో శ్రీ నందు తెలిపారు. మరీ ముఖ్యంగా సమాజంలో ఎదురవుతున్న అనేక సవాలను ఎదుర్కొనే నిలబడుతున్నందుకు మగాళ్లు జిందాబాద్ అంతేకానీ ఆడవాళ్లను తక్కువ చేయడం కాదు, ఆడవాళ్లు ఎప్పుడూ గ్రేట్ అందుకే ఆడవాళ్లు జోహార్ అని అన్నారు. నిజ జీవితంలో మగవాళ్లు ఎదుర్కొంటున్న సమస్యలను సినిమాలో వినోదపరితంగా చూపించడం కోసమే ఈ సినిమా అని ఆరేళ్ల నుంచి 60 ఏళ్ల వరకు కుటుంబ సమేతంగా హాయిగా నవ్వుకునే సినిమాని తెలిపారు. మగవాళ్లు చాలామంది ఈ సినిమాతో కనెక్ట్ అవుతారని, అప్పుల బాధలు, ఈఎంఐ బాధలు ఇవి మగవాళ్ళకే తెలుసని అన్నారు. సైక్ సిద్ధార్థ్, అగ్లీ స్టోరీ ఈ రెండు సినిమాలను ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లో ఎక్కువమంది చూడలేదు కానీ మగాళ్లు జిందాబాద్ అందరినీ కడుపుబ్బ నవ్విస్తుందని తెలిపారు. ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అంశాన్ని ఆడియన్స్ తో మీడియా సమక్షంలో పంచుకుంటానని ఇది కేవలం టైటిల్ లాంచ్ మాత్రమే అని హీరో శ్రీ నందు తెలిపారు.

నిర్మాత ప్రసాద్ భాస్కర్ల మాట్లాడుతూ.. హీరో శ్రీ నందుకు ఇప్పటివరకు సరైన కంటెంట్ పడలేదని, మగాళ్లు జిందాబాద్ చిత్రం ఆయనకు కమర్షియల్ గా మంచి మైలేజ్ తీసుకొస్తుందని. ఈ సినిమాలో శ్రీ నందు నటన, డాన్స్, కామెడీ టైమింగ్ అంతా అద్భుతంగా ఉందని తెలిపారు. వెన్నెల కిషోర్, వైవా హర్ష, శ్రీ నందు పోటాపోటీగా నటించి సినిమాను నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లాలని, త్వరలోనే ఆడియన్స్ థియేటర్లో ఎక్స్పీరియన్స్ చేస్తారని వెల్లడించారు.

చిత్రం : మగాళ్లు జిందాబాద్
నటీనటులు : శ్రీ నందు, వెన్నెల కిషోర్, వైవా హర్ష, లక్ష్మి దుర్గ, అక్షర గౌడ తదితరులు
రచన-దర్శకత్వం : నార ప్రవీణ్
నిర్మాతలు : ప్రసాద్ భాస్కర్ల, చైతన్య వంగవరపు
సహ నిర్మాత : రాధిక కర్ల, భాస్కర్ల చంద్రశేఖర్, లక్ష్మీ భవాని
సంగీతం : శ్రీ చరణ్ పాకాల, మదిన్ ఎస్.కె
బ్యాక్ గ్రౌండ్ స్కోర్ : మున్నా కాసి
డిఓపి : సమీర్ కళ్యాణి
ఎడిటింగ్ : శ్రీధర్ సోంపల్లి
ఆర్ట్ : అమ్ము కార్తీక్
పబ్లిసిటీ : ధని ఆలే
పి ఆర్ ఓ : హరీష్ అప్పరాల

# రా అండ్ రస్టిక్, బోల్డ్‌గా 'డానీ' ఫస్ట్ స్ట్రైక్




రిజ్వాన్ ఎంటర్టైన్మెంట్, కళ్యాణ్‌జీ కంటెంట్ పిక్చర్స్ బ్యానర్‌ల మీద రిజ్వాన్ నిర్మాణంలో కళ్యాణ్‌జీ గోగణ తెరకెక్కిస్తున్న చిత్రం 'డానీ'. ఈ సినిమాలో ఆశిష్ గాంధీ, సేజల్ గుప్తా, సోనాల్ సింగ్, అజర్ ఖాన్ ముఖ్య పాత్రల్ని పోషిస్తున్నారు. రొమాంటిక్ క్రైమ్ డ్రామాగా రానున్న ఈ మూవీ నుంచి ఫస్ట్ స్ట్రైక్ ను తాజాగా విడుదల చేశారు.

'నువ్వు బీచ్‌కి ఎప్పుడూ ఒంటరిగా వస్తావా?'.. అని అమ్మాయి అడగడం.. 'నేను బీచ్‌కి రావాలంటే కచ్చితంగా అమ్మాయి ఉండాల్సిందే' అని హీరో చెప్పే డైలాగ్.. ఆ తర్వాత వచ్చే బోల్డ్ డైలాగ్, బీచ్‌లో అమ్మాయి అందాలు ఇలా అన్నీ కూడా యూత్ ఆడియెన్స్‌ని ఆకట్టుకునేలా ఉన్నాయి. ఇక ఈ టీజర్‌ని గమనిస్తే కావాల్సినంత యాక్షన్‌తో పాటు రొమాన్స్ కూడా ఉందని అర్థం అవుతోంది. బోల్డ్, రా అండ్ రస్టిక్‌గా 'డానీ' రానుందని ఈ ఫస్ట్ స్ట్రైక్ చెప్పకనే చెబుతోంది.

కళ్యాణ్‌జీ గోగన--ఆశిష్ గాంధీ కాంబినేషన్‌లో వచ్చిన 'నాటకం', 'కళింగ' చిత్రాలు ప్రేక్షకుల నుంచి మంచి స్పందనను అందుకున్నాయి. ఇప్పుడు ఈ సక్సెస్‌ఫుల్ కాంబో మరోసారి 'డానీ' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతుండటంతో సినిమాపై ఆసక్తి, క్యూరియాసిటీ మరింత పెరుగుతోంది.

డానీ ఫస్ట్ స్ట్రైక్ లోని విజువల్స్, కెమెరా వర్క్ టాప్ నాచ్‌లో ఉంది. సాయి కార్తీక్ బీజీఎం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ మూవీకి ఖుషి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఏకే ఆనంద్ కెమెరామెన్‌గా, మణికాంత్ ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన ఇతర అప్డేట్లను మేకర్స్ ప్రకటించనున్నారు. ఇక అక్టోబర్ లో ఈ సినిమాను గ్రాండ్ గా రిలీజ్ చేయనున్నారు.

తారాగణం : ఆశిష్ గాంధీ, సేజల్ గుప్తా, సోనాల్ సింగ్, అజర్ ఖాన్ తదితరులు
సాంకేతిక సిబ్బంది:
దర్శకుడు: కళ్యాణ్‌జీ గోగణ
నిర్మాతలు: రిజ్వాన్
సమర్పణ: కొల్లి గోపాల కృష్ణ
సంగీత దర్శకుడు: సాయికార్తీక్
సహ నిర్మాత: ఖుషి
సినిమాటోగ్రాఫర్: ఏకే ఆనంద్
ఎడిటర్: మణికాంత్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: భార్గవ్ తోట
యాక్షన్ కొరియోగ్రఫీ: రామ్ సుంకర, కళ్యాణ్‌జీ గోగణ
కో-డైరెక్టర్: సాయిరామ్ జల్లా
సౌండ్ డిజైన్: రిథమ్ స్టూడియోస్
పబ్లిసిటీ డిజైన్: కోటి వర్క్స్
ా=ా: సాయి సతీష్

# 25 మిలియన్ల స్ట్రీమింగ్ మినిట్స్‌తో దూసుకుపోతోన్న జీ5 ఒరిజినల్ సిరీస్ 'పంచనామా'




జీ5 గత వారం 'పంచనామా' అన ఓ ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రముఖ నటుడు భరత్ శ్రీనివాసన్ ప్రధాన పాత్రలో నటించిన ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ సెప్టెంబర్ 11 నుంచి జీ5లో స్ట్రీమింగ్ అవుతూ ఉంది. మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌కి నిర్మాత, షో రన్నర్‌గా ఉదయభాను వ్యవహరించారు. ఆరు ఎపిసోడ్స్‌తో వచ్చిన ఈ మొదటి సీజన్ ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగింది. ఆరు ఎపిసోడ్స్ కూడా ఇంట్రెస్టింగ్‌గా ఉండటంతో ఆడియెన్స్ ఈ సిరీస్‌ను ఎక్కువగా వీక్షిస్తున్నారు.

వరుసగా మూడు హత్యలు జరగడం, పోలీస్ ఇన్వెస్టిగేషన్, ఒక్క క్లూ కూడా దొరక్కపోవడం, చివరకు ఈ హత్యల వెనుకున్న కారణాన్ని తెలుసుకోవడం.. వంటి ఆసక్తికరమైన అంశాలతో 'పంచనామా' సిరీస్ ఎంతో ఉత్కంఠభరితంగా మారింది. ఈ మొదటి సీజన్ క్లైమాక్స్ కూడా ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. ఎండింగ్ చూస్తే ఇది అంతం కాదు.. ఆరంభం అన్నట్టుగా ఉంటుంది. ఇక వెంటనే రెండో సీజన్ చూసేయాలన్నంత ఇంట్రెస్ట్ కలిగించేలా ఈ మొదటి సీజన్‌ను తెరకెక్కించారు.

»Panchanamaµ on ZEE5 App. Click here to watch it. https://zee5.onelink.me/RlQq/zzk4yax6

పోలీస్ ఇన్వెస్టిగేషన్, క్రైమ్, సస్పెన్స్, థ్రిల్లర్‌లను ఇష్టపడే ప్రేక్షకులకు 'పంచనామా' కచ్చితంగా నచ్చుతుంది. అందుకే జీ5లో కేవలం వారం రోజుల్లోనే 25 మిలియన్ల డిజిటల్ స్ట్రీమింగ్ మినిట్స్‌ను క్రాస్ చేసింది. పోలీస్ ఆఫీసర్‌గా భరత్ యాక్టింగ్ అందరినీ ఆకట్టుకుంటుంది. కొత్త యాంగిల్‌లో భరత్ తన పాత్రను పోషించారు. మోహన్ శ్రీవత్స మేకింగ్, నరేష్ కుమరన్ ఆర్‌ఆర్, సందీప్ కాంత్ కెమెరావర్క్ ఇవన్నీ కూడా సిరీస్‌ను నిలబెట్టాయి. ఈ సిరీస్‌లో మేధా రెడ్డి, శివాజీ రాజా, చరణ్ బాబు, రూపా లక్ష్మీ, రాధిక ప్రీతి, సూర్య, శ్రీజ పోషించిన పాత్రలు అందరినీ ఆకట్టుకుంటాయి.

# "కళ్యాణం కమనీయం జీవితం" ఈ నెల 25న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్



వివిపై మీడియా ఫిల్మ్ ఫ్యాక్టరీ పతాకంపై, ఖాన్ దురాని, సాహితి ఆవంచ హీరో హీరోయిన్స్ గా రవి లోకిరెడ్డి డైరెక్షన్ లో పైలా ప్రసాద్ రావు, కిషోర్ గుండాల సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "కళ్యాణం కమనీయం జీవితం". ఈ సినిమా ఈ నెల 25న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అయ్యింది . తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని రాజవంశీ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా "కళ్యాణం కమనీయం జీవితం" సినిమా టీమ్ సంస్థ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు

నిర్మాత పైలా ప్రసాద్ రావు మాట్లాడుతూ; రీసెంట్ గా మా కళ్యాణం కమనీయం జీవితం సినిమాని మా ఫ్రెండ్స్ కి , శ్రేయోభిలాషుల కు కొంతమంది మీడియా మిత్రులకు చూపించడం జరిగింది. సినిమాని చూసిన తర్వాత సినిమా చాలా బాగుంది అని మెచ్చుకున్నారు. మంచి వ్యక్తులతో ఈ సినిమా ప్రారంభమైంది. లెజెండరీ రైటర్ విజయేంద్రప్రసాద్ గారు సినిమా పోస్టర్ ను, చంద్రబోస్ గారు పాటను విడుదల చేశారు వి వి వినాయక్ గారు కూడా మా ఈవెంట్ కు వచ్చి మమ్మల్ని ఆశీర్వదించారు. ఈ మూవీ మంచి ఫ్యామిలీ, యూత్ ఓరియంటెడ్ మూవీ గా మా డైరెక్టర్ తీర్చిదిద్దారు. ఈ మూవీలో నటించిన నటి నటులు ది బెస్ట్ ఫెర్ఫార్మెన్స్ ఇచ్చారు. శ్రీ మురళి కార్తికేయ మంచి పాటలను, సంగీతాన్ని అందించారు. ఈ నెల 25 న సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాము. మూవీ చిన్నదైనా కంటెంట్ చాలా పెద్దది. డైరెక్టర్ రవి లోకిరెడ్డి, రైటర్ అరవింద్ ఏకలవ్య మంచి గా సినిమాని తీర్చిదిద్దారు. ప్రేక్షకులు ఆదరిస్తారని నమ్మకం ఉంది అని అన్నారు

డైరెక్టర్ రవి లోకిరెడ్డి మాట్లాడుతూ: టైటిల్ విని మా నిర్మాతలు ఈ సినిమా ని ఒకే చేశారు.ఇందులో సాంగ్స్, ట్రైలర్ కు మంచిరెస్పాన్స్ వచ్చింది. మేమందరం చాలా కష్టపడి ఈ సినిమాని తీర్చిదిద్దాము. మంచి పాటలు ఉంటాయి మంచి కథ వుంటుంది మంచి ఎమోషన్ వుంటుంది. నటి నటులు కొత్త వారైనా చాలా బాగా నటించారు. సత్యానంద్ గారు కూడా నటించారు ఆయన ఎంతోమంది నటీనటులకు నటనలో శిక్షణ ఇచ్చారు. సినిమాకొచ్చిన ఆడియెన్స్ డిసప్పాయింట్ అవ్వరు. 100 రూపాయలు పెట్టి టికెట్ కొంటే దానికి డబల్ మీరు ఎంజే చేస్తారు చాలా ట్విస్టులు ఉంటాయి. ఈనెల 25 న ఆంధ్ర తెలంగాణ లో సినిమా రిలీజ్ అవుతుంది. సినిమా చూసి మమ్మల్ని బ్లెస్ చేయండి. సినిమా చూసిన వారు అసలు డిసప్పాయింట్ అవ్వరు ఇది నా ఛాలెంజ్ అని అన్నారు


కీలక పాత్రలో నటించిన విషిక మాట్లాడుతూ: దర్శకుడు రవి కష్టాన్ని నేను దగ్గరుండి చూసా ఫైనల్ గా మూవీ రిలీజ్ అవుతుంది. నా రోల్ కి నేను పూర్తి న్యాయం చేశాను అనుకుంటున్నాను. ఖచ్చితంగా మీ అందరిని శాటిస్ఫై చేస్తాము. పారడైజ్ 24 న రిలీజ్ అవుతుంది. 25 న మా సినిమా విడుదల అవుతుంది. డెఫినెట్ గా విషిక మీ అందరికి గుర్తు వుంటుంది. వైజాగ్ నుంచి వచ్చిన అమ్మాయి హైదరాబాద్ లో తెలుగు ఇండస్ట్రీలో గట్టిగా వుంటుంది రాబోయే అయిదు పది సంవత్సరాలు. కమిటీ కుర్రాళ్లు, కోర్టు చేశాను ఆదరించారు. పారడైజ్ తో ఇంకా డబల్ ఎంటర్టైన్మెంట్ చేస్తాను అని అన్నారు.

హీరో ఖాన్ దురాని మాట్లాడుతూ:
మా సినిమా ట్రైలర్ కు మంచి అప్లాజ్ వచ్చింది. ఈ సినిమాని సెప్టెంబర్ 18 బదులు సెప్టెంబర్ 25 కి రిలీజ్ చేస్తున్నాం. పారడైజ్ కి పోటీ వెళ్తున్నవా అని చాలామంది అడిగారు అదేమీ లేదు నేను ఎవ్వరికీ పోటీ వెళ్లడం లేదు. మొన్న జరిగిన ఈవెంట్ లో కూడా నేను చెప్పాను నాని అన్న అంటే నాకు చాలా ఇష్టం అని అలాగే ఆయన నాకు ఇన్స్పిరేషన్ అని. నా సినిమా కళ్యాణం కమనీయం జీవితం నాని గారి పారడైజ్ సినిమా తో లాంచ్ అవుతుందని అంటే నాకు చాలా హ్యాపీ గా వుంది. మంచి ఫ్యామిలీ సినిమా కళ్యాణం కమనీయం జీవితం. అందరూ 25 న థియేటర్ల కు వచ్చి మా ప్రయత్నాన్ని బ్లెస్ చెయ్యండి అని అన్నారు

హీరోయిన్ సాహితి ఆవంచ మాట్లాడుతూ: నేను ఈ సినిమా లో మెయిన్ లీడ్ గా నటించాను. నాకు అవకాశం ఇచ్చిన నిర్మాత, దర్శకుడు గారికి థాంక్స్. నన్ను నమ్మి నాతో నటించిన అందరికీ థాంక్స్. కళ్యాణం కమనీయం జీవితం సినిమా ఈనెల 25 న రిలీజ్ అవుతోంది. చాలా ఎక్సైట్ గా వున్నాను. ప్రేమతో చేసిన ఈ సినిమాని అంతే ప్రేమతో ఆడియన్స్ చూస్తారని ఆశిస్తున్నాను అని అన్నారు.

నటీనటులు : ఖాన్ దురాని, సాహితీ అవంచ , ఉదయ్ పులిమి, విషిక, సత్యానంద్ లంక, కాకినాడ నాని, ధనలక్ష్మి బల్ల తదితరులు
టెక్నీషియన్స్
బ్యానర్: వి వి పై మీడియా ఫిలిం ఫ్యాక్టరీ
రచయిత :ఎన్ సి అరవింద్ ఏకలవ్య
సంగీతం :శ్రీ మురలీ కార్తికేయ
డి ఓ పి. వెంకటరాజు డి
కో డైరెక్టర్: సతీష్ సిగిరెడ్డి
నిర్మాతలు: పైలా ప్రసాద రావు, కిషోర్ గుండాల
దర్శకుడు :రవి లోకి రెడ్డి
పి ఆర్ ఓ: సతీష్ కె

# యూట్యూబ్‌లో షార్ట్ ఫిల్మ్స్ నుంచి కథానాయకుడిగా.. సుహాస్ ఎమోషనల్ పోస్ట్



యూట్యూబ్‌లో షార్ట్ ఫిల్మ్స్ చేసుకునే స్థాయి నుంచి తనను కథానాయకుడిగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు నటుడు సుహాస్ (ాబష్ట్రుం) కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా ఆయన నటించిన 'మండాడి' (మీఖఅఝఖఎఆ) చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా అభిమానులనుద్దేశించి సుహాస్ భావోద్వేగంతో కూడిన లేఖను పోస్ట్ చేశారు.

"యూట్యూబ్‌లో షార్ట్ ఫిల్మ్స్ చేసే రోజుల నుంచి.. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, ఆపై హీరోగా ఎదిగే వరకు మీరు నాకు అండగా నిలిచారు. ఈ రోజు నేను ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి కారణం మీ ప్రేమ, ప్రోత్సాహం, నాపై మీకున్న నమ్మకమే. మీరిచ్చిన గుర్తింపే నాకు ఎన్నో అవకాశాలకు తలుపులు తెరిచింది. అందులో భాగమే 'మండాడి' కూడా. నా పనితనాన్ని బట్టి మీరు నన్ను ఆదరించారు.

ఆస్కార్ ఎంట్రీకి 'గోంధల్'.. భారత్ తరపున మరాఠీ చిత్రం

కెరీర్ ప్రారంభంలో నాకు అండగా నిలిచి, నన్ను ఈ స్థాయికి చేర్చిన వారిని నేను ఎప్పటికీ మర్చిపోను. మీ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా నా నటనతో మరింత కష్టపడి పనిచేస్తాను. 'మండాడి' సినిమాను, అందులో నా పాత్రను ఇంతగా ఆదరిస్తున్న అన్ని రాష్ట్రాల ప్రేక్షకులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని సుహాస్ తన లేఖలో పేర్కొన్నారు.

సుహాస్, సూరి కీలక పాత్రల్లో రూపొందిన చిత్రం 'మండాడి'. స్పోర్ట్స్‌యాక్షన్ డ్రామాగా దర్శకుడు మతిమారన్ పుగళేంది (ఝఖఅఝఖఎఆ ఎఆతీవషీశీతీ) దీనిని తీర్చిదిద్దారు. తమిళ, తెలుగు భాషల్లో విడుదలైన ఈ మూవీ ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌ను సొంతం చేసుకుంది.


# తిన్న తర్వాత నడక మంచిదే..



నడక వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలెన్నో. చాలామంది భోజనం చేశాక కూర్చోవడం, పడుకోవడం చేస్తుంటారు. కానీ తిన్న వెంటనే ఇలా చేయడం కంటే 10 నిమిషాల పాటు నడవడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలున్నాయని వైద్యులు చెబుతున్నారు.

ప్రయోజనాలేమిటి?
రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ: భోజనం చేసిన వెంటనే శరీరంలో గ్లూకోజ్(షుగర్) స్థాయిలు పెరుగుతాయి. అందుకే తిన్న తర్వాత నడవడం వల్ల కండరాలు ఆ గ్లూకోజ్‌ను శక్తిగా వాడుకుంటాయి. దీనివల్ల బ్లడ్ షుగర్ స్పైక్స్ తగ్గుతాయి. ఇది ముఖ్యంగా మధుమేహం ఉన్నవారికి చాలా మేలు చేస్తుంది.
జీర్ణక్రియ మెరుగు: నడకవల్ల జీర్ణవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. జీర్ణాశయంలో ఆహారం సులభంగా కదలడానికి, త్వరగా అరగడానికి సహాయపడుతుంది.
కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యలు: చాలామందికి తిన్న తర్వాత కడుపు భారీగా అనిపించడం, గ్యాస్ లేదా ఉబ్బరం వంటి సమస్యలుంటాయి. కాసేపు నడవడంతో ఆ ఇబ్బందులు తగ్గుతాయి.

యాసిడ్ రిఫ్లక్స్(గుండెల్లో మంట) నివారణ: తిన్న వెంటనే పడుకోవడం వల్ల జీర్ణాశయంలోని ఆమ్లాలు పైకి వస్తాయి. నడవడం వల్ల శరీరం నిటారుగా ఉండి, గుండెల్లో మంట లేదా ఎసిడిటీ వచ్చే అవకాశం తగ్గుతుంది.
బరువు నియంత్రణ: తిన్నాక నడవడం వల్ల శరీరంలో అదనపు క్యాలరీలు ఖర్చవుతాయి.





ఇది బరువు పెరగకుండా చూస్తుంది.
నడవకపోతే ఏమవుతుంది?
భోజనం తర్వాత రక్తం అంతా జీర్ణక్రియ కోసం పొట్ట భాగంలోకి కేంద్రీకృతమవుతుంది. దీనికితోడు కదలకుండా కూర్చుంటే మెదడుకు, ఇతర భాగాలకు రక్తప్రసరణ తగ్గి బద్ధకం, నిద్రమత్తు ఆవహిస్తాయి. అదే పదినిమిషాలు నడిస్తే రక్తప్రసరణ మెరుగై చురుగ్గా ఉంటారు.

తిన్న ఆహారం ద్వారా వచ్చిన క్యాలరీలను శరీరం ఖర్చు చేయనప్పుడు, అది కొవ్వురూపంలో మారి ముఖ్యంగా పొట్ట, నడుము భాగాల్లో పేరుకుపోతుంది. ఇది ఊబకాయానికి దారితీస్తోంది.
తిన్నవెంటనే రక్తంలో కొవ్వులు కూడా పెరుగుతాయి. కదలికలు లేకపోవడం వల్ల ఈ కొవ్వులు కరగవు. ఇది దీర్ఘకాలంలో రక్తనాళాల్లో అడ్డంకులకు, బీపీ పెరగడానికి, గుండెజబ్బులకు కారణం కావొచ్చు.
షుగర్, బీపీ ఉన్న వారికి...
షుగర్(మధుమేహం), బీపీ(రక్తపోటు) ఉన్నవారికి భోజనం తర్వాత నడక ఓ అద్భుతమైన ఔషధంలా పనిచేస్తుంది. తిన్న వెంటనే నడవడం వల్ల కండరాలు రక్తంలోని గ్లూకోజ్‌ను నేరుగా వాడుకుంటాయి. దీనివల్ల షుగర్ లెవెల్స్ అకస్మాత్తుగా పెరగవు. అలాగే రక్తప్రసరణను మెరుగుపరిచి బీపీని అదుపులో ఉంచడంతో పాటు గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది.
షుగర్ ఉన్న వారికి పాదాల రక్షణ చాలా ముఖ్యం. ఇంట్లో, బయట నడిచినా కచ్చితంగా మెత్తటి, సౌకర్యవంతమైన చెప్పులు లేదా షూస్ ధరించాలి. రాత్రి భోజనం తర్వాత నడవడమనేది వీరికి చాలా అవసరం. ఇది రాత్రిపూట వచ్చే ఎసిడిటీని తగ్గించి, ఉదయానికి ఫాస్టింగ్ షుగర్ లెవెల్స్ అదుపులో ఉండేలా చేస్తుంది. బీపీ ఎక్కువగా ఉన్నప్పుడు తిన్న వెంటనే నడవొద్దు. కాసేపు విశ్రాంతి తీసుకోవాలి.
శ్రీనివాస్‌రావు, జీర్ణకోశ వైద్యనిపుణులు, నెల్లూరు
ఎలా నడవాలి?
ఉదయం అల్పాహారం తీసుకున్నాక కంగారుగా కాకుండా ప్రశాంతంగా 10 నిమిషాలు నడవాలి.
ఆఫీసులో మధ్యాహ్నం భోజనం చేసిన వెంటనే సీట్లలో కూర్చుంటారు. దీనివల్ల పొట్ట చుట్టూ కొవ్వు చేరుతుంది. కాబట్టి కారిడార్‌లో లేదా క్యాంపస్‌లో 10 నిమిషాలు తిరగడం మంచిది.
రాత్రి తిన్న వెంటనే పడుకోవడం వల్ల గ్యాస్, ఎసిడిటీ సమస్యలు పెరుగుతాయి. అందుకే 10 నిమిషాలు నెమ్మదిగా నడవాలి. దీనివల్ల నిద్ర కూడా బాగా పడుతుంది.
తిన్న వెంటనే పరుగుపెట్టడం లేదా వేగంగా నడవడం వల్ల కడుపునొప్పి లేదా జీర్ణ సమస్యలు తలెత్తొచ్చు. జిమ్‌కు వెళ్లడం లేదా బరువులు ఎత్తడం వంటివి చేయకూడదు.
ఇది వ్యాయామం కోసం చేసే నడక కాదు. కేవలం తిన్నది అరగడానికి చేసేది కాబట్టి చాలా నెమ్మదిగా, తేలికగా నడవాలి. వేగంగా నడిస్తే రక్తం జీర్ణవ్యవస్థకు వెళ్లకుండా కండరాలకు మళ్లుతుంది. దీనివల్ల గుండెపై ఒత్తిడి పడటమే కాకుండా అజీర్తి చేస్తుంది.

# శుద్ధమైన నీరు.. స్మార్ట్‌గా!





ఇంట్లో వాడుకునే వాటర్ ప్యూరిఫయర్లలో సరికొత్త సాంకేతికత అందుబాటులోకి వచ్చింది. గతంలో కేవలం నీటిని శుభ్రం చేయడానికి మాత్రమే పరిమితమైన ప్యూరిఫయర్లను ఇప్పుడు ఆరోగ్యం, నీటిని పొదుపు చేయడమే కాక స్మార్ట్ ఫీచర్లకు ప్రాధాన్యతనిస్తూ రూపొందిస్తున్నారు.
ఆల్కలైన్, కాపర్ టెక్నాలజీ
ఇవి నీటిని శుద్ధి చేయడమే కాకుండా అందులో మెగ్నీషియం, కాపర్, జింక్, కాల్షియం వంటి మినరల్స్‌ను కలుపుతాయి. నీటి పీహెచ్ స్థాయిని సమతౌల్యం చేసి శరీరంలో యాసిడ్ స్థాయులను క్రమబద్ధీకరించే ఆల్కలైన్ నీటిని అందిస్తాయి.
స్మార్ట్ ఆర్వో
ఇవి వైఫై ద్వారా మీ మొబైల్ యాప్‌కు కనెక్ట్ అవుతాయి. పీహెచ్, టీడీఎస్ వంటి నీటి నాణ్యతా ప్రమాణాల గురించి అప్రమత్తం చేస్తాయి. రోజుకు ఎంత నీరు తాగుతున్నారో ట్రాక్ చేయడం, తక్కువ తాగితే హెచ్చరించటం, ఫిల్టర్లు ఎప్పుడు మార్చాలో ఫోన్‌లోనే అలర్ట్ చేయటం వంటి సమచారం అందిస్తాయి.
అడాప్టివ్ ఫిల్టరేషన్
ఆటమ్‌బర్గ్ వంటి కొత్త మోడల్స్‌లో బోరు నీరు టీడీఎస్‌ను బట్టి దానంతట అదే ఫిల్టరేషన్ తీరును మార్చుకుంటుంది. టీడీఎస్ తగినంత ఉన్నప్పుడు ఆర్వోని వాడకుండా కేవలం యూవీ, యూఎఫ్ మాత్రమే వాడి ఫిల్టర్ల మన్నికను పెంచుతుంది.
జీరో వాటర్ వేస్ట్ టెక్నాలజీ
పాత పరికరాల్లో నీటి వృథా ఎక్కువగా ఉండేది. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా ప్యూరిఫయర్లు అందుబాటులోకి వచ్చాయి. వృథా నీటిని ప్రత్యేక పంపు ద్వారా తిరిగి ఓవర్ హెడ్ ట్యాంకులోకి పంపుతాయి.
స్టెయిన్‌లెస్ స్టీల్ ట్యాంక్
నీరు ప్లాస్టిక్ ట్యాంక్‌లో ఎక్కువసేపు నిల్వ ఉంటే అనారోగ్యం అనుకునేవారికోసం స్టెయిన్‌లెస్ స్టీల్ ట్యాంకు ప్యూరిఫయర్లు వస్తున్నాయి. అంతేకాకుండా వాటిలో నిల్వ ఉన్న నీటిలో బ్యాక్టీరియా చేరకుండా లోపలే గంటకోసారి యూవీ ఎల్ఈడీ ఆన్ ఆయ్యేలా సౌకర్యం ఉంది.
అండర్ సింక్ ప్యూరిఫయర్లు
వీటిని వంటగదిలో సింక్ కింద బయటికి కనిపించకుండా అమరుస్తారు. పైకి చిన్న కుళాయి మాత్రమే కనిపిస్తుంది. కిచెన్‌లో తక్కువ ఖాళీ ఉన్నవారికి... ప్యూరిఫయర్ అమర్చటం వల్ల వైర్లతో వంటగది అందం పోతుందని భావించిన వారికి ఇది ఉపయుక్తం.
గ్రావిటీ ఆధారిత నాన్ ఎలక్ట్రికల్ ప్యూరిఫయర్లు
ఇవి విద్యుత్తు, రన్నింగ్ వాటర్ కనెక్షన్ అవసరం లేకుండా కేవలం గురుత్వాకర్షణతోనే పనిచేస్తాయి. ఇందులో యూఎఫ్, యాక్టివేటెడ్ కార్బన్ ఫిల్టర్లు ఉపయోగిస్తారు. తక్కువ టీడీఎస్ ఉన్న ప్రాంతాలకు.. తరచూ విద్యుత్తు కోతలు ఉన్న వారికి ఇది మంచి ఎంపిక.
ఇన్‌స్టంట్ హాట్, కోల్డ్ వాటర్ సిస్టం
గ్రీన్‌టీ, కాఫీ, కోసం వేడి నీళ్లు కావాలన్నా..చల్లని నీరు అవసరమైనా పొందేలా కొన్ని ఖరీదైన ఆర్వోల్లో హీటర్స్, కూలర్స్ ఇస్తున్నారు.
ప్యూసిట్-మౌంటెడ్ ప్యూరిఫయర్
ఇవి చాలా చిన్న పరికరాలు.. నేరుగా వంట గదిలోని కుళాయికి తొడిగేయొచ్చు. స్థలం వృథా కాదు. విహార యాత్రలకు వెళ్లే సమయంలో కూడా దీన్ని వెంట తీసుకెళ్లొచ్చు.


# అపురూపం.. అరుదైన రూపం

ఈ చిత్రంలో కనిపిస్తున్న మొక్కలకు పూసిన పూలు అచ్చం బంతిపూలలా ఉంటాయి. మొక్క పేరు కరొలుమా అంబెల్లేటా. వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలం సమీపంలోని సీతారామాపురం అటవీ ప్రాంతంలో ఈ మొక్కలు దర్శనమిస్తున్నాయి. ఇవి కాక్టస్ జాతికి చెందినవి. వీటిని స్థానికంగా కుందేటి కొమ్ములు అని పిలుస్తారు. 'ఈ జాతి మొక్కల పూలు నక్షత్ర ఆకారంలో ఉంటాయి. బంతిలా గుత్తులుగా కనిపిస్తాయి. ప్రతి పువ్వు ఐదు రేకులను కలిగి ఉంటుంది. మొక్క కాడలను ఆయుర్వేద ఔషధాల తయారీలో వాడుతుంటారు. మానవ శరీరంలో యాంటీఆక్సిడెంట్ల స్థాయిలను పెంచేందుకు, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించేందుకు ఇవి దోహదపడతాయని అధ్యయనాల్లో తేలింది' అని కడప యోగి వేమన యూనివర్సిటీ వృక్షశాస్త్ర విభాగం ఆచార్యుడు మధుసూదన్‌రెడ్డి తెలిపారు.



# వర్షాభావం.. జలాలు మాయం!

వర్షాలు పడకపోవడం, ఉష్ణోగ్రతలు ఠారెత్తిస్తుండటంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. జలాశయాలు, చెరువుల్లో నీటి నిల్వలూ తగ్గిపోతున్నాయి. గత ఏడాది సెప్టెంబర్‌లో వైఎస్సార్ కడప జిల్లా గండికోట ప్రాజెక్టులో 26.85 టీఎంసీలు నీరు నిల్వ ఉండేది. దీంతో కడప-తాడిపత్రి జాతీయ రహదారిలోని కొండాపురం-పి.అనంతపురం శివారు ప్రాంతాల్లో గండికోట వెనుక జలాలు కనుచూపుమేర కనిపిస్తూ ఆహ్లాదాన్ని పంచేవి. ప్రస్తుతం అదే ప్రాంతంలో నీరు పూర్తిగా ఇంకిపోయి ఇలా ఎడారిలా మారింది.



# సురక్షిత అసంక్రమిత వ్యాధుల చికిత్సపై దృష్టి

- ●NIHFWలో ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం 2026 నిర్వహించిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ
- ●రోగి భద్రతకు నాణ్యత హామీలో నిర్మాణాత్మక, కాలపరిమితి విధానం అత్యంత కీలకం: అదనపు కార్యదర్శి, ఎన్‌హెచ్ఎం మిషన్ డైరెక్టర్ ఆరాధనా పట్నాయక్
- ●పెరుగుతున్న అసంక్రమిత వ్యాధుల భారాన్ని ఎదుర్కొనేందుకు రోగి భద్రతను మరింత బలోపేతం చేయాలి: ఆరాధనా పట్నాయక్
- ●సురక్షితమైన, నాణ్యమైన వైద్య సేవలపై సమిష్టి నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ జాతీయ రోగి భద్రతా ప్రతిజ్ఞ
- ●సురక్షిత చీజణ సంరక్షణ, రోగి భద్రతలో రాష్ట్రాల వినూత్న కార్యక్రమాలపై సాంకేతిక సమావేశాల్లో చర్చ




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18, 2026:**
కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని చీ×ఎఖీఔ ఆడిటోరియంలో "అసంక్రమిత వ్యాధులకు సురక్షిత సంరక్షణ" (ఘుటవ ఝుతీవ టశీతీ చీశీఅ-జీశీఎఎబఅఱషఅఎశ్రీవ ణఱంముఎవం -- చీజణం) అనే ప్రధాన ఇతివృత్తంతో ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం 2026ను నిర్వహించారు.
అసంక్రమిత వ్యాధుల నివారణ నుంచి దీర్ఘకాలిక చికిత్స వరకు అన్ని దశల్లో రోగి భద్రత, వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడంపై ఈ జాతీయ కార్యక్రమం ప్రధానంగా దృష్టి సారించింది. ఈ కార్యక్రమంలో విధాన రూపకర్తలు, వైద్యరంగ నాయకులు, ప్రజారోగ్య నిపుణులు, వైద్యులు, నాణ్యత నిర్వహణ నిపుణులు, అభివృద్ధి భాగస్వాములు, రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులు పాల్గొన్నారు.
కార్యక్రమాన్ని ఉద్దేశించి కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి, జాతీయ ఆరోగ్య మిషన్ (చీఎవీ) మిషన్ డైరెక్టర్ ఆరాధనా పట్నాయక్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రోగి భద్రతను బలోపేతం చేయడం, వైద్య సేవల నాణ్యతను పెంపొందించడం, మరింత సురక్షితమైన ఆరోగ్య వ్యవస్థలను నిర్మించడం పట్ల కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.
రోగి భద్రత ఒకే కార్యక్రమం లేదా ఒకే విభాగానికి సంబంధించిన బాధ్యత కాదని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యంగా అసంక్రమిత వ్యాధుల నివారణ, నిర్ధారణ, చికిత్స, దీర్ఘకాలిక నిర్వహణ వంటి ప్రతి దశలోనూ రోగి భద్రత ఆరోగ్య వ్యవస్థలో అంతర్భాగంగా ఉండాలని పేర్కొన్నారు.
దేశంలో పెరుగుతున్న అసంక్రమిత వ్యాధుల భారాన్ని ప్రస్తావిస్తూ, భారతదేశంలో సంభవిస్తున్న మొత్తం మరణాల్లో దాదాపు 63 శాతం చీజణల కారణంగానే జరుగుతున్నాయని ఆమె తెలిపారు. అందువల్ల వైద్య సేవల అందజేతలో రోగి భద్రత అత్యంత కీలక అంశంగా మారిందన్నారు.
ప్రజారోగ్య రంగంలో ఇటీవల సాధించిన పురోగతిని వివరిస్తూ, చీఖీనూ-6 నివేదిక ప్రకారం దేశంలో 96 శాతం టీకాలు, 90.6 శాతం సంస్థాగత ప్రసవాలు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల ద్వారానే జరుగుతున్నాయని పేర్కొన్నారు.
వైద్య సంస్థల్లో నాణ్యత, భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా రోగులను ఒక వైద్య కేంద్రం నుంచి మరొక కేంద్రానికి పంపే రిఫరల్ వ్యవస్థ, చికిత్స నిరంతరతపై ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందేలా చేసి ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచవచ్చని చెప్పారు.
రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు నాణ్యత మెరుగుదల చర్యలను వేగవంతం చేయాలని ఆరాధనా పట్నాయక్ పిలుపునిచ్చారు. 2027 మార్చి నాటికి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్--సబ్ హెల్త్ సెంటర్లకు (ఘూవీ-ూఉజం) 100 శాతం నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ (చీూూూ) సర్టిఫికేషన్ సాధించేందుకు స్పష్టమైన రోడ్‌మ్యాప్, కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.
ఆ తరువాత ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్--ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు (ఘూవీ-ూఊజం) కూడా సర్టిఫికేషన్ సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అన్ని స్థాయిల వైద్య సేవల్లో రోగి భద్రతా సంస్కృతిని సంస్థాగతంగా స్థిరపరచడానికి నాణ్యత హామీలో నిర్మాణాత్మకమైన, కాలపరిమితి విధానం అత్యంత కీలకమని ఆమె స్పష్టం చేశారు.
ప్రారంభ సమావేశం ముగింపులో జాతీయ రోగి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. దేశవ్యాప్తంగా మరింత సురక్షితమైన వైద్య సేవలు అందించడం, ఆరోగ్య సేవల నాణ్యతను బలోపేతం చేయడం పట్ల వైద్యరంగంలోని భాగస్వాములందరి సమిష్టి నిబద్ధతను ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

**అసంక్రమిత వ్యాధుల సురక్షిత చికిత్సపై సాంకేతిక సదస్సు**

తదుపరి సాంకేతిక కార్యక్రమంలో "అసంక్రమిత వ్యాధులకు సురక్షిత సంరక్షణ" అనే అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఇందులో ప్రముఖ నిపుణులు పాల్గొని చీజణ చికిత్సలో ఎదురయ్యే రోగి భద్రతా సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు.
అసంక్రమిత వ్యాధుల చికిత్సలో సంభవించే హాని, చీజణ సేవల్లో రోగి భద్రతను బలోపేతం చేయడం, డిజిటల్ హెల్త్ సాంకేతికతను వినియోగించడం, ఇతర అనుబంధ వ్యాధులు ఉన్న రోగులకు వివిధ చికిత్సా దశల్లో సురక్షిత సంరక్షణ అందించడం, మందుల వినియోగంలో భద్రతను పెంపొందించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.

**రాష్ట్రాల వినూత్న కార్యక్రమాలకు ప్రాధాన్యం**

విధానాలను ఆచరణలోకి తీసుకురావడం, రాష్ట్రాల్లో రోగి భద్రత, వైద్య సేవల నాణ్యత మెరుగుదల కార్యక్రమాలను అమలు చేయడంపై కూడా సమావేశంలో చర్చించారు.
వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు తమ వినూత్న కార్యక్రమాలు, ఉత్తమ పద్ధతులను పంచుకున్నారు. వీటిలో జార్ఖండ్‌లో వృద్ధులకు సమగ్ర మధుమేహం, అధిక రక్తపోటు స్క్రీనింగ్ విధానం, కేరళలో అసంక్రమిత వ్యాధుల నివారణ, నియంత్రణ కోసం 'హృద్యరాగం' కార్యక్రమం, రాజస్థాన్‌లో ూజుఝఖ ఆన్‌లైన్ రిఫరల్ అప్లికేషన్ వంటి కార్యక్రమాలు ప్రత్యేకంగా ప్రస్తావించబడ్డాయి.
ప్రాంతీయ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక విధానాలను రూపొందించడం, రాష్ట్రాల మధ్య జ్ఞానాన్ని పంచుకోవడం, విజయవంతమైన విధానాలను ఇతర ప్రాంతాల్లోనూ అమలు చేయడం ద్వారా అన్ని స్థాయిల ఆరోగ్య సేవల్లో రోగి భద్రతను బలోపేతం చేయవచ్చని ఈ అనుభవాలు వెల్లడించాయి.
దేశంలో వైద్య సేవల నాణ్యత, రోగి భద్రతకు సంబంధించిన సంస్థాగత వ్యవస్థలను కూడా కేంద్ర ప్రభుత్వం బలోపేతం చేస్తోంది. ఇందులో నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ (చీూూూ), నేషనల్ పేషెంట్ సేఫ్టీ ఇంప్లిమెంటేషన్ ఫ్రేమ్‌వర్క్ వంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి.
ఈ నేపథ్యంలో ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం 2026 వివిధ భాగస్వాములను ఒకే వేదికపైకి తీసుకురావడం, అనుభవాలు, ఉత్తమ పద్ధతులను పంచుకోవడం, అన్ని స్థాయిల వైద్య సేవల్లో రోగి భద్రతా సంస్కృతిని మరింత బలోపేతం చేయడం కోసం ముఖ్యమైన వేదికగా నిలిచింది.
సార్వత్రిక ఆరోగ్య కవరేజ్‌లో అంతర్భాగంగా వైద్య సేవల నాణ్యతను మెరుగుపరచడం, రోగి భద్రతను ముందుకు తీసుకెళ్లడం పట్ల భారత ప్రభుత్వం కొనసాగిస్తున్న కట్టుబాటును ఈ జాతీయ కార్యక్రమం ప్రతిబింబించింది.
చర్చలు, జ్ఞాన మార్పిడి, సమిష్టి చర్యల ద్వారా ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేస్తూ "జీవితాంతం సురక్షిత సంరక్షణ -- ఘుటవ ఝుతీవ టశీతీ ూఱటవ" అనే లక్ష్యాన్ని సాధించే దిశగా ఈ కార్యక్రమం దోహదపడింది.
ఈ కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, భాగస్వామ్య సంస్థలకు చెందిన పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. వారిలో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి (పాలసీ) సిబిన్ సి., చీూ=జ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రజ్ఞా శర్మ, చీఎవీ డైరెక్టర్ దీపక్ సోని, చీ×ఎఖీఔ డైరెక్టర్ డాక్టర్ బినోద్ కుమార్ పాత్రో, చీూ=జ నాణ్యత, రోగి భద్రత సలహాదారు డాక్టర్ రాజీవ్ పార్శి తదితరులు ఉన్నారు. వీరితో పాటు విధాన రూపకర్తలు, వైద్యరంగ ప్రముఖులు, సాంకేతిక నిపుణులు, అభివృద్ధి భాగస్వాములు, రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులు హాజరయ్యారు.

**ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం గురించి**

ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ ఆమోదం అనంతరం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న ప్రపంచ రోగి భద్రతా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. సురక్షితమైన వైద్య సేవలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, కార్యాచరణను ప్రోత్సహించడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యం.
2026 సంవత్సరానికి "అసంక్రమిత వ్యాధులకు సురక్షిత సంరక్షణ" అనే ఇతివృత్తాన్ని నిర్ణయించారు. అసంక్రమిత వ్యాధుల నివారణ నుంచి చికిత్స, దీర్ఘకాలిక నిర్వహణ వరకు ప్రతి దశలో రోగులకు హాని కలగకుండా సురక్షితమైన, నాణ్యమైన వైద్య సేవలను అందించాల్సిన అవసరాన్ని ఈ ఇతివృత్తం ప్రధానంగా ప్రతిపాదించింది.

# కుమారుడి అప్పు తండ్రి ప్రాణం మీదకు

- ●మైలార్‌గడ్డలో హత్య కేసు ఛేదించిన చిలకలగూడ పోలీసులు

**సికింద్రాబాద్ ట్రైన్ న్యూస్ సెప్టెంబర్ 18/09/2026**



కుమారుడి ఆర్థిక లావాదేవీల వివాదం ఓ తండ్రి ప్రాణాలను బలిగొన్న ఘటనలో చిలకలగూడ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. మైలార్‌గడ్డలో ఇమ్మడి శ్రీనివాస్‌పై జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించి మహమ్మద్ నిజాముద్దీన్ అలియాస్ నిజాం (36)ను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై చిలకలగూడ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 459/2026, బీఎన్ఎస్ సెక్షన్ 103(1) కింద కేసు నమోదైంది. నిందితుడిని సెప్టెంబర్ 16న అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.
పోలీసుల వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 15న శ్రీనివాస్ సాయంత్రం 6 నుంచి 6.30 గంటల మధ్య తన ఇంటి నుంచి యాక్టివా వాహనంపై సమీపంలోని వైన్‌షాప్‌కు వెళ్లాడు. రాత్రి 7.10 నుంచి 7.20 గంటల మధ్య మైలార్‌గడ్డ రోడ్డుపై ఆయనపై నిందితుడు కత్తితో దాడి చేసి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన శ్రీనివాస్‌ను తొలుత ఆర్టీసీ ఆసుపత్రికి, అనంతరం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించారు.

**కుమారుడితో ఆర్థిక లావాదేవీలు**

మృతుడి కుమారుడు సుమన్‌తో నిందితుడు నిజాముద్దీన్‌కు పరిచయం ఉండటంతో పాటు వ్యాపార లావాదేవీలు ఉన్నాయని పోలీసులు తెలిపారు. షేర్ మార్కెట్ ట్రేడింగ్‌లో నష్టాలు రావడంతో సుమన్ భారీగా అప్పులు చేసి 2023 నవంబర్‌లో ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు వెల్లడించారు. తనకు రావాల్సిన డబ్బును తిరిగి చెల్లించాలని నిజాముద్దీన్ సుమన్‌ను డిమాండ్ చేయడంతో పాటు, డబ్బు వివాదానికి సంబంధించి సివిల్ కేసు కూడా దాఖలు చేసినట్లు పోలీసులు తెలిపారు.
ఈ నేపథ్యంలో సుమన్‌కు బదులుగా అతని తండ్రి శ్రీనివాస్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు పోలీసులు పేర్కొన్నారు. సెప్టెంబర్ 15న మైలార్‌గడ్డ రోడ్డుపై శ్రీనివాస్‌పై కత్తితో దాడి చేసి నిందితుడు పరారైనట్లు తెలిపారు.

**కత్తి, రక్తపు మరకలున్న దుస్తులు స్వాధీనం**

నిందితుడు మహమ్మద్ నిజాముద్దీన్ అలియాస్ నిజాం (36), తండ్రి మహమ్మద్ కమాలుద్దీన్, భోలక్‌పూర్, ముషీరాబాద్‌కు చెందినవాడిగా పోలీసులు గుర్తించారు. అతని వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన పదునైన వంకర కత్తి, రక్తపు మరకలున్న దుస్తులు, టీవీఎస్ ఎన్‌టార్క్ స్కూటర్‌ను స్వాధీనం చేసుకున్నారు.
కేసును వేగంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసిన చిలకలగూడ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ వి. రామకృష్ణ, ఎస్ఐ జె. రాకేష్, పోలీసు సిబ్బందిని చిలకలగూడ ఏసీపీ కె. శశాంక్ రెడ్డి పర్యవేక్షణలో, అదనపు డీసీపీ సికింద్రాబాద్ జోన్ జె. నర్సయ్య నాయకత్వంలో అభినందించినట్లు డీసీపీ రక్షిత కృష్ణమూర్తి తెలిపారు.

**ఆర్థిక వివాదాలను చట్టబద్ధంగానే పరిష్కరించుకోవాలి**

అప్పులు, ఆర్థిక వివాదాలు లేదా నగదు లావాదేవీలకు సంబంధించిన సమస్యలు ఉంటే పోలీస్ స్టేషన్, న్యాయస్థానం లేదా సంబంధిత చట్టబద్ధ సంస్థలను ఆశ్రయించాలని పోలీసులు సూచించారు. ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని, డబ్బు వసూలు కోసం బెదిరింపులు, దాడులు లేదా హింసకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యక్తిగత కక్షలు, ఆర్థిక వివాదాలను హింసకు దారితీయకుండా చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి సూచించారు.

# న్యూ బోయిగూడలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

**చిన్నారులకు ఆటపోటీలు.. విజేతలకు బహుమతుల ప్రదానం**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 18:**
న్యూ బోయిగూడలోని విండ్సర్ అవెన్యూ అపార్ట్‌మెంట్ వాసులు వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ అపార్ట్‌మెంట్ వాసులు వేడుకల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా చిన్నారుల కోసం వివిధ రకాల ఆటపోటీలను నిర్వహించారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులకు నిర్వాహకులు బహుమతులను అందజేసి అభినందించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు అపార్ట్‌మెంట్ వాసుల మధ్య ఐక్యతను, స్నేహభావాన్ని మరింత పెంపొందిస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ వాసులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత్--నేపాల్ వాణిజ్య, రవాణా మరియు అనధికార వాణిజ్య నియంత్రణపై అంతర్-ప్రభుత్వ ఉపసంఘ సమావేశం న్యూఢిల్లీలో నిర్వహణ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18, 2026:**
వాణిజ్యం, రవాణా మరియు అనధికార వాణిజ్య నియంత్రణలో సహకారానికి సంబంధించిన భారత్--నేపాల్ అంతర్-ప్రభుత్వ ఉపసంఘం (×+ూజ) సమావేశం 2026 సెప్టెంబర్ 16--17 తేదీల్లో న్యూఢిల్లీలోని వాణిజ్య భవన్‌లో జరిగింది.
భారత ప్రతినిధి బృందానికి కేంద్ర ప్రభుత్వ వాణిజ్య శాఖ సంయుక్త కార్యదర్శి ఉజ్వల్ కుమార్ ఘోష్ నాయకత్వం వహించగా, నేపాల్ ప్రతినిధి బృందానికి నేపాల్ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్యం మరియు సరఫరాల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి బుద్ధ బహదూర్ గురుంగ్ నాయకత్వం వహించారు. ఇరు దేశాలకు చెందిన సంబంధిత మంత్రిత్వ శాఖలు, విభాగాల సీనియర్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.
వాణిజ్యం, వాణిజ్య సంబంధిత అంశాలను సమగ్రంగా పరిశీలించడం, ద్వైపాక్షిక వాణిజ్యం మరియు రవాణాను సులభతరం చేయడంలో ×+ూజ ఒక ముఖ్యమైన ద్వైపాక్షిక సంస్థాగత వేదికగా పనిచేస్తోంది.
సమావేశంలో మార్కెట్ ప్రవేశం, కస్టమ్స్, వాణిజ్య సౌలభ్యం, ప్రమాణాలు, ఆహార భద్రత, మొక్కల ఆరోగ్య పరిరక్షణ చర్యలు, ఔషధాలు, వైద్య పరికరాలు, ఆయుష్ ఉత్పత్తులు, సరిహద్దు మౌలిక సదుపాయాలు, రైలు మరియు రోడ్డు అనుసంధానం తదితర వాణిజ్య సంబంధిత అంశాలపై ఇరు పక్షాలు విస్తృతంగా సమీక్షించాయి.
భారత్, నేపాల్ దేశాలకు చెందిన ఉత్పత్తులకు మరింత విస్తృతమైన మార్కెట్ ప్రవేశం కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఇరు పక్షాలు చర్చించాయి. వ్యవసాయ ఉత్పత్తులు, పాల ఉత్పత్తులు, ఆహార పదార్థాలు, ఔషధాలు, వైద్య పరికరాలు, ఆయుష్ ఉత్పత్తులతో పాటు ప్రమాణాలు, మొక్కల ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన నిబంధనలపై కూడా చర్చ జరిగింది.
కస్టమ్స్ సహకారాన్ని మరింత బలోపేతం చేయడం, వాణిజ్యాన్ని సులభతరం చేయడంపై కూడా ఇరు పక్షాలు చర్చించాయి. ఇందులో సరుకులు చేరుకునే ముందే సమాచార మార్పిడి, మూలదేశ ధృవపత్రాల ఎలక్ట్రానిక్ ధృవీకరణ, కస్టమ్స్ ఆటోమేషన్, డిజిటలైజేషన్ వంటి అంశాలు ఉన్నాయి.
వర్తించే నిబంధనలకు అనుగుణంగా చట్టబద్ధమైన వాణిజ్యాన్ని సులభతరం చేయడంతో పాటు, ప్రాధాన్య వాణిజ్య సదుపాయాల దుర్వినియోగాన్ని నిరోధించేందుకు అవసరమైన వ్యవస్థలను బలోపేతం చేయడంపై చర్చలు ప్రధానంగా దృష్టి సారించాయి.

**రవాణా, అనుసంధానంపై ప్రత్యేక దృష్టి**

రవాణా, అనుసంధానం అంశాలు సమావేశంలో కీలకంగా చర్చించబడ్డాయి. రైలు, రోడ్డు అనుసంధానం, సరకు రవాణా, సమగ్ర చెక్‌పోస్టులు, భూ పోర్టుల మౌలిక సదుపాయాలను ఇరు పక్షాలు సమీక్షించాయి.
ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలను మరింత సమర్థవంతంగా వినియోగించడం, ద్వైపాక్షిక మరియు ట్రాన్సిట్ వాణిజ్యాన్ని ప్రభావితం చేస్తున్న కార్యాచరణపరమైన అడ్డంకులను తొలగించడం వంటి అంశాలపై కూడా దృష్టి సారించారు.
ప్రమాణాలు, ఆహార భద్రత, మొక్కల క్వారంటైన్, నాణ్యత అనుగుణత అంచనా రంగాల్లో కొనసాగుతున్న సహకారాన్ని ఇరు పక్షాలు స్వాగతించాయి. సంస్థాగత సహకారం, సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరాన్ని కూడా గుర్తించాయి.
చట్టబద్ధమైన సరిహద్దు వాణిజ్యాన్ని సులభతరం చేయడం, అనధికార వాణిజ్యం మరియు వాణిజ్య మోసాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత సంస్థల మధ్య నిరంతర సహకారం అత్యంత ముఖ్యమని ఇరు పక్షాలు పేర్కొన్నాయి.
స్నేహపూర్వక, నిర్మాణాత్మక వాతావరణంలో ఈ సమావేశం జరిగింది. ఇప్పటికే ఏర్పాటు చేసిన సంస్థాగత వ్యవస్థల ద్వారా పరస్పర సంప్రదింపులను కొనసాగించాలని, మరింత సాంకేతిక పరిశీలన అవసరమైన అంశాలపై నిర్ణీత కాలవ్యవధిలో తదుపరి చర్యలు చేపట్టాలని ఇరు దేశాలు అంగీకరించాయి.
భారత్, నేపాల్ దేశాల మధ్య చారిత్రక, సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలు అత్యంత సన్నిహితంగా ఉన్నాయి. నేపాల్‌కు భారత్ అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉండటంతో పాటు, పెట్టుబడులకు కూడా ప్రధాన వనరుగా కొనసాగుతోంది.
×+ూజ సమావేశంలో జరిగిన చర్చలు ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం, రవాణా అనుసంధానం మరియు ఆర్థిక సహకారాన్ని మరింత బలోపేతం చేస్తాయని భావిస్తున్నారు.

# కుంకుమార్చనకు పోటెత్తిన మహిళలు



**నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్**
హాలియా: హాలియా పట్టణంలోని పేరూరు రోడ్డులో ఉన్న శ్రీ లక్ష్మీగణపతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 30వ సంవత్సరం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు. మహిళలతో కార్యక్రమ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో సందడిగా మారింది.
కుంకుమార్చనకు మహిళల నుంచి ఇంతటి విశేష స్పందన లభించడం ఎంతో ఆనందంగా ఉందని శ్రీ లక్ష్మీగణపతి యూత్ నిర్వాహకులు తెలిపారు. భక్తుల సహకారం, ఆదరణతో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

త్రినేత్ర న్యూస్ తెలంగాణ
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సాంస్కృతికం
12
శనివారం సెప్టెంబర్ 19,2026
www.trinetnews.com

# రవాణా రంగ కార్మికుల పిల్లలకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందించడం అభినందనీయం: మంత్రి పొన్నం ప్రభాకర్

●విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలి

**హైదరాబాద్, త్రినేత్ర న్యూస్, సెప్టెంబర్ 18:** రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలను విద్యలో ప్రోత్సహించేందుకు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థ సీఎస్ఆర్ లో భాగంగా మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందించడం అభినందనీయమని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

శుక్రవారం హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎస్ఆర్ స్కాలర్‌షిప్ పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు.

"యువ మేధస్సుకు ప్రోత్సాహం – ఉజ్వల భవిష్యత్తుకు బాట" అనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 750 మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, గార్డియన్లు, ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డా. జి. ముకుంద్ రెడ్డి, ఐఏఎస్, రక్షిత కె. కృష్ణమూర్తి, ఐపీఎస్ , కుమార్ మొలుగారం, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుదర్శన్ హొల్లా బాల్నాడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలు



విద్యలో ప్రతిభ కనబరచి ఉన్నత స్థాయికి ఎదగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మెరిట్ స్కాలర్‌షిప్ కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలను సాధించేందుకు అందిస్తున్న ప్రోత్సాహమని అన్నారు. "ప్రతి విద్యార్థి జీవితంలో ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలన్నారు.

ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్, ఇంజనీర్, అడ్వకేట్,, లీడర్ ఏది కావాలనుకున్నా ఆ లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం కష్టపడాలి" అని మంత్రి సూచించారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం సూచించినట్లుగా కలలు కనాలని, ఆ కలలను సాకారం చేసుకునేందుకు కష్టపడాలని విద్యార్థులకు మంత్రి పిలుపునిచ్చారు. రవాణా రంగంలో పనిచేస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడుతున్నారని, విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదిగి తల్లిదండ్రుల కష్టానికి తగిన గౌరవం తీసుకురావాలని కోరారు. నేడు మీకు అందుతున్న స్కాలర్‌షిప్‌ను ఒక మెట్టుగా భావించి, రేపు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కష్టపడాలి. మీ విజయం మీ తల్లిదండ్రుల కష్టానికి నిజమైన గౌరవం" అని మంత్రి అన్నారు.

**రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత**

రవాణా శాఖ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై కూడా మంత్రి ప్రజలకు అవగాహన కల్పించారు. ఒక్క చిన్న అజాగ్రత్త, నిర్లక్ష్యం కుటుంబాలను విషాదంలోకి నెట్టే అవకాశం ఉందని, అందుకే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను పాటించాలని సూచించారు.

"వాహనం నడిపేటప్పుడు మన ప్రాణంతో పాటు ఎదుటివారి ప్రాణాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలి" అని మంత్రి అన్నారు.

**రోడ్ సేఫ్టీపై ప్రమాణం**

ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలతో కలిసి మంత్రి రోడ్డు భద్రతపై ప్రమాణం చేయించారు. "జాగ్రత్తగా నడుద్దాం.. సురక్షితంగా ప్రయాణిద్దాం.. మన ప్రాణాలను, ఎదుటివారి ప్రాణాలను కాపాడుదాం" అని మంత్రి పిలుపునిచ్చారు.

# చిలకలగూడ పోలీసుల మానవత్వం వృద్ధుడికి చికిత్స అందించి ఆశ్రమానికి తరలింపు






**సికింద్రాబాద్ త్రిన్ నైట్ న్యూస్ సెప్టెంబర్:18/09/2026** నిస్సహాయ స్థితిలో ఉన్న ఓ వృద్ధుడి పట్ల చిలకలగూడ పోలీసులు స్పందించిన తీరు స్థానికుల ప్రశంసలు అందుకుంటోంది. సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి మెట్రో స్టేషన్ సమీపంలో రోడ్డుపై దిక్కుతోచని స్థితిలో ఉన్న సదరు వృద్ధుడిని (60) గమనించిన చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ వలిశెట్టి రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ పూస శ్రీనివాస్ వెంటనే మానవతా దృక్పథంతో స్పందించారు. అతడికి అవసరమైన ప్రాథమిక వైద్య చికిత్సను అందజేసిన అనంతరం, యాప్రాల్ లోని 'సెకండ్ ఛాయిస్ ఫౌండేషన్' ప్రతినిధులను పిలిపించి వృద్ధుడిని సురక్షితంగా వారికి అప్పగించారు. వృద్ధుడికి ఆశ్రయం కల్పించి ఆదరించిన ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌ల మంచి మనసును గుర్తించిన స్థానిక ప్రజలు వారికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

# మంగళంపల్లి బాలమురళీకృష్ణ 96వ జయంతి మహోత్సవం







●జాతీయ సంగీత కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ

●సంగీత విద్వాంసులు, కళాకారులకు ప్రత్యేక సన్మానాలు

**హైదరాబాద్, త్రినేత్ర న్యూస్, సెప్టెంబర్ 18:** పద్మవిభూషణ్, సంగీత దిగ్గజం డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ 96వ జయంతి మహోత్సవాన్ని జాతీయ సంగీత కళాకారుల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహిస్తున్నారు. చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన హాలులో సెప్టెంబర్ 18న సాయంత్రం 4 గంటల నుంచి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

తెలుగు సంగీత ప్రపంచానికి మంగళంపల్లి బాలమురళీకృష్ణ అందించిన అపూర్వ సేవలను ఈ సందర్భంగా స్మరించనున్నారు. శాస్త్రీయ సంగీతాన్ని తన వినూత్న గానశైలితో ప్రపంచవ్యాప్తంగా విశిష్ట స్థాయికి తీసుకెళ్లిన ఆయన సేవలను ప్రముఖులు కొనియాడనున్నారు.

ఈ వేడుకల్లో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎంపీ డాక్టర్ జి. రంజిత్ రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి. రమణాచారితో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, సంగీత విద్వాంసులు, కళాకారులు పాల్గొననున్నారు.

కార్యక్రమంలో భాగంగా పలువురు ప్రముఖ సంగీత విద్వాంసులు, గాయకులు, వాయిద్య కళాకారుల సంగీత ప్రదర్శనలు నిర్వహించనున్నారు. సంగీత రంగానికి విశేష సేవలు అందిస్తున్న కళాకారులు, కళాభిమానులను సత్కరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

జాతీయ సంగీత కళాకారుల సంఘం కళాకారుల సంక్షేమంతో పాటు భారతీయ సంగీత, సాంస్కృతిక సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోందని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. మంగళంపల్లి బాలమురళీకృష్ణ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ సంగీత మహోత్సవానికి కళాకారులు, సంగీతాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ట్రాన్స్‌కో ఉద్యోగి కుటుంబానికి ?1 కోటి బీమా చెక్కు అందజేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, త్రినేత్ర న్యూస్, సెప్టెంబర్ 18:** విధులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన టీజీ ట్రాన్స్‌కో ఉద్యోగి మహమ్మద్ ముజాహిద్ కుటుంబానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క రూ. 1 కోటి ప్రమాద బీమా చెక్కును అందజేశారు. అసెంబ్లీలోని తన చాంబర్‌లో మృతుడి తల్లి (నామిని)కి ఈ పరిహారాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం చేతుల మీదుగా అందజేశారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరులోని 132 కేవీ సబ్‌స్టేషన్‌లో జూనియర్ లైన్‌మన్ గా పనిచేస్తున్న మహమ్మద్ ముజాహిద్ (26) 2025 నవంబర్ 5న నైట్ షిఫ్ట్ ముగించుకుని బైక్‌పై ఇంటికి వెళ్తుండగా జరిగినరోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్ర ప్రభుత్వం, టీజీ ట్రాన్స్‌కో ఉద్యోగులకు ఎస్‌బీఐ శాలరీ ప్యాకేజీ కింద కల్పిస్తున్న ప్రమాద బీమా పథకంలో భాగంగా బాధితుడి కుటుంబ సభ్యులు 2026 ఫిబ్రవరిలో క్లెయిమ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. శాఖాపరమైన ప్రక్రియ వేగవంతం చేసి, ఆగస్టు 20న రూ. 1 కోటి పరిహారాన్ని మృతుడి తల్లి ఖాతాకు సకాలంలో జమ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్ పాల్గొన్నారు.

# ఫాస్ట్ ట్రాక్ లో 22-ఏ పరిష్కారం

**ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు**

**118 జీవో ప్రకారం 19నుంచి రెగ్యులరైజేషన్**

**అసెంబ్లీలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**హైదరాబాద్, త్రినేత్ర న్యూస్, సెప్టెంబర్ 18:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసన సభలో చేసిన ప్రకటనకు అనుగుణంగా 22-ఏ కు సంబంధించిన అన్ని అంశాలను ఫాస్ట్ ట్రాక్ లో పరిష్కరించడానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు శుక్రవారం నాడు శాసనసభలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. ఇందుకు సంబంధించి జీ.ఓ.ఆర్.టి నెం. 564 ను , జారీచేసినట్లు తెలిపారు. ఈ కమిటీకి చైర్మన్ గా సీసీఎల్ఏ డి.ఎస్. లోకేష్ కుమార్ వ్యవహరిస్తారు. లా సెక్రటరీ, పాపి రెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, ఐ.జీ. రాజీవ్ గాంధీ హనుమంతు సభ్యులుగా ఉంటారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులుగా ఆనాడు ఎల్ బి నగర్ నియోజకవర్గంలోని పలు కాలనీల్లో ఉన్న రెగ్యులరైజేషన్ సమస్యను పరిష్కరిస్తానని ఇచ్చిన హామీ మేరకు




రంగారెడ్డి జిల్లాలోని ఎల్.బి. నగర్ నియోజకవర్గంలో 118 జీ.ఓ. ప్రకారం 9,700 ప్లాట్ల రేగ్యులరైజేషన్ కు సంబంధించిన మెమోను శుక్రవారం నాడు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ జీ.ఓ. ప్రకారం ఆ ప్రాంతంలో రేపటి నుంచి రెగ్యులరైజేషన్ ప్రక్రియ ప్రారంభిస్తున్నామని, ఇది నిరంతర ప్రక్రియ. ఈ సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. దశాబ్దాల కాలంగా అక్కడ ప్లాట్లు తీసుకొని ఇండ్ల నిర్మాణం చేసుకొని నివాసం ఉంటున్న ఇండ్ల యజమానులు 118 జీ.ఓ. ప్రకారం స్థానిక అధికారులను సంప్రదించి నిబంధనల ప్రకారం రెగ్యులరైజ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. సింగరేణి ప్రాంతంలో ఇండ్ల స్థలాల రెగ్యులరైజేషన్‌కు సంబంధించి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో జీవో 76ను జారీ చేశారని ఆ జీవోను అనుసరించి శనివారం నాడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించి రెగ్యులరైజేషన్ ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు.

అలాగే రెవెన్యూ రికార్డులలో 22ఎలో ఉండి హెచ్ఎండీఏ, డీటీసీపీ, ,జిహెచ్ఎంసీ అనుమతులతో లేఅవుట్లు వేసిన ప్రాంతాలను 22ఎ నుంచి తొలగించే విషయంలో ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రకటించిన 10-12 అంశాలపై నెలరోజుల వ్యవధిలోనే నిర్ణయం తీసుకొని 22ఎ దరఖాస్తుదారులకు ఉపశమనం కల్పిస్తామని సభలో మంత్రి ప్రకటించారు.

# కరాటే విద్యతో ఆత్మవిశ్వాసాన్ని పెంపు

**హైదరాబాద్ డిప్యూటీ డీఈవో పోమియా నాయక్**






**హైదరాబాద్, త్రినేత్ర న్యూస్, సెప్టెంబరు 18:** కరాటే విద్య మనిషిలో ఆత్మవి శ్వాసాన్ని హైదరాబాద్ డిప్యూటీ డీఈవో పోమియా నాయక్ అన్నారు. 70వ ఎస్.జి.ఎఫ్. ఇంట ర్- స్కూల్ కరాటే టోర్నమెంట్, హైదరాబాద్ జిల్లా స్థాయి ఎంపిక లు ముసారాంబాగ్ లో ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ జి ల్లాలోని వివిధ పాఠశాలలకు చెం దిన 492 మంది క్రీడాకారులు పా ల్గొన్నారు. హైదరాబాద్ డిస్ట్రిక్ట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ కార్య క్రమాన్ని జి.వి.ఆర్. కరాటే అకా డమీ వ్యవస్థాపకులు, డైరెక్టర్ డా.జి.ఎస్.గోపాల్ రెడ్డి నాయక త్వంలో నిర్వహించారు. ఈ కా ర్యక్రమానికి పోమియా నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని కరాటే పోటీలను ప్రారంభించి, మాట్లా డారు. ఆత్మరక్షణ కోసం ప్రతి ఒక్కరు కరాటే తప్పనిసరిగా శిక్షణ తీసుకోవాలన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు స్వేచ్ఛగా జీవించేందుకు, పాఠశాల, కళాశా లకు వెళ్లి, తిరిగి వచ్చే సమయా ల్లో దారి కాచి ప్రేమ పేరిట వేధిం చే యువకులకు బుద్ధి చెప్పేందు కు కరాటే విద్య ఎంతో దోహదప డుతుందన్నారు. 2026--27, అండర్-14 మరియు అండర్- 17 బాలురు, బాలికల విభాగా ల్లో సెయింట్ డొమినిక్స్ హైస్కూ ల్ విజయవంతంగా పూర్తి చేశా రు. ఈ కార్యక్రమంలో అంకిత రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ , సాయి కుమారి, శ్యామ్ రావు, కనక రాజు నాయకత్వం వహిం చగా, సీనియర్ మాస్టర్ రాజేశ్వరి చో హాన్ ప్రవీణ్ చారీ పోటీల నిర్వ హణలో కీలకంగా వ్యవహరిం చారు. కార్యక్రమ విజయవం తానికి సహకరించిన అధికారు లు, రెఫరీలు, కోచ్‌లు, పాఠశాల ప్రతినిధులు, వాలంటీర్లు, తల్లి దండ్రులు మరియు శ్రేయోభి లాషులకు డా. జి. ఎస్. గోపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపా రు.

# బీఆర్ఎస్ నేతలు కబ్జా చేసిన భూములను పేద దళితులకు పంచుతాం

**: కాంగ్రెస్ నేతలు దీపక్ జాన్, గౌరీ సతీష్ డిమాండ్**

**హైదరాబాద్, త్రినేత్ర న్యూస్, సెప్టెంబర్,18.** తెలంగాణ ఏర్పడిన పదేళ్ల కాలంలో కేసీఆర్ కుటుంబం ధరణి ముసుగులో వేల కోట్ల విలువైన ప్రభుత్వ, అసైన్డ్ భూములను ఆక్రమించిందని సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు దీపక్ జాన్, పీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ ధ్వజమెత్తారు. సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ భూకబ్జాలపై సమగ్ర విచారణకు ఆదేశించడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు.

కేసీఆర్ కుటుంబం చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులతో పూర్తిస్థాయిలో సర్వే చేయించి, వాటిని ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకోవాలని సూచించారు. అలా స్వాధీనం చేసుకున్న భూములను పేద దళిత వర్గాలకు పంపిణీ చేయాలని వారు కోరారు. 2004 ఎన్నికల అఫిడవిట్‌లో తనకు ఎలాంటి భూమి లేదని పేర్కొన్న కేసీఆర్, ఇంత స్వల్ప వ్యవధిలోనే ఆయన కుటుంబం వందలాది




ఎకరాలకు యజమానులుగా ఎలా మారిందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

ధరణి పోర్టల్‌ను అడ్డం పెట్టుకుని రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, ప్రభుత్వ భూములను తమ పేర్లపైకి మార్చుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో ధరణి పోర్టల్ నుంచి 'అనుభవదారులు' అనే కాలమ్‌ను తొలగించి ఎస్సీ, ఎస్టీలను వారి భూములకు దూరం చేశారని మండిపడ్డారు. లక్షలాది మంది ప్రజల భూములు, ఇళ్లను 22ఏ జాబితాలో చేర్చి తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని పేర్కొన్నారు. ఒకప్పుడు అంబాసిడర్ కారులో తిరిగిన కల్వకుంట్ల కుటుంబానికి ఇన్ని వేల కోట్ల ఆస్తులు, భూములు ఎక్కడి నుంచి వచ్చాయో శ్వేతపత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ కుటుంబం తరతరాలకు సరిపడా ఆస్తులను కూడబెట్టుకుందని, దీనిపై చట్టపరమైన చర్యలు తప్పవని దీపక్ జాన్, గౌరీ సతీష్ లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధులు, పార్టీ ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారు.

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136